www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 26 పుటలు : 76

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి చైత్ర బహుళ త్రయోదశి
06-12 మే 2024
వెల : ₹20/-



విశ్వగురు...

వికసిత్ భారత్



ఎన్నికల ప్రత్యేకం

# మన దేశం.. మన ధర్మం.. మన ఓటు..

ఇంత విలువైన ఓటు ఎవరికి అన్న ప్రశ్నకు ధార్మిక దృక్కోణం నుంచి, నాగరికతతో మన బంధం నుంచి సమాధానం అన్వేషించే అవసరాన్ని చాలా మంది ఓటర్లు ఇప్పుడు గ్రహిస్తున్నారు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# యువతకు కొత్త అవకాశాలు



ఇది మన మోదీ గ్యారెంటీ

ముద్రా యోజన రుణ పరిమితిని రెట్టింపు చేసి ₹20 లక్షల వరకు పెంచుతాం.

తయారీ రంగం, మౌలిక సదుపాయాలు మరియు అధిక విలువ కలిగిన సేవలు, స్టార్టప్‌లు, పర్యాటక మరియు క్రీడారంగంలో లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం.

అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తాం మరియు ఉపాధి అవకాశాలను విస్తరిస్తాం.

ప్రభుత్వ నియామకాలను పారదర్శకంగా చేపడుతాం, పేపర్ లీక్ చట్టాన్ని అమలు చేస్తాం.

ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం.

**ఉద్దేశ్యాలు సరైనవైతే ఫలితాలు కూడా సరైనవే**

మరోసారి మన మోదీ సర్కార్



కమలం పువ్వుకు ఓటేద్దాం బిజెపిని గెలిపిద్దాం

Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
భువనగిరి
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!
హార్దిక స్వాగతం
డా॥ బూర నర్సయ్య గౌడ్
భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
పోలింగ్ తేది : 13-05-2024


నెల్లూరు సిటీ NDA బలపరిచిన జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి
శ్రీ పొంగూరు నారాయణ
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే ఓటేద్దాం!
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
పోలింగ్ తేది
13-05-2024
నెల్లూరు సిటి
నియోజకవర్గ టిడిపి అభ్యర్థి


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
డి.కె. అరుణ
పాలమూరు లోక్‌సభ
నియోజకవర్గ బీ.జే.పీ అభ్యర్థి


నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో
NDA బలపరిచిన జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి
శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారిని
అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే
ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు
నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ TDP అభ్యర్థి


బీజేపీ, జనసేన పార్టీలు
బలపరిచిన కావలి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి
దగ్గుమాటి కృష్ణారెడ్డి గారిని
అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే
ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
దగ్గుమాటి కృష్ణారెడ్డి
కావలి నియోజకవర్గ TDP అభ్యర్థి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్ 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ




ముఖపత్ర కథనం
**మన దేశం..**
**మన ధర్మం..**
**మన ఓటు**

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

5 సం॥ల చందా రూ.4000 | విడి ప్రతి రూ.20 | సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అనేకానేక నాలుకలే కాదు, ఎన్నో కోరలూ ఉన్న అత్యంత ప్రమాదకర విషనాగు కాంగ్రెస్. భారతీయ నాగరికతనీ, ఆ పార్టీలో చేరే ప్రతి తరం నాయకత్వాన్నీ, శ్రేణులనీ, నమ్మినవారినీ ఒక్కొక్కరినీ ఒక్కొక్క తీరులో కాటు వేస్తుంది. వాళ్ల మెదళ్లని ఒక్కొక్క రకం విషంతో నింపుతుంది. అదంతా దేశ వ్యతిరేకమే. ఇదే దాని చరిత్ర. ఈ ఎన్నికలలో మరింత బుసలు కొట్టే ప్రయత్నం చేస్తూ, రెట్టింపు విషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తోంది.

రెండు దశల పోలింగ్ పూర్తయినా బీజేపీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా చేయలేక కనిపించిన అడ్డతోవనల్లా తొక్కుతోంది కాంగ్రెస్. బీజేపీ మీద రాజ్యాంగం మార్చేస్తుందన్న దుష్ప్రచారం, రిజర్వేషన్‌లు ఎత్తివేస్తుందన్న విష ప్రచారం అందులో భాగమే. నిన్న కాక మొన్న ముఖ్యమంత్రులైన అంగుష్ఠమాత్రులు కూడా అమిత్‌షా వంటి మేరునగధీరుడి మీద బురద చల్లడానికి నానా గడ్డి కరుస్తున్నారు. అధిష్ఠాన దేవతల సమక్షంలో మరింత రెచ్చిపోతున్నారు. ఒక ఫేక్ వీడియోను ఆధారం చేసుకుని రిజర్వేషన్‌ల గురించి అనని మాటలతో అమిత్‌షాను, బీజేపీ గెలుపు అవకాశాలను పలచన చేసే నీచత్వం కూడా అందులో భాగమే. దానికి తెలంగాణ కాంగ్రెస్ కేంద్ర బిందువైంది. ఫేక్ వీడియో తెచ్చిన నోటీసుల గురించి వ్యాఖ్యానిస్తూ, బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రిజర్వేషన్లు ఎత్తివేస్తుంది అని మళ్లీ నోటివాటం ప్రదర్శించడం అంటే ఏమిటి?

'మా మీద రాజ్యాంగాన్ని రుద్దారు' అంటూ గోవా కాంగ్రెస్ అభ్యర్థి విటారియో ఫెర్నాండెజ్ ఎన్నికల ప్రచారంలో అన్నాడు. అంటే అసలు ఈ రాజ్యాంగాన్ని ధిక్కరించినట్టు కాదా! ఆ గోవా వాచాలుడి మాటలకి అర్థం చెప్పి వీళ్లంతా బీజేపీని విమర్శించాలి. అంతేతప్ప, విటారియో వికృతభాష్యం సంగతే ఎరగనట్టు నటిస్తూ బీజేపీని లక్ష్యంగా చేసుకోవడం పచ్చి దగా. నిజం చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ ఆరు దశాబ్దాల పాలనలో ఎన్నోసార్లు రాజ్యాంగాన్ని శిరచ్ఛేదం చేసింది. డాక్టర్ అంబేద్కర్ ఆత్మను లెక్కలేనన్ని పర్యాయాలు గాయపరిచింది. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను

**శాలివాహన 1946 శ్రీ క్రోధిచైత్ర బహుళ త్రయోదశి**

**లోపలి పేజీలలో...**


**హిందూత్వ పతాకం రెపరెపల వెనుక...** 14లో



ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి) 28లో



కథ
**ఆగామి**
– కెవివి సత్యనారాయణ 46లో



# జాగృతి

## సంపాదకీయం

అవమానించింది. అత్యవసర పరిస్థితి విధింపు, షాబానో కేసు తీర్పు పట్ల వైఖరి అందుకు పరాకాష్ఠ.

ఎన్నికల వేళ మాత్రమే రాజ్యాంగ రక్షణ గురించి ఆపసోపాలు పడుతున్నాయి ఈ పార్టీలు. ఈ విషయంలో కాంగ్రెస్‌, కొన్ని ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు ఒకదానికొకటి ఉమ్మడి తోకల్లా అలంకరించుకుంటున్నాయి. వీటిలో ఏ ఒక్క పార్టీకి అయినా రాజ్యాంగం మీద కనీసం గౌరవం ఉందా? సనాతన ధర్మం గురించి డీఎంకే చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగబద్ధమా? దేశాన్ని ముక్కలు చేస్తామని అరిచిన కన్హయకుమార్‌కి కాంగ్రెస్‌ టిక్కెట్‌ ఇచ్చింది. పార్లమెంట్‌ మీద ఉగ్రదాడి

# ఫేక్‌లకు ఓటుతో వేటు

కేసులో నిందితుడిని ఉరితీయడమేమిటని గొంతు చించుకున్న ఈ వింతజీవిని దేశ అత్యున్నత చట్టసభకు పంపగోరుతోంది ఈ దౌర్భాగ్య కాంగ్రెస్‌. రాజ్యాంగం ఎడల భక్తి అంటే ఇదా? కన్హయకుమార్‌కి రాజ్యాంగం మీద గౌరవం ఉందని ఎవరనగలరు? తలబొప్పి కట్టేట్టు కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా జైలు నుంచే పాలిస్తాను తప్ప పదవిని చస్తే వీడను అంటున్న కేజ్రీవాల్‌ వైఖరి రాజ్యాంగబద్ధమా? అవినీతిపరులు బీజేపీలోకి వెళితే వాషింగ్‌ మెషీన్‌ పద్ధతిలో పరిశుద్ధులైపోతారని విమర్శించే ప్రతిపక్ష క్షుద్రజీవులకు ఇదంతా కనిపించదా? బీజేపీని వ్యతిరేకిస్తే చాలు, లెక్కలేనన్ని కేసులతో జైలులో కూర్చున్నా విపక్షం శిబిరంలో దూరితే శుద్ధపూసలైపోవడం లేదా? జైలుకు వెళ్లి, ఇప్పటికీ కేసులు ఎదుర్కొంటున్న లాలూ ప్రసాద్‌, యావన్మంది పరివారం బీజేపీ వ్యతిరేకత అన్న ఒక్క వీరతాడుతో విపక్షాల దృష్టిలో పునీతులుగా చెలామణి కావడం లేదా? సెక్యులరిజానికీ, మైనారిటీల హక్కులకీ రక్షణ కవచాలైపోలేదా? ఆఖరికి సందేశ్‌ఖాలీ పాపంతో పాటు వందలాది పాతకాలను నెత్తిన మోస్తున్న, కోర్టుల చేత చీవాట్లు వేయించుకుంటున్న మమతా బెనర్జీ బీజేపీ వ్యతిరేక మూకకి ఇప్పటికీ వీరమాత కాదా!

సోదర భారత పౌరులారా? హిందూ బంధువులారా? ఇదంతా వర్షాకాలంలో మాదిరిగా ఎన్నికల రుతువులో వినిపించే కప్పల బెకబెకలు కావని గుర్తించండి! ఇప్పటికీ హిందూ సమాజం నిస్సహాయంగా, అమాయకంగానే ఉందనుకుంటూ దాడికి ఉరుకుతున్న రేసుకుక్కల రాక్షసత్వమని మరచిపోవద్దు. హిందూ వ్యతిరేకతే రహస్య అజెండాగా వస్తున్న ఏ పార్టీని క్షమించవద్దు. అవన్నీ జార్జ్‌ సోరొస్‌లు, చర్చ్‌లు, మసీదుల అండతో మొరుగుతున్న సంగతి పట్ల ఏమరుపాటు వద్దు. నీవు ఏ పార్టీకైనా ఓటు వేయవచ్చు. కానీ ఆ ఓటు, ఆ ఓటుతో ఎన్నికైన అభ్యర్థి ఈ దేశ సమైక్యతకు పనికిరావాలి. ఈ దేశ గతంతో వర్తమానానికి ఉన్న బంధాన్ని గౌరవించాలి. మెజారిటీ ప్రజలను ద్వితీయ శ్రేణికి నెట్టేసే విదేశీశక్తుల ముందు మోకరిల్లకుండా ఉండితీరాలి. నా ఓటు ఐదేళ్లో, పదేళ్లో అనుభవించే అధికారం కోసం, శతాబ్దాల భారతీయ నాగరికతను బలిపెట్టే నికృష్టులకు బలికారాదన్న స్పృహ ప్రతి ఓటరులోను అనివార్యం.


ఓటు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నది మధ్య తరగతి హిందువులేనని చెప్పడం విచారకరమే అయినా, వాస్తవం. ఈ దేశాన్ని, ధర్మాన్ని కాపాడిన, పోయిన స్వాతంత్య్రాన్ని తెచ్చిన మధ్య తరగతి వారసత్వాన్ని వారు విస్మరించరాదు. ఇవన్నీ రాజకీయ నినాదాలు కావు. కొందరు రాజకీయ క్షుద్రులు చెప్పే ఫేక్‌ మాటలు కావు. ఈ ఆశయం భ్రమ కాదు. భవిష్యత్‌ మీద విశ్వాసం. హిందువుగా నీవు బతకడానికి మిగిలిన ఏకైక భూమి ఇదే. ఈ పుణ్యభూమిని, వేదభూమిని కాపాడుకోవడానికి ఓటును ఆశ్రయిద్దాం. తప్పక ఓటు వేద్దాం. మన ధర్మం, మన భూమి, మన నాగరికతల రక్షణకు ఈ తరం చేయగలిగే పెద్ద సాయం ఇదే.

15 జనవరి 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్‌




ముఖాముఖి

**'ఇది వికాసానికీ, వెనుకబాటుతనానికీ మధ్య పోరు!'**





మోదీకే ఓటంటున్న సామాన్య మహిళలు – 22
ఆర్థికరంగంలో అమృత కాలం – 32
రాజ్యాంగబద్ధ రిజర్వేషన్‌లను ఆర్‌ఎస్‌ఎస్‌ వ్యతిరేకించదు – 38
విశ్వగురు... వికసిత్‌ భారత్‌ – 42
హిందూ అస్తిత్వాన్ని స్థిరీకరించిన అయోధ్య – 43
2024: తెలుగు రాష్ట్రాల బీజేపీ అభ్యర్థులు – 52
'ప్రతి ఓటుకు విలువ ఉంటుంది!' – 56
కొత్త 'సూపర్‌ సిక్స్‌'.. పాత నవరత్నాలు – 64

# మన దేశం.. మన ధర్మం.. మన ఓటు..



ఓటు నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశాలలో నిశితమైనది–సామాజిక అస్తిత్వం. ఒక సమూహంతో ఓటరుకు ఉన్న బంధం ఆ నిర్ణయాన్ని నిర్దేశిస్తుంది. ప్రపంచంలో జరిగిన చాలా అధ్యయనాలు దీనిని రుజువు చేశాయి. జాతి, సామాజిక అస్తిత్వాలే ఓటరు నిర్ణయాన్ని మలుస్తున్నాయి. ఇందుకు పెద్ద ఉదాహరణ మైనారిటీ ఓటర్లు. మతం, ఓటింగ్ సరళి మధ్య బంధం క్లిష్టమైనది.

భారతీయ ఓటరు విషయానికి వస్తే సామాజిక అస్తిత్వస్పృహతో పాటు ధార్మిక స్పృహ అనివార్యం. ఎవరికి ఓటు వేయాలి అన్న ప్రశ్నను ఆత్మసాక్షిని అడిగి తెలుసుకోవాలన్న దృష్టి ఏర్పడుతున్నది. ఇంత విలువైన ఓటు ఎవరికి అన్న ప్రశ్నకు ధార్మిక దృక్కోణం నుంచి సమాధానం అన్వేషించే అవసరాన్ని చాలామంది ఓటర్లు ఇప్పుడు గ్రహిస్తున్నారు. కాబట్టే భారతీయ నాగరికత పునాదిగా ఉండే రాజకీయ చింతన, పరిష్కార మార్గాలతో ముందుకు వచ్చిన రాజకీయ పక్షానికి విజయం లభిస్తున్నది. అదే భారతీయ జనతా పార్టీ. ఈ చింతన నుంచి, దృష్టి నుంచి ఓటరును దూరంగా తీసుకుపోయే ప్రయత్నాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. దానికి ఉన్న చారిత్రక, సామాజిక కారణాలు బలమైనవి. ఈ రెండింటికీ రాజకీయ కారణాలు ఊడిగం చేస్తున్నాయి.

మన సామాజిక గమ్యాన్ని నిర్దేశించేది ప్రభుత్వం. భారత్ వంటి ప్రజాస్వామిక వ్యవస్థలో ఆ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించేది ఓటు. ఓటు వేసే నిర్ణయం దగ్గర చాలా అంశాలు ప్రస్తావనకు వచ్చినా ధర్మం, సంస్కృతి, గతంతో మన బంధం వంటి వాస్తవాలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. ఫలితమే ఈ దేశంలో మెజారిటీ మతస్థుల మీద దాడి. బుజ్జగింపు అనే దీర్ఘరోగంతో బాధపడుతున్న రాజకీయ నాయకత్వం ఇలాంటి దాడికి దారి చూపుతోంది. భారత స్వాతంత్ర్య సమర కాలం నుంచి బుజ్జగింపు ఒక వాస్తవం. దాని ఫలితం చరిత్ర క్షమించనంత దారుణ మైనది. అదే– దేశ విభజన. దాని నుంచి పాఠాలు నేర్చుకోలేకపోతున్నారు. ఇంత సుదీర్ఘ చరిత్ర చూస్తే దీని నుంచి మనిషి ఏమీ నేర్చుకోలేదన్న విషయం అర్థమవుతుంది అంటారు తత్త్వవేత్తలు. భారత రాజకీయ నాయకత్వంలో ఒక తెగ చరిత్ర అందుకు సరైన ఉదాహరణ. వాటి వర్తమానం సజీవ సాక్ష్యమే.

ఈ దేశంలో హిందువులు మెజారిటీలు. కానీ వారి జీవన విధానానికీ, విశ్వాసాలకు విలువ దక్కడం లేదు. దీనిని ప్రశ్నించే సమూహానికి వేర్వేరు పేర్లు పెట్టి హక్కులకీ, ప్రభుత్వాలకీ దూరంగా ఉంచు తున్నారు. 143 కోట్ల జనాభాలో 80 శాతం ఉన్న వర్గం ద్వితీయ శ్రేణి పౌరులుగా ఎందుకు మనుగడ సాగించవలసి వస్తున్నది? ఏ పరిస్థితులు దారి తీశాయి? ఏమిటీ హిందూ వ్యతిరేకత?

స్వయం ప్రకటిత మేధావులు, ఉబుసుపోక ఉదారవాదులు నేగేషనిజంలో మునిగి ఉండవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా హిందూ వ్యతిరేక కుట్రలు ఒక వాస్తవం. క్రైస్తవం కోసం కొందరు. ఉమ్మా పేరుతో అవిశ్వాసులను అంతం చేయడానికి కొందరు. కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్ విశ్వ విద్యాలయాలలో ఎందుకు జరుగుతున్నది హిందూ వ్యతిరేక ప్రచారం? ఎందుకీ హిందూ ఫోబియా? దీనికి కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ, డీఎంకే యువరాజు ఉదయనిధి స్టాలిన్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారు?

1990కి ముందు కమ్యూనిజం పేరుతో, బడుగువర్గాల ఉద్ధరణ పేరుతో వాస్తవంగా జరిగినది హిందూ సంస్కృతి మీద దాడి. కళలు, రచన, రాజకీయం అంతా హిందూ వ్యతిరేకతతో నింపారు. అప్పటిదాకా ఇలాంటి విధ్వంసక శక్తులకు రక్షణ కవచంలా ఉపయోగపడిన కమ్యూనిజం కుప్ప కూలడంతో కొత్త మార్గం అవసరమైంది. ఆర్యద్రావిడ సిద్ధాంతానికి ఊపిరులూదడం, ఆఫ్రో–దళిత్ ప్రాజెక్టుల ఆవిర్భావం ఆ నేపథ్యంలో జరిగినవే.

**భారతమాతాకీ జై అంటూ వేదిక ఎక్కి చెప్పగలరా? స్వాతంత్ర్యం తెచ్చిన వందేమాతరం నినాదాన్ని హృదయపూర్వకంగా పలకగలరా? జైహింద్ అని నోరారా చెప్పగలరా? మతం, కులం, ప్రాంతం ఏదైనా మనమంతా భారతీయులమేనని ప్రకటించగలరా? నేను మొదట భారతీయుడిని, తరువాతే మరేదైనా అని చెబుతారా? దేశంలో హిందువులకు కూడా హక్కులు ఉన్నాయని చాటగలరా? శ్రీరాముడు భారతదేశానికి ఆదర్శపురుషుడు. ఆయన పుట్టిన అయోధ్యపై హక్కు కోసం హిందువులు అంతకాలం ఎందుకు పోరాడవలసి వచ్చింది? బాలక్‌రామ్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని బహిష్కరించిన కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఇతర పార్టీలను, వ్యక్తులను మీరు ఎలా చూస్తారు? జైశ్రీరామ్ నినాదం కడుపు నింపుతుందా అంటూ ప్రశ్నించేవారికి ఓటు వేయాలంటారా? రామ,హనుమ శోభాయాత్రల మీద, ఇతర**

జాగృతి డెస్క్

# మన ఓటు ఎవరికి?

**కోట్ల రూకల విలువ కలిగిన ప్రశ్న. కొందరు తమను తాము ప్రశ్నించుకుంటారు. కొందరికి ఆ అవసరం ఉండదు. వారి ఓటు ఎవరికి పడాలో వేరే వారు నిర్ణయిస్తారు. నిజమే, ఓటు ఎవరికి వేయాలి? అనేది ఇవాళ్టి పరిస్థితులలో యక్ష ప్రశ్నను మించినది. మన ఓటు ఎవరికి అన్న విషయాన్ని ప్రభావితం చేసే అంశాలూ, వాస్తవాలూ ఎన్నో ఉన్నాయి. వాటిని సమగ్రంగా, సమ్యక్ దృక్పథంతో తర్కించుకుంటున్నామా? లేదు. మన ఓటుకు ప్రేరణశక్తి రాజకీయపక్షం మాత్రమే కాదు. పోలింగ్ కేంద్రం దగ్గరకు నడిపించే చోదకశక్తి సిద్ధాంతం ఒక్కటే కాదు. ఇంకా చాలా ఉంటాయి. బరిలో ఉన్న అభ్యర్థి, మతం- కులం, కుటుంబం, విద్య, ఓటరు వ్యక్తిత్వం, వయసు, భాష ఇవన్నీ కూడా ఓటు వేస్తున్న క్షణం మీద ప్రభావం చూపేవే.**

కశ్మీర్‌లో పండిత్‌ల ఊచకోత, పంజాబ్‌లో ఖలిస్తానీలు, భారత దక్షిణ భాగంలో 'ప్రజాస్వామిక' వేర్పాటువాదం అప్పుడు ముమ్మరించినవే. కానీ అదే సమయంలో బలపడిన అయోధ్య ఉద్యమం పతాకస్థాయికి చేరినది కూడా అప్పుడే. ఇక్కడే చరిత్ర మలుపు తిరిగింది. అయోధ్య ఉద్యమానికి ముందు భారతదేశం, తరువాతి భారతదేశం అన్న విభజన కనిపిస్తుంది. 1947 నాటి ఒక మహా విధ్వంసపు విభజన విపత్తు పునరావృతం కాకుండా కాపాడింది. శతాబ్దాల పాటు ఇక్కడ పరఢవిల్లిన సాంస్కృతిక ఏకత్వ స్పృహను అయోధ్య ఉద్యమం తట్టి లేపింది. మార్క్సిజం, లెనినిజం, నెహ్రూ చింతన, మోసపూరిత దళితవాదం, మావోయిజం ఐసీయూలోకి వెళ్లాయి.

ఈ రాజకీయ సునామీకి కేంద్రమే భారతీయ జనతా పార్టీ. సాంస్కృతిక జాతీయవాదం, సంక్షేమం, దేశమే ప్రధానం అన్న నినాదాలతో సాగుతున్న బీజేపీని ఓడించడానికి విపక్షాలు దిగజారుతున్న తీరు జుగుప్సాకరం. ఏప్రిల్ మూడో వారంలో బేతుల్ ఎన్నికల సభలో (ఎంపీ) ప్రధాని చేసిన ఆరోపణ విపక్షాల రాజకీయ దిగజారుడికి పరాకాష్ట. కొన్ని పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా ప్రధాని ఆ వ్యాఖ్య చేశారు. ఏడాదికి ఒకరి వంతున ఐదుగురు ప్రధానులుగా పని చేయడానికి ఆ పదవికి ఇండీ కూటమి వేలం పాట నిర్వహిస్తున్నదని ప్రధాని మోదీ ఆరోపించారు.

ఈ దేశంలో చాలా పార్టీలకు భారతమాత పేరు పలకడం ఇష్టం లేదు. హిందువుల హక్కుల గురించి పట్టదు. మైనారిటీల ఆఘాయిత్యాలను పట్టించుకునే, వాటి గురించి ఆలోచించే, ఆ అఘాయిత్యాల వెనుక ఉన్న అంతర్జాతీయ కుట్రను, ఉగ్రవాద కోణాన్ని చూసే ఓపిక, తెలివిడి లేవు. అలాంటి పార్టీల నుంచి ఓట్లు అడగడానికి వచ్చిన వారిని ఈ ప్రశ్నలు అడుగుదాం. ఈ దేశ సంపద మీద ముస్లింలకే ప్రథమ హక్కుల అంటే అర్థం ఏమిటో ప్రశ్నించవలసిన అవసరం లేదా? మరి ఎస్‌సీలు, ఎస్‌టీలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారు, రైతులు, చేనేతలు వీరికి హక్కు ఎప్పుడు అని ప్రశ్నిద్దాం.

దేశ రక్షణ, సర్వ ధర్మ సమభావన, అందరికీ సమాన హక్కులు వంటి అంశాల మీద సరైన అవగాహన, నిబద్ధత ఉన్న పార్టీలు ఇప్పుడు ఒకటి రెండు మాత్రమే. మిగిలనవన్నీ హిందువులకు తప్ప మిగిలిన అన్ని మతాల, వర్గాల మీద ఈగ వాలనీయడానికి ఒప్పుకోనివే. అలాంటి పార్టీల నేతలు మిమ్మల్ని ఓటు అడగడానికి వస్తే ఈ ప్రశ్నలతో నిలదీయాలి.

**ఉత్సవాల మీద దేశవ్యాప్తంగా జరిగిన దాడులు గురించి ఏమంటారు?**

**భారత రాజ్యాంగం మీద రాముడి చిత్రం ఉన్నట్టు మీకు తెలుసా? దీని అర్థం ఏమిటి?**

**ఈ దేశానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరమేనని చెప్పగలరా?**

**కశ్మీర్ పండిత్‌లపై ఊచకోత (1990)ను ఇక విచారించలేమని, సిక్కుల హత్యాకాండ (1984)పై సిట్‌ను నియమించవచ్చునని చెప్పడం న్యాయవ్యవస్థకు ధర్మమా? 370 అధికరణ రద్దు సమంజసమేనని చెప్పగలరా?**

**'హిందూయిజంలోని శక్తికి వ్యతిరేకంగా పోరాడతాం' అని రాహుల్ చెప్పడం మెజారిటీ ప్రజల మనోభావాలకు విరుద్ధం కాదా?**

**డీఎంకే నేతలు ఉదయనిధి స్టాలిన్ హిందూ ధర్మాన్ని సమూలంగా నిర్మూలించాలన్నాడు. ఏ. రాజా భారత్ ఒక దేశమే కాదన్నాడు. రాముడు వాళ్లకి శత్రువు అన్నాడు. భారతమాతాకీ జై వంటి నినాదాలని తమిళనాడు ఏనాడూ అంగీకరించదన్నాడు. హిందువులనూ, భారతీయులనూ దారుణంగా అవమానించిన ఈ వ్యాఖ్యలను మీరు బహిరంగంగా ఖండించ గలరా?**

**15వ శతాబ్దం నాటి హిందూ దేవాలయాన్ని వక్ఫ్ ఆస్తిగా చూడడానికి అంగీకరిస్తారా?**

**పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో దళిత వర్గాల మహిళలను షేక్ షాజహాన్ అనేవాడు చెరబడితే ఒక్క మానవహక్కుల సంఘం, మహిళా సంఘం నోరెత్తలేదు. షేక్‌ను ముఖ్య మంత్రి శాసనసభ సాక్షిగా వెనకేసుకొచ్చారు. దీనిని మీరు ఎలా చూస్తున్నారు?**

**'370 అధికరణాన్ని రద్దు చేసినా మౌనం ఉన్న నాయకులు సెక్యులరిస్టులు ఎందుకవుతారు?' అన్న అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్య, పావుగంట రక్షణదళాలు కళ్లు మూసుకుంటే ముస్లింల సత్తా ఏమిటో హిందువులకు చూపిస్తామన్న అక్బరుద్దీన్ వ్యాఖ్య సంఘ వ్యతిరేకమని చాటగలరా?**

**కర్ణాటకలో కోటి రూపాయల ఆదాయం దాటిన హిందూ దేవాలయాల మీద పన్ను విధింపు, మతాంతరీకరణ, హిజాబ్, గోవధలకు అనుమతిస్తామని ప్రకటించిన ప్రభుత్వాన్ని ఏమనాలి?**

**ఈ దేశంలో బహిరంగంగా గుడిగంటలు మోగించే, హనుమాన్ చాలీసా చదువుకునే హక్కు హిందువులకు ఉందా లేదా?**

**లవ్ జిహాద్ భారతీయతకు గొడ్డలిపెట్టు అని నమ్మగలరా?**

ఏ రాజకీయ పార్టీని అయినా సమర్థించే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. ఈ హక్కును దారుణంగా భంగపరుస్తున్న పార్టీలు ఉన్నాయి. దానిని గుర్తిస్తూనే అందుకే మన దేశం, మన ధర్మం అన్న చింతనతో ఈ ఎన్నికలలో ఓటు వేద్దాం. ★


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
కమలం
పువ్వు గుర్తుకే
ఓటేద్దాం!


పోలింగ్ తేది
13-5-2024
తెలుగుదేశం, జనసేన బలపరచిన
రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజారిటీతో
గెలిపించ ప్రార్థన.
దగ్గుబాటి పురందేశ్వరి
రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
రాష్ట్ర అధ్యక్షులు
బీజేపీ, ఆంధ్రప్రదేశ్

గోడకు కొట్టినా బంతిలా హిందూత్వం దేశ రాజకీయాలలోకి ప్రవేశించింది. శతాబ్దాలుగా అర్థిస్తూ, దశాబ్దాలుగా తిరగబడుతూ హిందూత్వం దూసుకు వచ్చింది. 1992 (అయోధ్య కట్టడం కూల్చివేత), 1996 (అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో తొలి బీజేపీ ప్రభుత్వం), 1998 (రెండో ప్రభుత్వం), 1999 (మూడో ప్రభుత్వం) సంవత్సరాలు అందుకు సాక్ష్యం. వీటి కొనసాగింపు 2014, 2019 (నరేంద్ర మోదీ హయాం). కానీ ఇదొక ప్రభంజనం. ఆ ప్రభంజనానికి పరాకాష్ఠ 2024 ఎన్నికలు. అంటే పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల సమరం. కొన్ని విరామాలతో ఇవన్నీ భారతీయ నాగరికత పునాదిగా, భారతీయ చింతన ఆధారంగా దేశ రాజకీయాలను పెద్ద మలుపు దగ్గరకు తీసుకువచ్చాయి. పదిహేడవ లోక్‌సభ ఎన్నికల సమయానికే దేశ రాజకీయ దృశ్యంలో కనిపించిన విభజన రేఖ ఇప్పుడు దృఢత్వాన్ని సంతరించుకుంది. అప్పుడు 'హిందూత్వ' రాజకీయాలు ఒక వైపు. హిందూయేతర రాజకీయాలు మరొకవైపు. ఇప్పుడు– హిందూత్వ రాజకీయాల ముందు తల దించబోతున్న కుహనా సెక్యులర్ రాజకీయాలు కనిపిస్తాయి.




# హిందూత్వ పతాకం

ఈ దేశంలో మైనారిటీలు అంటే మొదట గుర్తుకు వచ్చేదీ, కుహనా సెక్యులరిస్టులు మన ముందు పెట్టేదీ ముస్లింలనే. ఈ వర్గం కేంద్ర బిందువుగా హిందూయేతర ఓటు బ్యాంకు రూపుదిద్దుకుంటూ ఉంటే, హిందూ ఓటు బ్యాంకు ఆవిర్భవించడం సహజం. నిజానికి దీనిని భారతీయ ఓటు బ్యాంక్ అనడం సబబు. అంటే భారతీయతకు సానుకూలమైన ఓటు. ఈ వర్గం ఓటర్లలో హిందువులు ప్రధానం. మిగిలిన మైనారిటీలు ఇటే వస్తున్నారు. అవతలి శిబిరంతో ఉన్న పెను ప్రమాదమే ఈ పరిణామానికి మూలం. నిజానికి భారతీయతను గౌరవిస్తున్న హిందూయేతరులు దేశంలో పెద్ద సంఖ్యలోనే ఉన్నారు.

## రాజకీయ శక్తిగా భారతీయత

ఒక ప్రశ్నతో ఈ అంశాన్ని ప్రారంభించడం సమంజసంగా ఉంటుంది. 'హిందూ ఉగ్రవాదం' అన్నమాట కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి. చిదంబరం నోటి నుంచి విన్నాం. కానీ క్రైస్తవ నేపథ్యం ఉన్న అధినాయకత్వం చేతిలో కాంగ్రెస్ పార్టీ ఉన్న కాలంలో ఈ నీచమైన ఆరోపణ వచ్చింది. కాబట్టి ఇది యాదృచ్ఛికమని అనుకోలేం. ఇది భారతీయతను పట్టించుకునే హిందువులను బాధించేదే. ఎనభయ్ శాతం ఉన్న హిందువుల మనోభావాలకు ఇదా విలువ అన్న ప్రశ్నను లేవనెత్తేటట్టు చేసేదే. జాతీయ భావాలు, దేశీయమైన సాంస్కృతిక విలువలకు చోటు కరువైపోతున్నదన్న క్షోభ భారతీయ ఓటు బ్యాంకును పటిష్టం చేస్తోంది.



హక్కులను, ఉద్యమాలను ఆధునికదృష్టితో చూసే అవకాశం కొన్ని దశాబ్దాలకు గాని భారతీయులకు దక్కలేదు. ఇవి విదేశీయమే అయినా వాటిని భారతీయత కోణం నుంచి చూసే అవకాశం కల్పించినవారు రాజారామమోహన్‌రాయ్, స్వామి దయానంద, ఆత్మారాం పాండురంగ, స్వామి వివేకానంద వంటివారే. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించింది. 1905లో బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం వచ్చే వరకు అందులో భారతీయతతో కూడిన చింతన తక్కువ. బాలగంగాధర తిలక్, లాలాలజపతిరాయ్, బిపిన్ పాల్, అరవిందుల నాయకత్వం ఏర్పడే వరకు అలాంటి చింతనకు అక్కడ స్థానం దక్కలేదు. కానీ భారతీయమైన ఆలోచన, ఆ ఆలోచన పునాదిగా ఉద్యమం, రాజకీయ హక్కుల సాధనలకు జాతీయ కాంగ్రెస్ ఎప్పుడూ దూరమే. అయినా జాతీయ కాంగ్రెస్‌ను హిందువుల ప్రయోజనాలకు ఏర్పడిన సంస్థగా, ముస్లింల హక్కులను పట్టించుకోని సంస్థగానే నాటి ముస్లిం పెద్దలు చూశారు. కాంగ్రెస్ ముస్లింలను ప్రేమించింది. ముస్లింలు తమ నమ్మకాలనే ఆరాధించారు. అఖిల భారత ముస్లింలీగ్ స్థాపన (1906) దాని ఫలితమే. వీటన్నిటి ప్రభావంతోనే లాలా లజపతిరాయ్ కొత్త బాట అవసరం గుర్తించారు.

లజపతిరాయ్ మొదట ఆర్య సమాజ్ సభ్యుడు. లజపతిరాయ్, లాల్‌చంద్, షాదీలాల్ అనే ముగ్గురు కలసి 1909లో పంజాబ్ హిందూసభను స్థాపించారు. అంటే ముస్లిం లీగ్ స్థాపించిన మూడేళ్ల తరువాత. పంజాబ్ హిందూసభ తొలి సమావేశాలను ఆ సంవత్సరం అక్టోబర్‌లో లాహోర్‌లో నిర్వహించారు. వీటికి మదన్‌మోహన్ మాలవీయ అధ్యక్షులు. ఈ సంస్థ హిందువులందరిదీ అని నిర్వాహకులు ప్రకటించారు. ఈ సంస్థ హిందువుల హక్కుల గురించి పంజాబ్ పరిధిలో ప్రాంతీయ గోష్టిని ఏర్పాటు చేసింది. ఈ గోష్టిలోనే సభ్యులు ప్రకటించారు– 'హిందువుల హక్కులను కాపాడడంలో జాతీయ కాంగ్రెస్ విఫలమైంది' అని. భారత రాజకీయాలకు, స్వరాజ్య ఉద్యమానికి హిందూ చింతనే పునాదిగా ఉండాలని కూడా ఈ గోష్టి కోరింది. పంజాబ్ పరిధిలోనే ఇలాంటి మరో ఐదు గోష్టులను కూడా సంస్థ నిర్వహించింది. తరువాత యునైటెడ్ ప్రావిన్సెస్, బిహార్, బెంగాల్, సెంట్రల్ ప్రావిన్సెస్, బీరార్, బొంబాయి

# రెపరెపల వెనుక...

ప్రెసిడెన్సీలలో కూడా ఇలాంటి సంఘాలు ఆవిర్భవించాయి. ఇంత కృషి జరిగిన మీదట మొత్తం దేశంలోని హిందువులను ఏకం చేయాలన్న యోచన వచ్చింది. ఇందుకు తొలి అడుగు 1910 నాటి అలహాబాద్ జాతీయ కాంగ్రెస్ సమావేశాలలోనే పడడం విశేషం. లాలా బైజ్‌నాథ్ నాయకత్వంలో విధివిధానాలు రూపొందించడానికి ఒక బృందం ఏర్పాటయింది. కానీ ఇది అనుకున్నంత వేగంగా సాగలేదు. 1910లో మళ్లీ అలహాబాద్ వేదికగా హిందూ నాయకులు సమావేశం జరిపారు. ఇందులో విభేదాలు తలెత్తాయి. చివరికి డిసెంబర్ 8, 1913లో పంజాబ్ హిందూ సభ చేసిన తీర్మానం పెద్ద కదలికనే తెచ్చింది. త్వరలో అంబాలాలో జరిగే పంజాబ్ హిందూసభ సమావేశాలలో అఖిల భారత హిందూ సభ ఏర్పాటు జరిగిపోవాలని ఇది తీర్మానించింది. అంబాలలో సమావేశం జరిగింది కానీ, అఖిల భారత సంస్థ ఏర్పాటును వాయిదా వేశారు. 1915లో కుంభమేళా జరుగుతున్నది కాబట్టి, ఆ సందర్భంగా అఖిల భారత వేదికను ఆరంభించాలని అంబాలా సమావేశాలు నిర్ణయించాయి. ఇది కార్యరూపం దాల్చింది. 1915 ఫిబ్రవరిలోనే హరిద్వార్, లక్నో, ఢిల్లీలలో ఏర్పాట్ల గురించి సమావేశాలు జరిగాయి. మొత్తానికి ఆ సంవత్సరం ఏప్రిల్‌లో హరిద్వార్‌లో సర్వదేశ హిందూ మహాసభ ఆవిర్భవించింది. ఈ కార్యక్రమానికి గాంధీజీ, స్వామీ శ్రద్ధానంద హాజరయ్యారు. 1920 నాటికి ఈ సంస్థ వినాయక్ దామోదర్ సావర్కర్, బాలకృష్ణ మూంజే వంటివారి ప్రభావంలోకి వచ్చింది. 1921 ఏప్రిల్‌లో జరిగిన సమావేశాలలో అఖిల భారత హిందూ మహాసభగా పేరు మార్చారు. అప్పటికి గాంధీజీ స్వరాజ్య ఉద్యమంలో కీలకంగా మారారు. ఆ సమయానికి హిందూ గళం వినిపించడానికి కొంత బలం కలిగింది. కానీ అప్పటికి ముస్లింల వేర్పాటువాద ధోరణి కూడా బలం పుంజుకోవడం మొదలయింది. 1915లో ఏర్పాటైన హిందూ మహాసభకు 1925 నాటి ఆర్‌ఎస్‌ఎస్ కొత్త రూపం కాదు.


### ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావం

భారత స్వాతంత్ర్య సమరంలోని పోకడలు, ముస్లిం లీగ్, జాతీయ కాంగ్రెస్ నడతలను చూసి, ఒక చారిత్రక అనుభవంతో స్పష్టమైన సిద్ధాంతంతో ఆవిర్భవించిన సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. 1925లో డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్ ఆ విధంగా ఒక గొప్ప చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించారు. హిందువులలో సామాజిక ఐక్యతను తేవడమే ఈ సంస్థ ప్రధాన ఆశయం. హిందువులు అంటే విస్తృతార్థంలో భారతీయులే. భారతదేశంలో పుట్టినవారంతా భారతీయులు. భారతదేశానికి మరొక పేరు హిందుస్తాన్.


నిజానికి జిన్నా ఎత్తుగడల గురించి బాహాటంగా మాట్లాడిన సంస్థ హిందూ మహాసభ. ముస్లింలీగ్ వ్యూహాల పట్ల దొంగ నిద్ర నటించిన సంస్థ జాతీయ కాంగ్రెస్. 1942 క్విట్ ఇండియా ఉద్యమం విఫలమైన తరువాత ఏర్పడిన శూన్యం నుంచి లబ్ధి పొందాలని చూసిన ముస్లిం లీగ్‌కు కొంతయినా అడ్డుకట్ట వేసిన సంస్థ హిందూ మహాసభ. హిందూ మహాసభకు చెందినవారే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ. 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. ఈ సంస్థ కోసం ఆర్‌ఎస్‌ఎస్ రెండో సర్‌సంఘచాలక్ గురూజీ కొందరు కార్యకర్తలను పంపించారు. వారే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వాణీ, నానాజీ దేశ్‌ముఖ్ తదితరులు. స్వతంత్ర భారత నిర్మాణంలో, 20వ శతాబ్దంలో వీరి కృషి ఎంత నిర్మాణాత్మకమైనదో చరిత్ర రుజువు చేసింది.

కేవలం 26 ఏళ్లు పనిచేసిన జనసంఘ్ (1951–1977)కు చరిత్రలో అసాధారణమైన స్థానం ఉంది. దీనికి లభించిన ఆదరణ ఇతర హిందూ సామాజిక, రాజకీయ సంస్థలకు దక్కలేదు. 1948లో స్వామి కర్పత్రి రామరాజ్య పరిషద్ అనే రాజకీయ పక్షాన్ని నెలకొల్పారు. ఇది రాజస్తాన్‌లో ఎక్కువగా విస్తరించింది. అలాగే 1952 తొలి









లోక్‌సభ ఎన్నికలలో మూడు స్థానాలు గెలిచింది. పండిట్ నెహ్రూకు పోటీగా ఈ ఒక్క పార్టీ అభ్యర్థి మాత్రమే బరిలో దిగారు. అగ్నివీర్, ఆర్షవిద్యా సమాజం, అంతర్రాష్ట్రీయ హిందూ పరిషద్, హిందూ సేన, హిందూ సేవా పరిషద్, శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక, ఆల్ వరల్డ్ రుద్రా ఫౌండేషన్ రుద్ర దళ్, హిందూ రైట్స్ యాక్షన్ ఫోర్స్ వంటి ఎన్నో సంస్థలు –స్వాతంత్య్ర సమరానికి ముందు నాటివి, స్వరాజ్యం వచ్చిన తరువాత ఏర్పడినవి– కూడా ఉన్నాయి. అయితే వాటి ప్రభావం పరిమితం. హిందువుల ఐక్యత విషయంలో ఆర్ఎస్ఎస్ దృష్టిని రాజకీయశక్తిగా మలచడంలో జనసంఘ్ కృషి విశిష్టమైనది.

### భారతీయ జనతా పార్టీ, కొత్తశకం

1977లో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత నాలుగు పార్టీలు విలీనమై జనతా పార్టీ ఆవిర్భవించింది. ఆ నాలుగు పక్షాలు– భారతీయ లోక్‌దళ్, స్వతంత్ర పార్టీ, సోషలిస్ట్ పార్టీ, భారతీయ జనసంఘ్. కానీ జనతా పార్టీలోని సోషలిస్టులు ద్వంద్వ సభ్యత్వం పేరుతో మాజీ జనసంఘ్ సభ్యులను బయటకు నెట్టారు. దాని ఫలితమే 1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ. ఇది భారతదేశ చరిత్రను మార్చింది. ఇప్పుడు దాదాపు 18 రాష్ట్రాలలో అధికారంలో ఉంది. లేదా అధికారంలో భాగస్వామిగా ఉంది. కేంద్రంలో పూర్తి మెజారిటీతో అధికారం నిర్వహిస్తున్నది. అయినా హిందువులు న్యాయమైన హక్కుల కోసం తపన పడక తప్పడం లేదు. హిందూ ఫాసిజం, హిందూ ఉగ్రవాదం, మెజారిటీ మతోన్మాదం వంటి పేర్లతో పరోక్షంగా హిందువులను దూషిస్తూనే ఉన్నారు. ఈ ధోరణి ఆగాలి.

### హిందువుల రాజకీయ ఐక్యత

విదేశీయుల దండయాత్రలతోనే కాదు, వారి పరిపాలనలో పూర్తిగా నష్టపోయినవారు హిందువులే.దేశ విభజనలోనూ మెజారిటీలయిన హిందువులే నష్టపోయారు. లియాఖత్ అలీ, నెహ్రూ ఒప్పందం ప్రకారం ఇక్కడి ముస్లింలు పాకిస్తాన్ వెళ్లాలి. అక్కడి హిందువులు ఇక్కడికి రావాలి. హిందువులను పాక్ నుంచి కట్టుబట్టలతో తరిమేశారు. కానీ ఇక్కడ ముస్లింలు క్షేమంగా ఉన్నారు. విదేశీ పాలన మూలంగా ఎక్కువ సాంస్కృతిక విధ్వంసాన్ని చవిచూసినది హిందూ జీవనమే. వారి కళా సంపదే. కశ్మీరీ పండిట్లను స్వస్థలం నుంచి తరిమేస్తే దాని గురించి అడిగిన వారు లేరు. టీవీ చర్చలలో, సినిమాలలో హిందూ దేవుళ్లను, దేవతలను అవహేళన చేయడం భావ ప్రకటనా స్వేచ్ఛ. ఎంఎఫ్ హుసేన్ కారు మీద నగ్నస్త్రీ బొమ్మ గీస్తే అది కళ. కళాదృష్టి. హిందూ ఆలయాల మీద బొమ్మలు బూతు. బెంగాల్ వంటి చోట రంజాన్, దసరా నిమజ్జనం ఒకేరోజు వస్తే హిందువులు వెనక్కి తగ్గాలి. దీనికి కారణం కుహనా సెక్యులరిస్టులు, వాళ్ల ప్రభుత్వాలు. మన దేశం సెక్యులరిస్టు దేశమే అయితే ఇలా ఎందుకు ఉంది? దీనిని ప్రశ్నించడానికి రాజకీయ శక్తి కావలసిందే. ఆ పాత్రను ప్రస్తుత పరిస్థితులలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్నది. కొన్ని విమర్శలు రావచ్చు. కానీ ఒకటి వాస్తవం. భారతీయ జనతా పార్టీ చైతన్యవంతమవుతున్న భారతీయతకు గళం. దాదాపు నూట ఐదేళ్లుగా సాగుతున్న భారతీయ ఐక్యతా కృషికి కొనసాగింపు.

– జాగృతి డెస్క్

## తొలి ఎన్నికలు (1952) .. 68 దశలు

స్వతంత్ర భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 25, 1951 నుంచి ఫిబ్రవరి 21, 1952 వరకు జరిగింది. ఏప్రిల్ 2, 1952న ఫలితాలు ప్రకటించారు. దేశమంతటా పోలింగ్ పూర్తి కావడానికి 68 దశలు అవసరమైనాయి.


సుకుమార్‌సేన్

మొదటి ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్.

మొత్తం ఎన్నికల వ్యయం రూ. 10.45 కోట్లు.

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ మొదటిసారి కాబట్టి సెప్టెంబర్,1951లో నమూనా పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల తీరుతెన్నుల గురించి ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. 3000 సినిమా థియేటర్లలో డాక్యుమెంటరీలు ప్రదర్శించారు.

489 లోక్‌సభ స్థానాలకు 53 రాజకీయ పక్షాలు అభ్యర్థులను బరిలోకి దింపాయి. మొత్తం 489 లోక్‌సభ స్థానాలకు 1874 మంది పోటీ పడ్డారు. ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేసేందుకు రెండు స్థానాలు కేటాయించారు.


మహిళల పోలింగ్ బూత్, ఢిల్లీ

సార్వత్రిక ఓటు హక్కుతో ఎన్నికలు జరిగాయి. 21 ఏళ్లు నిండిన అందరికీ ఓటు హక్కు ఇచ్చారు. 1951 నాటి దేశ జనాభా 36 కోట్లు. అందులో 17.32 కోట్ల మందికి ఓటు హక్కు వచ్చింది. ఓటర్లలో 85 శాతం నిరక్షరాస్యులు.

45 శాతం ఓటింగ్ నమోదైంది.

నమోదు చేసుకున్న మహిళా ఓటర్లు 28 లక్షలు. అప్పుడు మహిళలు పేర్లు చెప్పడానికి నిరాకరించేవారట.

2,24,000 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 20 లక్షల బ్యాలెట్ బాక్సులు తయారు చేయించారు. ఇందుకు 8200 టన్నుల ఇనుము వాడారు.



నెహ్రూ ప్రచార రథం

భారత జాతీయ కాంగ్రెస్‌కు 364 స్థానాలు వచ్చాయి.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీకి 16, భారతీయ జనసంఘ్‌కు 3, సోషలిస్ట్ పార్టీకి 12, కిసాన్ మజ్దూర్ పార్టీకి 9, ఇండిపెండెంట్లు 37 మంది గెలిచారు.

జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, సుచేతా కృపలానీ, గుల్జారీలాల్ నందా, కాకాసాహెబ్ కేల్కర్, శ్యామాప్రసాద్ ముఖర్జీ తదితరులు విజయం సాధించారు.

మొదటి ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్‌కు కాడి ఎత్తుకున్న జోడెద్దుల గుర్తు వచ్చింది. నేతాజీ అభిమానుల ఫార్వార్డ్ బ్లాక్‌కు చేయి గుర్తు ఇచ్చారు. జనసంఘ్‌కు దీపం గుర్తు దక్కింది.

బొంబాయి నార్త్ సెంట్రల్ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫెడరేషన్ తరఫున పోటీ చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కాంగ్రెస్ అభ్యర్థి నారాయణ్ సదోబా కజ్రోకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఫైజాబాద్ (యూపీ) నుంచి పోటీ చేసిన జేబీ కృపలానీ కూడా ఓడిపోయారు. ★


టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి
విశాఖ ఉత్తర నియోజకవర్గ MLA అభ్యర్థి
పి. విష్ణుకుమార్ రాజు
మీ యొక్క అమూల్యమైన ఓటును
కమలం గుర్తు పై
వేసి గెలిపించ ప్రార్థన
VOTE
పోలింగ్ తేది : 13-05-2024


నెల్లూరు పార్లమెంట్ NDA బలపరిచిన
జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే
ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ TDP అభ్యర్థి


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ 400 పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
సికింద్రాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
జి.కిషన్ రెడ్డి MP సికింద్రాబాద్
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మరియు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రి

# ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్



## చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నా సంకల్ప పత్రంలోని కొన్ని ముఖ్యాంశాలు...

- ❄ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా అర్హులైన కుటుంబాలకు పక్కా గృహాలను అందించడం.
- ❄ 70 ఏళ్లు దాటిన వారికి ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాల కల్పన.
- ❄ రైతులకు ప్రధాన్ మంత్రి కిసాన్ యోజన ద్వారా ఏటా రూ. 6000 ఆర్థిక సహాయం అందించి అభివృద్ధి చేయడం. ఎర్ర పప్పు & మినుము వంటి కీలక పంటలకు గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రత్యేక మార్కెట్ల ఏర్పాటు కల్పించడం.
- ❄ నా నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు & యోజనలను పూర్తి స్థాయిలో అందరి ప్రయోజనాల కోసం అమలు.
- ❄ స్థానికంగా ఉపాధిని సృష్టించడం, పరిశ్రమలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, మెరుగైన స్థానిక స్థాయి పాలన, నాణ్యమైన విద్య & మంచి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై దృష్టి సారించడం ద్వారా గ్రామాలను శక్తివంతమైన గ్రామాలుగా మార్చడం. వృద్ధులకు పెన్షన్ పంపిణీకి సహాయం అందించడం కోసం విశ్వన్న భరోసా హెల్ప్ లైన్ ఏర్పాటు & తీర్థయాత్రలు చేపట్టేందుకు ఆర్థిక సాయం.
- ❄ చేవెళ్ల పార్లమెంటు 2వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ ట్రక్కుల ద్వారా మరుగుదొడ్లు శుభ్రం. గత 10 సం.లుగా స్కూల్ టాపర్స్‌కి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం. అనేక చెరువులు శుభ్రం చేయడం భూగర్భ అభివృద్ధికి పాటుపడడం.

## అవినీతిలేని అభివృద్ధి కోసం
## కమలం గుర్తుకే ఓటేద్దాం!

### చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం..

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి



మోదీ గ్యారంటీ విశ్వస్న భరోసా
అబ్ కీ బార్
కె.వీ.ఆర్
పోలింగ్ తేది
13-05-2024
చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

**ప్రపంచంలోనే అతి భారీ ప్రజాస్వామిక ప్రక్రియ అయిన భారతీయ లోక్‌సభ ఎన్నికలు ఈసారి మరింత సచేతనంగా, సమ్మిళితంగా ఉండనున్నాయి. ఇందుకు కారణం, ముందెన్నడూ లేని విధంగా 2024 ఎన్నికలలో మహిళా ఓటర్లు భారీ ఎత్తున పాలుపంచుకోవడమే! పత్రికలన్నీ ఎన్నికల జ్వరంతో ఊగిపోతున్న క్రమంలో ఈసారే కాదు, భవిష్యత్తులో కూడా అధికారం ఎవరిదన్న నిర్ణయాన్ని రాణులే చేయనున్నారన్న విషయం చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు.**



పరిణతి చెందిన ప్రజాస్వామ్యానికి సూచికగా మహిళల ఓటింగ్ శాతాన్ని తీసుకుంటారు. గత ఎన్నికలు, అంటే 2019 ఎన్నికలలో కూడా పురుష, మహిళా ఓటర్ల సంఖ్యలో చారిత్రకమైన తేడా కనిపించింది. దేశంలో ఎన్నికల ప్రారంభమైన తర్వాత ఈ ఎన్నికలలో తొలిసారి పురుషుల కన్నా ఎక్కువమంది మహిళలు ఓటు వేశారు. ప్రస్తుత ఎన్నికలు, అంటే 2024 ఎన్నికలు ఆ రికార్డును కూడా బద్దలు చేయనున్నాయి.

ఇంతకు ముందు 2014 లోక్ సభ ఎన్నికలలో అత్యధిక మహిళా ఓటర్ల శాతం నమోదైంది. 2014 నుంచి ప్రారంభమైన హైవోల్టేజీ ఎన్నికల ప్రచారాలలో కూడా మహిళల భాగస్వామ్యం పెరిగింది.

ఈ సరళితో అది రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ పార్టీ అయినా కూడా మహిళలే లక్ష్యంగా ప్రలోభాలు, ఉచితాలను తమ మానిఫెస్టోలలో పొందు పరిచి మహిళా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి.

### ఓటరు జెండర్ నిష్పత్తి

భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) ప్రకారం, ఈసారి కొత్తగా నమోదు చేసుకున్న 2.63 కోట్ల ఓటర్లలో, పురుష ఓటర్ల కన్నా దాదాపు 1.41కోట్లతో 15శాతం అధికంగా మహిళా ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికలు, అంటే 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళా ఓటర్ల శాతం 9.3 పెరిగి, 43.1 కోట్లను చేరుకుంది. దీనితో పోలిస్తే, పురుష ఓటర్లు 6.9శాతం పెరిగి, 46.4 కోట్లకు చేరుకున్నారు. ఈసీఐ ప్రకారం, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళా ఓటర్లు పురుష ఓటర్లను మించిపోయారు.

గత, అంటే 2019 ఎన్నికలలో కనిపించిన 926 జెండర్ నిష్పత్తి అన్నది 2014 కన్నా 18 పాయింట్లు అధికంగా ఉంది. ఇక, 2014 ఎన్నికలలో మొత్తం మహిళా ఓటర్లలో 65.63శాతం ఎన్నికల ప్రక్రియలో పాల్గొనగా, 2009 ఎన్నికలలో ఓటు వేసిన వారి శాతం 55.82 శాతంగా ఉంది. కాగా, 2014 లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక మహిళా ఓటర్లు పాల్గొన్నట్టు నమోదైంది. ఓటింగ్‌లో పురుషుల కంటే మహిళల పెరుగుదల అధికంగా ఉన్నందున, ఈ ఎన్నికలలో గెలుపోటముల నిర్ణేతల కీర్తి వారికే దక్కుతుంది.

ఎన్నికలలో ప్రజలు పాలుపంచుకోవడాన్ని ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్నే కాదు, రాజకీయ నాయకులు పనితీరుకు సూచికగా చెప్పవచ్చు. ఎన్నికలలో పాలుపంచుకోవడం అన్నది సానుకూల సామాజిక వాతావరణాన్ని, ఉత్సాహవంతమైన దృష్టికోణాన్ని సూచిస్తుంది. తమ ఎదుట గల ప్రత్యామ్నాయాల నుంచి ఎంపిక చేసుకునేందుకు ఓటర్లలో భయం లేదా నిరాశ ఉన్న సమయంలో ఓటింగ్ శాతాలు పడిపోతుంటాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా కనిపించిన సరళి. ఈ నేపథ్యంలో, భారత్‌లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం పెరగడం వెనుక గల క్రియాశీలత ఏమిటి? ముఖ్యంగా గత దశాబ్దకాలంలో ఈ ట్రెండ్ పెరగడానికి కారణాలు ఏమిటి? అది మహిళలలో హఠాత్తుగా సంభవించిన ఓటరు చైతన్యమా లేక ఇతర అంశాల కారణంగా ప్రేరితమైన సామాజిక మార్పా?

### ఎన్నికల కమిషన్ కృషి

2009 ఎన్నికల అనంతరం, పురుషుల ఓటింగ్ 60.36 శాతం ఉండగా, మహిళల ఓటింగ్ శాతం 55.8 ఉన్నప్పుడు, ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకోవడంలో జెండర్ వ్యత్యాసాన్ని ప్రధాన సవాలుగా భారత ఎన్నికల కమిషన్ గుర్తించింది.

ఎస్‌విఇఇపి (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టొరల్ పార్టిసిపేషన్) పేరిట 2009 ఎన్నికల అనంతరం ఇసిఐ చేపట్టిన ఓటరు చైతన్యం, చేరువయ్యే కార్యక్రమం జెండర్ వ్యత్యాస సమస్యను పరిష్కరించడంతో పాటు యువత వేరుపడడం, పట్టణ ప్రాంతాలలో ఉదాసీనత వంటి సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించింది.

మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు అప్పటి నుంచి పోలింగ్ బూత్ అధికారులుగా మహిళలను నియమించడం, మహిళలు మాత్రమే నిర్వహించే పోలింగ్ స్టేషన్లు, పిల్లలను ఉంచేందుకు పోలింగ్ బూత్‌ల వద్ద క్రెచ్ సౌకర్యం, తమ సామాజిక–సాంస్కృతిక పరిసరాలలోనే మహిళలకు ప్రేరణను ఇచ్చి, సులభంగా నమోదు చేసుకునేందుకు బ్లాక్ స్థాయి మహిళా అధికారులను నియమించడం సహా పలు చర్యలను తీసుకుంది.

### మహిళా సంక్షేమంపై దృష్టి

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ, 'మన తల్లులను, సోదరీమణులను సాధికారం చేస్తే, మొత్తం కుటుంబమే సాధికారం అవుతుంది. కనుక, ప్రభుత్వ ప్రాధాన్యత తల్లుల, సోదరీమణుల సంక్షేమమే.'

ఈ దృష్టి తొలి నుంచీ కనిపిస్తూ ఉంది. ప్రధాని మోదీ 2014లో ఎర్రకోట మీద నుంచి చేసిన తన తొలి ప్రసంగంలో, ప్రతి గ్రామీణ ఆవాసానికీ మరుగుదొడ్ల ఆవశ్యకతను ప్రస్తావించారు. ప్రజలు నిశ్చేష్టులయ్యారు. ఇటువంటి సమస్యను పరిష్కరించాలని ఏ నాయకుడూ అనుకోలేదు. అటువంటి కీలక ప్రజా వేదిక నుంచి ఇలాంటి విషయాల గురించి ఏ నాయకుడూ మాట్లాడలేదు. వాస్తవానికి గ్రామీణ మహిళలు రోజువారీగా వ్యక్తిగత

# మోదీకే ఓటంటున్న సామాన్య మహిళలు



స్థాయిలో ఎదుర్కొనే తీవ్ర సమస్య. అయినప్పటికీ, అది ఎప్పుడూ గుసగుసలుగా మిగిలిపోయిన విషయమే. ఎర్రకోట మీద నుంచే ఈ విషయాన్ని మాట్లాడాలని మోదీ నిర్ణయించు కున్నప్పుడు, అనేకమంది నిశ్చేష్టులయ్యారు, చాలామంది నవ్వేశారు, కొంతమంది అపహాస్యం చేశారు. కానీ, తమ జీవితకాలమంతా ఈ సమస్యను ఎదుర్కొన్న మిలియన్ల కొద్దీ మహిళల, గ్రామీణ ప్రాంత మహిళల పట్ల సానుభూతి కలిగిన పట్టణ మహిళల హృదయాలను ఆయన స్పృశించారు.

"మన తల్లులు, అక్కచెల్లెళ్లు బహిర్భూమికి వెళ్లడం మనకు ఎప్పుడైనా బాధను కలిగించిందా? మహిళల గౌరవాన్ని కాపాడటం మన సామూహిక బాధ్యత కాదా? మన తల్లుల, అక్కచెల్లెళ్ల గౌరవం కాపాడడం కోసం మనం టాయిలెట్ల ఏర్పాటు చేయలేమా? అని ఆయన ప్రశ్నించారు.

మోదీ 'కార్యాన్ని' ప్రారంభిస్తారని ఎవరూ ఊహించని తరుణంలో ప్రభుత్వ యంత్రాంగం ఆ ప్రచారానికి ఊపునివ్వడమే కాదు శరవేగంతో క్షేత్రస్థాయిలో దాని అమలుకు శ్రీకారం చుట్టింది.

అన్ని గ్రామీణ ఆవాసాలకు టాయిలెట్లను అందుబాటులోకి తేవడం ద్వారా దేశంలోని గ్రామీణ ప్రాంతాలను బహిరంగ మలవిసర్జన రహితం (ఓపెన్ డిఫికేషన్ (ఫ్రీ- ఒడిఎఫ్) చేయడం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)ను 02 అక్టోబర్‌న ప్రారంభించారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 10.9 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించినట్టు 2022, ఫిబ్రవరిలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జారీ చేసిన ఒక ప్రకటన పేర్కొంది.

ఇక, మే 2023 నాటికి మిషన్ రెండవ దశ కింద భారత్‌లోని మొత్తం గ్రామాలలో 50శాతం ఒడిఎఫ్ ప్లస్ హోదాను సాధించాయి. ఘన లేదా వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలను అమలు చేయడంతో పాటుగా, తన ఒడిఎప్ హోదాను నిలకడగా నిలబెట్టుకున్నదే ఒడిఎఫ్ ప్లస్ గ్రామం. ఇక ఒడిఎఫ్ ప్లస్ మైలురాయి అంటే, ప్రాజెక్టు పూర్తి కావడమే కాక, మరుగుదొడ్ల వినియోగానికి మించి సంపూర్ణ పరిశుభ్రత దిశగా, అంటే ఒడిఎఫ్ నుంచి ఒడిఎఫ్ ప్లస్‌కు చేరుకోవడం. సెప్టెంబర్ 2023 నాటికి 4 లక్షలకు పైగా గ్రామాలు తమను తాము 'ఒడిఎఫ్ ప్లస్'గా ప్రకటించుకున్నాయి.

ముఖ్యంగా, 2014కు ముందు దేశంలో 40శాతం కన్నా తక్కువ జనాభాకు వ్యక్తిగత మరుగుదొడ్లు అందుబాటులో ఉండేవి. నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన ప్రముఖ విజయాలలో స్వచ్ఛ భారత్ అభియాన్, దాని సాఫల్యం ప్రప్రథమ మైనవి. మహిళ జీవన ప్రమాణాలలో స్పష్టమైన మెరుగుదల, స్త్రీల జీవన నాణ్యత, ఆత్మగౌరవ భావనలో స్పష్టమైన మెరుగుదల అన్నవి కుల, మతాలకు అతీతంగా భారీ సంఖ్యలో మహిళా ఓటర్ల ఎదుట ఆయనను హీరోగా నిలిపాయి.


ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్‌కు చెందిన నీరు, స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై ఉమ్మడి పర్యవేక్షణ కార్యక్రమ నివేదిక ప్రకారం, '2015 నుంచి స్వతంత్ర సంఖ్యల పరంగా బహిరంగ మలవిసర్జన భారీగా తగ్గడానికి భారత్ బాధ్యత వహించింది.' ఈ మరుగుదొడ్ల అంశం అన్నది మోదీ తొలి ఉపన్యాసంలో విస్మరించలేనిది. అందుకు కారణం, దాని అసాధారణత, దాని దీర్ఘకాలిక రాజకీయ ప్రభావం, మహిళల కేంద్రంగా సంక్షేమం అన్న ప్రభుత్వ దృష్టిని బహిరంగంగా ప్రకటించడం.

ఇప్పటికే మహిళలు పెద్ద సంఖ్యలో 2014 ఎన్నికలలో పాల్గొన్నారు. ఆ ఎన్నికలలో మహిళల భాగస్వామ్యం 10శాతం పెరిగి, అప్పటి వరకూ జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక పోలింగ్‌ను నమోదు చేసింది. పెద్ద ఎత్తున ఓటింగ్ కావడానికి కారణం కూడా పురుషులకన్నా ఎక్కువ సంఖ్యలో మహిళలు పోలింగ్‌లలో పాల్గొనడమే.

ఇక, 2019 లోక్‌సభ ఎన్నికలలో 67.01 శాతంగా ఉన్న పురుషుల పోలింగ్ శాతాన్ని మించి మహిళా ఓటర్ల పోలింగ్ శాతం 67.18శాతంగా ఉంది.

## మహిళల నేతృత్వంలో అభివృద్ధికి అమలవుతున్న పథకాలు

తన దశాబ్దకాల పాలనలో ఎన్డీయే పాలనా నమూనాలో మహిళా కేంద్రిత విధానాలు పొందు పరచడం జరిగింది. మహిళ సంక్షేమం అన్నది కుటుంబ సంక్షేమంలో, సామాజిక సంక్షేమంలో ప్రతిఫలిస్తుంది. నూతన భారత వృద్ధి కథనం ప్రారంభంలోనే, భారత్ ఇప్పుడు మహిళా అభివృద్ధి నుంచి మహిళల నేతృత్వంలో అభివృద్ధి దిశగా పరివర్తన చెందుతోందని మోదీ నొక్కి చెప్పారు.



ఇందుకు అనుగుణంగా, భారతీయ మహిళల సామర్ధ్యాన్ని గుర్తించేందుకు, వారిని సాధికారం చేసి, దేశవృద్ధి కథనానికి దోహదం చేసేందుకు వేదికను అందించేందుకు బహుళ రంగ పథకాలను ప్రభుత్వం అమలు చేసింది.

వంట చేసేందుకు ఇబ్బంది కలిగించే కట్టెలు, ఇతర ఇంధనాలను ఉపయోగించడం గ్రామీణ మహిళలకు ఊరట కలిగించేందుకు అమలు చేసిన మరొక ప్రతిష్ఠాత్మక పథకమైన ప్రధానమంత్రి ఉజ్వల యోజన మరొక మైలురాయి. మార్చి 1వ తేదీ నాటికి దేశంలో 9.59 కోట్ల ఉజ్వల లబ్ధిదారులున్నారు. రానున్న మూడేళ్లలో విడుదల చేసేందుకు మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో 75 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లను ఆమోదించింది. 'స్వచ్ఛంగా వండటం ద్వారా మహిళల జీవితం సులభతరం' వారిని 'చాకిరీ నుంచి ఆరోగ్యపరమైన సంక్షోభాల నుంచి విముక్తం చేయడం' అన్నవి ఈ పథకానికి సంబంధించి మోదీ ప్రభుత్వ ట్యాగ్‌లైన్‌లు.

2017లో మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పిఎంఎంవివై)ను గర్భిణులకు, పాలిచ్చేతల్లుల పౌష్టికాహార అవసరాలను తీర్చేందుకు, ఈ ప్రక్రియలో వారు నష్టపోయిన వేతనానికి పాక్షికంగా నష్టపరిహారాలన్ని చెల్లించేందుకు ప్రారంభించింది.

ఆడపిల్లల విద్యను సులభతరం చేసేందుకు బేటీ బచావో బేటీ పఢావోలో భాగంగా ప్రారంభించిన సుకన్య సమృద్ధి యోజన మూడు కోట్లమందికి పైగా ఆకాంక్షిత యువతులకు అందుబాటులోకి వచ్చింది.

మహిళలను ఆర్థికంగా సమ్మిళితం చేయడం అన్నది కీలకాంశంగా పరిగణించారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఇందులో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 18 కోట్లమంది మహిళలు మొదటిసారిగా అధికారిక బ్యాంకింగ్ సహా వివిధ ఆర్థిక సేవలను పొందుతున్నారు. ఆగస్టు 9, 2023 నాటికి మొత్తం జన్‌ధన్ ఖాతాల సంఖ్య 50 కోట్లు దాటింది. ఈ ఖాతాల్లో 56శాతం ఖాతాలు మహిళలకు చెందినవి కాగా, 67శాతం ఖాతాలు గ్రామీణ/ సెమీ అర్బన్ ప్రాంతాల్లో తెరవడం జరిగింది.

**మహిళా సాధికారత**



**- 11 కోట్లు + మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. స్వచ్ఛభారత్ గ్రామీణ్ మిషన్ పథకం కింద 2.23 లక్షల కమ్యూనిటీ పారిశుధ్య ప్రాంగణాలు నిర్మించారు.**

**- వంటింటిని పొగ రహితం చేయడానికి 9.6 కోట్ల ఎల్‌పీజీ కనెక్షన్లు ఇచ్చారు. ఇదే ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం.**



భారత ప్రభుత్వ చొరవ అయిన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద, నైపుణ్యాల గుర్తింపు, ప్రామాణీకరణ కోసం 2016 నుంచి 2020 మధ్య శిక్షణ పొందిన 73 లక్షల అభ్యర్థులలో 40 శాతం మంది మహిళలు.

మెటర్నిటీ బెనిఫిట్ (సవరణ) బిల్లు, 2017 కింద గరిష్ఠ ప్రసూతి సెలవుల వ్యవధిని గతంలోని 12 వారాల నుంచి 26 వారాలకు పెంచారు, ఇది వేతన సెలవు. అదనంగా, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్, 2020 కింద అన్ని రకాల పనులను ఆవరించే అన్ని సంస్థల్లో మహిళలకు ఉపాధి కల్పించాలని భావిస్తున్నారు.

ఇక జలజీవన్ మిషన్ కింద 13 కోట్ల కుళాయి కనెక్షన్లను అందించి, ప్రత్యక్షంగా మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపడేలా ప్రభావితం చేసింది.

స్టాండ్ అప్ ఇండియా పథకం మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాలను, మద్దతును అందించడంతో పాటుగా వ్యాపారాలను స్థాపించి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు వారిని ప్రోత్సహిస్తుంది.

ప్రధాన్ మంత్రి ముద్రా యోజన మహిళా సూక్ష్మ వ్యాపారవేత్తలకు రుణాలను సులభంగా అందుబాటులోకి వచ్చేలా చేయడం ద్వారా వారు తమ వ్యాపారాలను ప్రారంభించేందుకు, అభివృద్ధి చేసేందుకు వీలు కల్పిస్తుంది.

వివిధ ప్రభుత్వ పథకాలు, చొరవల గురించి సమాచారాన్ని, మద్దతును మహిళలకు అందించేందుకు ఒకే చోట అన్నీ లభ్యమయ్యేలా ప్రారంభించిన కేంద్రాలు ప్రధానమంత్రి మహిళా శక్తి కేంద్రాలు.

ఏ విపత్తులోనైనా కుటుంబ సంరక్షకులుగా బాధ్యత వహించే మహిళలు ఎక్కువగా బాధపడతారు. కొవిడ్ మహమ్మారి సమయంలో కూడా ఇదే జరిగింది. ఈ మహమ్మారి వారి పని స్థాయిని కూడా తీవ్రంగా ప్రభావితం చేసింది. గణాంకాల ప్రకారం – ఉద్యోగం కోల్పోయిన 7 శాతం పురుషులతో పోలిస్తే 47శాతం మంది మహిళలు తమ ఉపాధిని శాశ్వతంగా కోల్పోయి, 2020 చివరినాటికి కార్మికశక్తిలోకి తిరిగి రాలేదు.

లింగపరంగా మహమ్మారి చూపిన ప్రభావాన్ని తగ్గించేందుకు, ప్రధానమంత్రి జనధన యోజన ఖాతాలను కలిగి ఉన్న మహిళల కోసం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ యోజన కింద మోదీ ప్రభుత్వం అతిపెద్ద నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 19, 2020 నాటికే, లాక్‌డౌన్ సమయంలో రూ. 36,659 కోట్లకు పైగా ధనాన్ని 16.01 కోట్ల మంది లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్‌ను ఉపయోగించడం ద్వారా బదిలీ చేయడం జరిగింది.

కొవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రజలకు సహాయం చేయడంలో భారతదేశపు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రోగ్రామ్ పోషించిన పాత్రను ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్ ప్రశంసించారు. "డిజిటల్ నగదు బదిలీల సహాయంతో, భారతదేశం 85 శాతం గ్రామీణ కుటుంబాలకు, 69 శాతం పట్టణ కుటుంబాలకు ఆహారం లేదా నగదు సహాయాన్ని అందించగలిగింది' అని మాల్పాస్ చెప్పారు, విస్తృత రాయితీలకు బదులుగా భారత దేశంలా లక్షిత నగదు బదిలీని అనుసరించాలని ఇతర దేశాలను కోరింది.

కొవిడ్ మహమ్మారి సమయంలో దాదాపు 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించడానికి మోదీ ప్రభుత్వం 2020లో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనను కూడా ప్రారంభించింది. డిసెంబర్ 2028వరకు అంటే మరో ఐదేళ్లపాటు ఈ పథకాన్ని కొనసాగించాలని కేంద్రం నవంబర్ 2023లో, నిర్ణయించింది. కుటుంబ సంరక్షకులుగా, మహిళలు ఈ పథకం సహజ లబ్ధిదారులు.



ఏప్రిల్ 29న ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటక ఎన్నికల ప్రచారానికి వెళ్లినపుడు ఈ అపురూప ఘట్టం చోటు చేసుకుంది. మోదీ నమస్కరిస్తున్న ఆ మహిళ మోహిని గౌడ. అంకోలా బస్టాండ్‌లో పళ్లు అమ్ముతూ జీవిస్తుంది. ఆమెకు ఉన్న పర్యావరణ పరిరక్షణ స్పృహ అద్భుతం. తాను అమ్మిన పండ్లను ఆకులలోనే చుట్టి ఇస్తుంది. ఆ ఆకులను ఎవరైనా ఆ బస్టాండ్‌లో ఎక్కడ పడేసినా తానే తీసి చెత్తబుట్టలో వేస్తుంది. పరిశుభ్రత పట్ల ఆమెకు ఉన్న శ్రద్ధ ప్రధానిని ఆకట్టుకుంది. అందుకే కర్ణాటక పర్యటనకు వచ్చినప్పుడు ఆమెను కలుసుకున్నారు.

మహిళలపై ప్రధానంగా దృష్టి సారించిన మరొక ప్రతిష్ఠాత్మక పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన.'లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి, నారీ శక్తిని గౌరవించే ప్రయత్నంలో, ప్రధాని మోదీ ప్రభుత్వం మహిళలకు సాధికారత, సంతృప్తికరమైన జీవితాలను అందించడానికి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపట్టింది" అంటూ నరేంద్రమోదీ. ఇన్ అన్న వెబ్‌సైట్ ఈ పథకాన్ని పరిచయం చేస్తుంది.

పిఎంఎవై (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) ముఖ్య లక్షణాలలో ఒకటి మహిళలకు ఇళ్ల ఉమ్మడి యాజమాన్యాన్ని కల్పించడం. ఈ యోజన కింద 4 కోట్లకు పైగా గృహాలు మంజూరు చేయగా, ఇందులో 70శాతం మహిళా లబ్ధిదారుల స్వంతం, వీరిని ప్రధానమంత్రి 'లఖ్‌పతి దీదీ'లుగా అభివర్ణిస్తుంటారు.

ఏళ్ల తరబడి అటకెక్కించి, రాజకీయంగా తమ వైఖరిని ప్రదర్శించేందుకు ఒక పరికరంగా ఉపయోగించుకున్న మహిళా రిజర్వేషన్ బిల్లును గత ఏడాది పార్లమెంటు సమావేశాలలో మోదీ ప్రభుత్వం 2.0 ఆమోదింపచేసింది. రెండు సభలు ఈ బిల్లును ఆమోదించాయి.

మోదీ ప్రభుత్వం చేపట్టిన ఈ మహిళా సంక్షేమ చర్యల జాబితా ఏ విధంగానూ సమగ్రమైనది కాదు. భారతీయ మహిళలకు సానుకూల పాలన అందించిన అనేక ఇతర చట్టాలు, విధానాలు కూడా ఉన్నాయి. ప్రధాని మోదీ, ఇతర ఎన్డీయే నాయకుల సభల్లో కూడా భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనడం గమనించినప్పుడు వారి మనస్సుపై ఆ పథకాల ప్రభావాన్ని అంచనా వేయవచ్చు.

నరేంద్ర మోదీ పాలనా విధానంలో మహిళా సాధికారత, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఇది ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా అమలు చేశారు. 2002లో సిఎంగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలలకే, ఆయన ప్రభుత్వం 'నారీ గౌరవ్ నీతి'ని రూపొందించింది (ఇది రాష్ట్రంలో ఇప్పటి వరకు కొనసాగుతోంది.). లింగ సమానత్వాన్ని ప్రోత్స హించడానికి, మహిళా సంక్షేమ ప్రాధాన్యాన్ని ప్రభుత్వ శాఖలకు తెలియజేయడానికి ఒక సమగ్ర విధానాన్ని రూపొందించింది.

గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలే ఇందుకు నిదర్శనం. అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం పథకాలు, వాగ్దానాలతో మహిళా ఓటర్లను తనవైపు తిప్పుకోవడానికి తన వంతు ప్రయత్నం చేసింది, అయితే రాష్ట్రంలోని పురుషుల కంటే మహిళా ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైన 88 స్థానాలలో 50 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం 30, ఇతర స్వతంత్ర అభ్యర్థులు, చిన్న పార్టీలు ఎనిమిది స్థానాలు గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన అన్ని అసెంబ్లీ ఎన్నికలలో మహిళలను, ఓటర్లను ప్రలోభపెట్టడంపై ప్రస్తుతం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా దృష్టి సారించాయి. అంతిమంగా, రాజకీయ స్పెక్ట్రం వ్యాప్తంగా మహిళల ప్రాముఖ్యత ఏమిటో నాయకు లకు అర్థమైంది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో స్త్రీ ఓట్లే కీలకం కాగలవనడం అతిశయోక్తి ఎంత మాత్రం కాదు.

**'ఆర్గనైజర్' నుంచి**



అలనాటి వాజపేయి

## సభలో వాజపేయి (1957)

రెండో లోక్‌సభ ఎన్నికల (1957) నాటికి నియోజకవర్గాల సంఖ్య అయిదు పెరిగి 494కు చేరింది. కాంగ్రెస్, సీపీఐ బలం పుంజుకుని వరుసగా 371, 27 స్థానాలు గెలుచుకున్నాయి. కాంగ్రెస్‌కు ఉత్తర ప్రదేశ్ అత్యధికంగా 70 స్థానాలు కట్టబెట్టింది. స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య 42కు చేరింది. నాటి జనసంఘ్ సభ్యుడు అటల్ బిహారీ వాజ్‌పేయి తొలిసారిగా అడుగుపెట్టారు. ఆయనను గొప్ప వక్తగా కొనియాడిన ప్రధాన మంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ 'ఏదో ఒక రోజు ప్రధాని అవుతారు' అన్న మాటలు 1990వ దశకంలో నిజమయ్యాయి. ఎన్నికల ప్రధానాధి కారిగా సుకుమార్ సేన్ మొదటి రెండు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. 1957 ఫిబ్రవరి 24 నుంచి జూన్ 9 దాకా మూడున్నర నెలల పాటు ఎన్నికల నిర్వహణ క్రతువు సాగింది.

పోలింగ్ బూత్‌లను ఆక్రమించే పెడ ధోరణి 1957 ఎన్నికల్లోనే తొలిసారిగా కనిపించింది!

## నెహ్రూకు మద్దతు 29% ఓటర్లు మాత్రమే (1962)




భారతదేశానికి తిరుగులేని నాయకుడిగా భావిస్తున్న నెహ్రూకు ఆయన నియోజకవర్గంలో ఉన్న ఓటర్లలో సుమారు 29 శాతం మాత్రమే అనుకూలత ప్రకటించారు. సుమారు 18 శాతం వ్యతిరేకత ప్రకటించారు. సగం మందికి పైగా తటస్థత వహించారు.

**ఓట్ల వివరాలిలా ఉన్నాయి.**

మొత్తం ఓట్లు 4,99,292, పోల్ కానివి 2,07,969.

నెహ్రూ 1,18,931, లోహియా 54,360, రామ్‌నారాయణ్ 9,118, ఇందుదేవ్ 6,893, హరికిషన్ రాయ్ 3,394, మురిగి పోయినవి 8,829.

**(2.3.1962, జాగృతి)**







## భారత మాత నుదిటి సింధూరం బీజేపీ

యావత్ భారత జాతిని జాతి సంస్కృతిని, సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని సమర్థ వంతంగా నిర్వహిస్తున్న స్వచ్ఛమైన రాజకీయ పోరాట యోధుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు విశ్రామమెరుగక శ్రమించే మచ్చ లేని ఏ కైక ప్రజా నాయకుడు మన ప్రధాని మోడీ. భారత ప్రజలందరినీ తన కుటుంబం గా భావించే నరేంద్ర మోడీ మన ప్రధాని కావడం మన సుకృతం. మోడీకి అండగా హైదరాబాదు పార్లమెంటు నుండి బీజేపీ అభ్యర్థిగా మాధవీలత ను గెలిపించడం మన కర్తవ్యం. అదే మనకు సుఖజీవన మార్గం.



ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ హైదరాబాద్ కే సాథ్
గిగ్ వర్కర్లు, ఇండ్లలో పని చేసే కార్మికులు, అడ్డా కూలీలతో సహా కార్మికులకు ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు ద్వారా సామాజిక భద్రత కల్పిస్తాం.
పేపర్ లీక్ చట్టాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తాం.
అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం.
ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేస్తాం.
ఉద్యోగులైన మహిళలకు హాస్టళ్లు, శిశు సరక్షణ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తాం.
మాధవీ లత
హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థి
కమలం గుర్తుకే ఓటేద్దాం !
భాగ్యనగర ప్రజల భాగ్యాన్ని మారుద్దాం !!
పోలింగ్ తేది
13-05-2024




'పృథ్వీ ప్రతిసృష్టి' సంతాన సాఫల్య కేంద్రం ఆధ్వర్యంలో ఎవరయినా 'అండం' డొనేట్ చేస్తే, కొడుకు వీర్యకణంతో ఐ.వి.ఎఫ్ పద్ధతిలో బైట ల్యాబ్‌లోనే ఫలదీకరణ చెందిన పిండం, అది కూడా మగ సంతానమైతే, కుంతల కనేటట్టు చేయాలన్న ఆలోచన. అందుకే కుంతల అత్తగారు అక్కడికి రాగానే డాక్టర్ వరదకు చెప్పింది.

"డాక్టర్ గారూ! మాకు మనవడే కావాలి. వాడు మా ఇంటివాడై ఉండాలి. మా వారసుడే కావాలి. అంటే, మా అబ్బాయి జీన్స్‌తో జన్మించాలి. మాకు అమ్మాయిలవసరం లేదు. మూడు తరాలల్లో మా వాడు ఒక్కడే మగ సంతానం. ఇంతటితో మా వంశం ఆగిపోకూడదు.

"ఒకవేళ మేము వేచిచూద్దామన్నా అబ్బాయి పుడతాడన్న నమ్మకం లేదు. కాబట్టి, మా నిర్ణయాన్ని మాత్రమే అమలు చేయండి. డబ్బుకేమీ ఇబ్బంది లేదు. ఆ సంపదని అనుభవించే తరం రావాలన్నదే మా ఆలోచన. అర్థం చేసుకుంటారు కదూ!" ఎంతో నమ్రతతోనే, ఎలాంటి దర్పం కనిపించకుండా చెప్పింది.


అయితే, ఆ గొంతులో, ఆ చెప్పటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మాయిలకు మా ఇంట స్థానం లేదన్న శాసనమే ఉంది. యోగ'మాయ'లా బలవంతంగా కడుపున పడ్డా, బతకనిచ్చేది లేదని చెప్పకనే చెప్పింది.

డాక్టర్ వరద అంతా విన్నది.

ఆపై, "విజ్ఞానం ఎంతో పెరిగి, గొడ్రాళ్లుగా మిగిలిన ఆడవాళ్లకీ, సంతానానికి అనర్హులయిన పురుషులకి కూడ సంతానాన్ని కలిగించాం" అన్నదామె.

ఇంకా ఇలా అన్నది, "అంతవరకూ మా ప్రయత్నంలో విజయం సాధించాం. కానీ, ప్రత్యేకించి ఆడపిల్ల కావాలి, మగపిల్లవాడు కావాలి అంటే మాత్రం అసలుకే సాధ్యం కాకపోవచ్చు. అదే కావాలి అంటే, ఆ వైపుగా ప్రయోగాలు జరగాలి. అందుకు సంబంధించి మీకు కొన్ని విషయాలు తెలియాలి.

"ప్రతివ్యక్తిలో జననానికి అవసరమైన ఎక్స్, వై క్రోమోజోములుంటాయి. స్త్రీలోని ఎక్స్ క్రోమోజోము, మగవారిలోని 'వై' క్రోమోజోము కలిస్తే అబ్బాయి.



ఎక్స్, ఎక్స్ కలిస్తే ఆడపిల్ల. అలాంటిది అంత నిర్ధారణగా అబ్బాయే పుట్టేలా చెయ్యటానికి వీలు పడదేమో...!" అంది, కంప్యూటర్‌లో గూగుల్‌కు, లాగినవుతూ...

"అందుకే మీ దగ్గరికొచ్చాం. మాకు మనవడే కావాలి! అందుకు ఎన్నిసార్లయినా గర్భస్రావం చేయించటానికి వెనుకాడం..." నిష్కర్షగా చెప్పింది ఛాయాదేవి.

కుంతల భయంతో భీతహరిణిలా చూసింది. గర్భం మూడు నెల్లదే కావచ్చు. కానీ, ఆ నొప్పి, రక్తస్రావం, ముఖ్యంగా, అప్పుడప్పుడే ప్రాణం పోసుకుని, చిన్న చిన్న కదలికలతో తన ఉనికిని తెలియజేస్తున్న చిన్నప్రాణాన్ని కర్కశంగా చిదిమి వేయటం... ఆ ఊహ తట్టుకోలేకపోయింది.

అందుకే ఆలోచనగా తలెత్తి చూస్తూ, "డాక్టర్ గారూ! నాకు అబ్బాయిని కనే శక్తి లేదేమో! కనీసం ఈ రూపకంగానయినా మరో డోనర్ 'అండం'తో ఎక్స్, వై క్రోమోజోములతో కలిపి అబ్బాయి పిండాన్ని మాత్రమే నాలో ప్రవేశపెట్టండి. తల్లిగా మళ్లీ మళ్లీ ఆ పసిప్రాణాల్ని తియ్యలేను!" గట్టిగా ఏడ్చేసింది అమ్మాయి. డాక్టర్ వరదకు జాలేసింది.

భార్యంటే ఎంతో ఇష్టమున్న కల్యాణ్ బేలగా ఏడుస్తున్న భార్యను చూశాడు. "పోనిలేమ్మా! ఎవరయితేనేం? నీవూ, అక్కలూ అంతా ఆడవాళ్లేగా!" అని మాత్రం అనలేదు. ఆ ఆక్రందన అంతా విని ఊరుకున్నాడు.

'ట్రింగ్' మంటూ డాక్టర్ వరద సెల్‌కు 'మెసేజ్' వచ్చింది.

'నలుగురం, అమ్మాయిల హాస్టల్ నుంచి! కలుసుకోవటానికొచ్చాం' అన్నదే దాని సారాంశం.

వరద లేస్తూ, "మీరు ఒక్క గంట వెయిటింగ్ రూమ్‌లో రిలాక్సవండి. నేను మరొకర్ని కలవాలి. మీకన్ని విషయాలు అప్పుడే చెప్తాను" అంది, స్టెత్ వేసుకుని.

జవాబుకోసం ఎదురు చూడకుండానే కదిలిపోయింది.

* * *

అమెరికాలోని 'నాసా' అంతరిక్ష కేంద్రంలో డాక్టర్ వ్యాస్ కంప్యూటర్‌కు లాగినయి, ప్రొటీన్ పౌడర్ కలుపుకుని తాగుతూ, తాము తయారుచేసి 'కుజగ్రహం' పైకి పంపిన పి. యస్. ఎల్.వి. సి. 25 నౌక గురించిన సమాచారం చూస్తున్నాడు. చంద్రయాన్ నౌక తన సముదాయాన్ని మోసుకుని, ఒక్కో సంకెలగా రాకెట్స్‌ను విడుదల చేస్తూ భూగ్రహానికి అంతరంగీకుడైన చందమామలోనిదే నెలవంక అంచులు తాకి ప్రయాణిస్తూ, చంద్రలోకం చేరుకుంది.

అప్పటి నుండి సరిగ్గా ఆరునెలల తరువాత కుజగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంది. మరో నాల్గు రోజుల్లో కుజగ్రహం పైన దిగుతుంది. అక్కడి వాతావరణం జీవరాశికి అనుకూలంగా ఉందా? నీటి పొరలున్నాయా? ఆక్సిజన్ శాతం లాంటి విషయాల్లో పరిశోధన కోసమే దానిని అక్కడికి పంపించారు.

చంద్రయాన్ పేరున్న ఆ శాటిలైట్ ఇప్పుడు కుజగ్రహం మీద ల్యాండయింది. అక్కడి నుంచి అనుకూల, ప్రతికూల సమాచారం; చిత్రాలు పంపుతుంది.

ఆ చోదకనౌక విజయం వెనుక ఉన్న మొదటి వ్యక్తి డాక్టర్ వ్యాస్.

దానికి అమెరికా అధ్యక్షుడు అభినందిస్తూ.. ఆ నౌక ప్రయోగానికి మూలకారకుడైన వ్యాస్‌ను 'భారతమాత' కన్న ముద్దుబిడ్డగా అభివర్ణించాడు. 'మిస్టర్ వ్యాస్! నీలాంటి శాస్త్రజ్ఞుడిని కన్న నీ దేశం ధన్యమయింది. ఐతే, ఒకే ఒక విషయం. అదేమిటంటే-నీ తదనంతరం, నీ పరిశీలనాత్మక దృక్పథంతో శాస్త్రీయ ఫలాల్ని మరొకతరానికి అందించే అవకాశం లేకపోవడం!' అంటూ హర్షాన్నీ, విచారాన్నీ ఏకకాలంలో ప్రకటించాడు.

దానికి వ్యాస్ నవ్వేశాడు.


అతడు వదలకుండా, "మీ దేశంలో ముఖ్యమయింది, గృహస్థ జీవనాన్ని ఆశించి చేసుకునే వివాహం. ఇటు ధర్మబద్ధంగా జీవిస్తూ వంశాభివృద్ధి చేయటానికి 'పెళ్లి' అనే నిబంధన పూర్వకమైన స్వేచ్ఛ, అటు సోషల్ కష్టమ్స్ అక్కడ ఉన్నాయి. మీ భారతీయులు చాలా తెలివైనవాళ్లు. ప్రపంచంలో ఏ మూలన ఉన్నా నేటికీ ఉనికిని నిలుపుకున్నారు. అందుకు మరోసారి అభినందిస్తున్నాను. కానీ, మీరు మీ తెలివైన జీన్స్ మరో తరంలోకి వెళ్లకుండా దీక్షగా బ్రహ్మచర్యం అవలంభిస్తున్నారు. అది మీ భారతదేశానికి



సంబరాజు లీల (లట్టుపల్లి)

నష్టమే కదా!" అడిగాడు.

"నేను పెళ్లి అనే సంప్రదాయ వలయంలో చిక్కుకుంటే ఇవాళింత గొప్ప పరిశోధనల్ని చేయలేక పోయేవాడినేమో! భారత్ నా దేశమని ఎంత గర్విస్తానో, అక్కడి సంప్రదాయాలకు, ఆచారాలకు అంతగా కట్టుబడి ఉంటాను. కారణం, భారత దేశంలో వ్యక్తికి సమాజం పట్ల ఎంత బాధ్యత ఉంటుందో, కుటుంబం పట్ల కూడా అంతే బాధ్యత ఉంటుంది. అఫ్‌కోర్స్! ఇది పూర్వకాలంలో! కానీ



**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**

నేను ప్రాచీనతనీ ఆధునికతనీ కలుపుతున్న వారధిపై నిలిచిన వాడిని.

"అందుకే, రెండింటికి న్యాయం చేయలేనని ఇలా వంటరిగా ఉండిపోయాను. అఫ్‌కోర్స్! నేను చేసే పరిశోధనల కోసం దేశాలు, ప్రపంచమే నా చుట్టు నిలిచి ఉందనుకోండి.

"కానీ, నేను నా కోసం ఓ చిన్ని సంసారాన్ని సృష్టించుకుంటే, దానికి న్యాయం చేయాలిగా! ఇలాంటి సందర్భాల్లో అమెరికన్ ప్రెసిడెంట్‌గా మీరయితే ఏం చేస్తారు?" వినయంగానే ప్రశ్నించాడు వ్యాస్.

"మీలాంటి మేధావుల జీన్స్‌తో మరి కొంతమంది తెలివైనవాళ్లని మా దేశం కోసం సృష్టించుకునే వాళ్లం!" చెప్పాడు.

అంత పెద్ద పేరున్న రాకెట్లతో అవలీలగా ప్రపంచాన్ని చుట్టి రాగలిగిన ఆ మేధావి వ్యాస్ ఆశ్చర్య పోతూ ప్రశ్నించాడు, "ఎలా..?"

ఆ వెంటనే అర్థమయినట్లుగా చెప్పబోతుంటే, అమెరికన్ ప్రెసిడెంట్ అందుకుని, "క్లోనింగ్ లాంటి ప్రయోగాలున్నాయి. అవి విజయవంతమయినవే గదా?" చెప్పాడు.

ఎందుకో ఈసారి వ్యాస్ నోరు విప్పలేదు.

కానీ, ఓ పెద్ద దేశానికి మొదటి పౌరుడైనప్పటికీ అతడు మాత్రం ఆగలేదు. పక్కనే ఉన్న కార్యదర్శి వైపు చూశాడు. అతడు అన్నాడు.

"పోనీ, మీ సెమన్ డొనేట్ చెయ్యండి! ప్రపంచ పౌరులుగా, ప్రతి దేశం, తమ దేశంలో మీలాంటి శాస్త్రజ్ఞులు జన్మించేలా, మీసెల్స్‌ను వాడుకుంటుంది.

"నేడు టెస్టుట్యూబ్ బేబీలు పుట్టడం సర్వసాధారణ మయింది. మీరంగీకరిస్తే, మీ శుక్రకణాలతో మా అమెరికా తల్లికి, మరో గొప్ప వారసుణ్ణి ప్రసాదించేలా చేసుకుంటాం. అయితే, దానిపై 'పేటెంట్' హక్కులు మాత్రం మావే! కావాలంటే భారత ప్రభుత్వానికి మా ప్రభుత్వం నుంచి మెడికల్ కౌన్సిల్ నుంచి రాయల్టీ ఇప్పిస్తాం!" అన్నాడతడు.

మెడికల్ కౌన్సిల్ ద్వారా అమెరికా అధ్యక్షుడు చేసిన ఈ ప్రతిపాదనకి భారత ప్రభుత్వం కూడా స్పందించింది. మొదటిసారిగా భారత సంప్రదాయాలను కాదని, వ్యక్తిగా అతనికి అభ్యంతరం లేకుంటే భారత ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెలియజేసింది. అయితే, వ్యాస్ ద్వారా కలిగే ప్రథమ సంతానం– భారత పౌరుడు కావాలని షరతు విధించింది.



వ్యాస్ ఒక్కసారిగా ఆ దేశపు ఆంతర్యాన్ని గ్రహించినట్లు చూశాడు.

ఆ క్షణంలో అతడికి విచారంగా అనిపించింది.

ఎన్ని వేల సంవత్సరాలు, దండయాత్రల ఫలితమనుభవించిన భారత్‌లో ఎలాంటి అవకాశాలు లేని భూమిలో, ఓ చిన్న పేద కుటుంబంలో జన్మించిన ఈ యువకుడు, శాస్త్రజ్ఞుడై ఓ గొప్ప పరిశోధనా కేంద్రంలో ఉన్నత స్థానానికి ఎదిగి, కీలక పదవిని నిర్వహిస్తున్న ఈ యువకుడు భారత్‌తో పాటు, ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అవార్డులు పొందిన యువకుడు, తన తెలివిని, మేధస్సును మరో తరానికి అందించకుండా, ఆ జ్ఞానధారకు అక్కడితో ముగింపు ఇస్తున్నాడని ఆ దేశాధ్యక్షుడు చెబుతున్నాడు.

అందుకే సరోగేట్ మదర్ అతన్ని సరోగెట్ ఫాదర్‌లా ఉపయోగపడమని ప్రోత్సహిస్తున్నది. అది నిజమే! అలాంటి ఉన్నతాదర్శాలతో, గౌరవ పురస్కారాలతో, ప్రపంచంలోనే అత్యున్నతమైన వ్యక్తిగా, ప్రభుత్వ ప్రోత్సాహకాలందుకున్న వ్యక్తి, ఖగోళ శాస్త్రవేత్తగా నిలిచి, భారతదేశానికి వన్నెతెచ్చిన వ్యక్తి, రెండోతరం లేకుండా ఉండటం ప్రపంచ ప్రభుత్వాలకే నచ్చలేదు.

మెడికల్ కౌన్సిల్ ద్వారా అమెరికా అధ్యక్షుడు చేసిన ఈ ప్రతిపాదనకి భారత ప్రభుత్వం కూడా స్పందించింది. మొదటిసారిగా భారత సంప్రదాయాలను కాదని, వ్యక్తిగా అతనికి అభ్యంతరం లేకుంటే భారత ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెలియజేసింది. అయితే, వ్యాస్ ద్వారా కలిగే ప్రథమ సంతానం– భారత పౌరుడు కావాలని షరతు విధించింది.

అందుకు అమెరికా ముందు అభ్యంతరం చెప్పింది. భారతదేశానికి ప్రపంచ ప్రభుత్వాలన్నీ మద్దతు పలకటంతో అమెరికా తన అంగీకారాన్ని తెలియజేయక తప్పలేదు.

అందుకు సంబంధించిన ఒప్పందాల్ని, 'ఐక్యరాజ్యసమితి' నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ (WTO) రూపొందించింది.

* * *

హాస్టల్ నుంచి వచ్చిన నలుగురమ్మాయిలకి కాఫీ బిస్కట్లు ఆఫర్ చేసి, "తీసుకోండి" చిరునవ్వుతో చెప్పింది.


ఆ చిరునవ్వే ఆమె ఆయుధం. ఆమె చేతుల నైపుణ్యం ఆమెకు కస్టమర్స్‌ని వెతికి పెడితే, క్రొత్త పోకడలతో, సైన్సు విజ్ఞానఫలాల్ని అందుకుంటూ చొచ్చుకు పోయే విధానం ఆమెది.

అదే ఆమె వ్యాపారాన్ని పెంచింది.

ఆ వైద్యశాస్త్ర విధానాన్ని వ్యాపారమనే అనాలా? ఆమెను, కలవటానికి వచ్చేవారిని పేషెంట్స్ అని కాక కస్టమర్స్ అనాలా? అంతేనేమో! అది వైద్యసేవ కాదు. అవసరం ఉన్న వ్యక్తులతో, మానవ సంబంధాలతో చేస్తున్న వ్యాపారమే.

ఆ వ్యాపారం అత్యధికంగా లక్షల్లో ఫీజు పేరిట ఆదాయాన్నిస్తుంది. పృథ్వీ ప్రతిసృష్టి కేంద్రం మెటర్నటీ కూడా ఉండటంతో ఎవరికీ ప్రకృతి సహజమైన ప్రసవం జరగదు. వాళ్లకెక్కడ పురిటినొప్పు లొస్తాయోనన్న శంకతో, ముందే సిజేరియన్ తేదీ నిర్ణయించేస్తారు. ఆ తేదీల మేరకే శిశోదయాలు జరుగుతాయక్కడ.

(సశేషం)




ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
భారతీయ జనతాపార్టీ, జనసేన బలపరచిన
విజయవాడ లోకసభ నియోజకవర్గ
తెలుగుదేశం అభ్యర్థిగా
నన్ను (కేశినేని శివనాథ్ (చిన్ని))
అత్యధిక మెజారిటితో గెలిపించ ప్రార్థన.
సైకిల్ గుర్తుకే
ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
విజయవాడ లోకసభ నియోజకవర్గ
తెలుగుదేశం అభ్యర్థి
మీ
కేశినేని శివనాథ్ (చిన్న

ప్రపంచమంతా ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో భారతదేశం మాత్రమే ప్రగతి పథంలో పయనించడం, అసాధారణ రీతిలో పురోగమించడాన్ని ఆర్థికవేత్తలు, ప్రపంచ నాయకులు గమనిస్తున్నారు. 'కటిక దారిద్ర్యాన్ని' నిర్మూలించి దేశాన్ని 'వికసిత భారత్' దిశగా నడిపిస్తున్న ప్రధాని మోదీ ప్రభుత్వంపై అంతర్జాతీయ సంస్థలు ప్రశంసల వర్షం కురిపించేస్తున్నాయి. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల నుంచి చంద్రయాన్ వరకూ, జి-20 నుంచి రష్యా, యుఎస్‌లతో ఏక కాల మైత్రివరకు భారత్ సాధించిన విజయాల పట్ల దేశ ప్రజలు కూడా ఉప్పొంగిపోతున్నారు. మోదీ ఒక్కసారి చెప్తే వందసార్లు చెప్పినట్టే అని లబ్ధిదారులు భావిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. 'మోదీ కా గ్యారెంటీ' మీద దాదాపు యావద్దేశానికీ భరోసా వచ్చేసింది. ప్రస్తుతం భారత్ అతి భారీ పరివర్తనకు లోనవుతున్నది. దీని పూర్తి ఫలితాన్ని చూసేందుకు మరొక దశాబ్దం పట్టవచ్చన్నది నిపుణుల భావన. సమాజంలోని ప్రతి వర్గాన్నీ కలుపుకుపోతూ, వారిని కూడా ఆర్థిక వ్యవస్థలో భాగం చేస్తూ, సంప్రదాయ వృత్తులను ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తూ, వారికి చేయూతనిస్తూ ప్రధాని మోదీ వేస్తున్న ప్రతి అడుగూ భారత దేశానికి పునర్వైభవాన్ని తీసుకువచ్చేందుకేనన్నది నిర్వివాదం.



# ఆర్థికరంగంలో అ

ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఐదవదిగా ఉన్న భారతదేశం మరొక రెండేళ్లలో మూడవ స్థానానికి చేరుకోనుందని నిపుణులు అంటున్నారు. భారతదేశం ఆర్థిక సరళీకృత విధానాలకు ద్వారాలు తెరిచిన అనంతరం విదేశీ పెట్టుబడులు మన దేశంలోకి వచ్చినా, వాటి ఫలాలు ప్రజలకు సమానంగా అందలేదు. ముఖ్యంగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, దాదాపు దశాబ్ద కాలంపాటు ప్రధానిగా ఒక ఆర్థికవేత్త ఉన్న కాలంలో జరిగిన అవినీతి అనూహ్యమైంది. దాదాపుగా అదే సమయంలో, అంటే 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి అయిన నరేంద్ర మోదీ 2014 నాటికి ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 26 బిలియన్ల డాలర్ల నుంచి 260 బిలియన్ డాలర్లకు తీసుకు వెళ్లారు. ఇక ఆయన ప్రధాని అయ్యే నాటికి సుమారు రెండు ట్రిలియన్ డాలర్లుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు రెండింతలు అయింది. సమాజంలోని అట్టడుగు వ్యక్తి నుంచి అత్యున్నత స్థాయి వ్యాపారవేత్తల వరకు తగిన విధానాలను రూపొందిస్తూ అందిరికీ లబ్ధి చేకూరుస్తున్న ఆయన ఆర్థిక ప్రణాళికను 'మోదీనామిక్స్'గా అభివర్ణిస్తున్నారు.

### ఇంతకీ, ఏమిటీ మోదీనామిక్స్?

అంతర్జాతీయ విలువలను అనుసరిస్తూనే, అందులో భారతీయ విలువలను రంగరించి మానవ కేంద్రిత అభివృద్ధిని ప్రధానం చేసి రూపొందించిన విస్తృతమైన యవనికనే క్లుప్తంగా మోదీనామిక్స్ అని అభివర్ణించవచ్చు. పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలలా లాభార్జన ప్రధానం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలూ సమానంగా వృద్ధి చెందేందుకు రూపొందించిన ప్రణాళిక. దేశం స్వాతంత్ర్యాన్ని ఆర్జించిన నూరవ సంవత్సరం, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించాలన్న సంకల్పంతో ప్రధాని తన వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఆ దిశగా రానున్న దాదాపు రెండున్నర దశాబ్దాలలో జరుగనున్న కృషిని 'అమృత్ కాలాన్ని' అభివర్ణిస్తూ, ఆ లక్ష్యంతో ప్రధాని తన ప్రణాళికలను అమలు చేస్తున్నారు. భారతీయ పౌరుల జీవన నాణ్యతను మెరుగు పరచి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య గల అభివృద్ధి అంతరాలను పూరించడమే దీని లక్ష్యం. ప్రజాజీవితంలో ప్రభుత్వ జోక్యాన్ని కనీసం చేస్తూనే నూతన సాంకేతికతలకు మోదీ ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది. భారతదేశానికి అంతర్గతంగా ఉన్న సామర్థ్యాలను ఉపయోగించుకోవడమే కాక అంతర్జాతీయ వేదికలపై ఉనికిని చాటుకుంటున్నామన్న ప్రధాని అన్న మాటలు జి20 నిర్వహణతో అర్థమవుతుంది. తాను ఏదైనా పనిని మొదలుపెట్టినప్పుడు దాని అంతిమ ఫలితం ఎలా ఉంటుందో తెలుసునని, కానీ తాను పని ప్రారంభించినప్పుడు దాని అంతిమ లక్ష్యాన్ని మొదటే ప్రకటించనని ప్రధాని మోదీ ఒక ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం.

### అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు

2010లో అస్థిరమైన ఆర్థిక వ్యవస్థగా పేరొందిన భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతోంది. అందుకే, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకులు కూడా దీనిని ప్రపంచ యవనికపై ప్రకాశిస్తున్న ధ్రువతారగా అభివర్ణిస్తున్నాయి. ఇటీవలే అంతర్జాతీయ విత్త సంస్థ (ఐఎంఎఫ్), ఎన్నికల సంవత్సరంలో కూడా ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ ఆర్థిక క్రమశిక్షణను

## 1967: నాలుగో లోక్‌సభ ఎన్నికలు, ప్రధానిగా ఇందిర



నాలుగో లోక్‌సభ ఎన్నికల (1967) నాటికి రాష్ట్రాల సంఖ్య 27కి పెరగడంతో లోక్‌సభ నియోజకవర్గాలూ 494 నుంచి 520కి చేరాయి. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 283 స్థానాలకు పరిమితమైంది. ఓట్ల శాతం 40 శాతానికి పడిపోయింది. స్వతంత్ర పార్టీ 44 సభ్యులతో అతి పెద్ద ప్రతిపక్షంగా అవతరించింది.స్వతంత్రులు, జనసంఘ్ చెరి 35 గెలిచారు. సీపీఐ ఆరు సీట్లు కోల్పోయి 23 స్థానాలకు పరిమితమైంది. దానిని నుంచి విడివడిన సీపీఎం 19 చోట్ల గెలిచింది. ఇందిరాగాంధీ లోక్‌సభకు ఎన్నికై ప్రధాని పదవి చేపట్టారు. కాగా ఇందిరాగాంధీ క్రమశిక్షణ ఉల్లంఘించారంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప ఆమెను పార్టీ నుంచి (నవంబర్ 12, 1969) బహిష్కరించారు. పార్టీ చీలిపోయింది.



# మృత కాలం

అనుసరిస్తోందంటూ ప్రశంసల వర్షం కురిపించింది. నిన్నటివరకూ అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న యుకె, జపాన్ వంటి దేశాలు అధికారికంగా తాము ఆర్థిక మాంద్యంలోకి వెళ్లినట్టు బహిరంగంగానే ప్రకటించాయి. అనూహ్యంగా భారత్ మాత్రం శరవేగంతో దూసుకుపోతున్నది. ఒకప్పటి దరిద్ర దామోదర దేశం కాదు భారత్ అన్న విషయాన్ని ప్రపంచం కూడా గుర్తించి, అంగీకరించక తప్పడం లేదు.

**అభివృద్ధి అజెండా ప్రకటన, అమలు**

‘అభివృద్ధి’ అన్న నినాదంతోనే 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ తన రాష్ట్రంలో విజయవంతమైన వృద్ధి నమూనాను ప్రజల ఎదుట ఆవిష్కరించిన క్రమంలో–యూపీఏ అవి నీతితో విసిగి ఉన్న ప్రజలు మోదీకి అవకాశమిచ్చారు. అంతే, అప్పటి నుంచీ అటు దేశం కానీ, ఇటు ప్రజలు కానీ వెనుతిరిగి చూసుకోవలసిన అవసరం రాలేదు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2014లో ఎర్రకోటపై నుంచి తొలి ఉపన్యాసం చేసిన మోదీ అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా కలుపుకుపోయేందుకు ‘ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన’ను ప్రకటించారు. దీని ద్వారా అప్పటి వరకూ బ్యాంకు ఖాతాలు లేని పేదలకు ఖాతాలను తెరిచి, డెబిట్ కార్డుతో పాటు లక్ష రూపాయిల బీమాను ఇస్తున్నారు. వీటితో పాటుగా, ఆ ఏడాది అక్టోబర్ 2నుంచి స్వచ్ఛ భారత్ చొరవ ప్రారంభం, ఏడాది లోపల అన్ని పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం, ప్రణాళికా సంఘం స్థానంలో నూతన వ్యవస్థ (నీతీ ఆయోగ్)తో పాటుగా భారతీ యులను సాధికారం చేసేందుకు డిజిటల్ మౌలిక సదుపాయాలు అత్యంత ప్రధానమైనవిగా ప్రధాని ఆ ఉపన్యాసంలో ప్రకటించారు. పదేళ్ల తర్వాత అవన్నీ సాకారం అయ్యాయన్నది మన కళ్ల ఎదుట ఉన్న వాస్తవం. యుపిఐ అమలు కావడానికి ఈ జన్‌ధన్ ఖాతాలే కారణం అంటూ ఐఎంఎఫ్ తన నివేదికలలో అంగీకరించింది. భారత్‌లో నిరక్షరాస్యులెక్కువంటూ టెక్కులు చూపిన అభివృద్ధి చెందిన దేశాలు నేడు అట్టడుగు స్థాయివారి నుంచి పైవరకు యుపిఐ సాంకేతికతను ఉపయోగించడం చూసి బిత్తరపోతున్నాయి. దీనిని తమ దేశంలో అమలు చేసేందుకు ముందుకు వస్తున్నాయి.

వీటితో పాటుగా, మారుతున్న ప్రపంచంలో యువతను భవిష్యత్ అవసరా లకు సంసిద్ధం చేసేలా నైపుణ్యాలను అందించేందుకు, మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ‘స్కిల్ ఇండియా’ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. దీనితో పాటుగా, భారత్‌లో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రపంచంలో నలుమూలల నుంచి ఉత్పత్తిదారులు వచ్చి భారత్‌లో పెట్టుబడులు పెట్టి, మేకిన్ ఇన్ ఇండియా (భారత్‌లో ఉత్పత్తి)ని ప్రారంభించాలని కోరారు. వారితో పాటుగా, మనం దిగుమతి చేసుకునే వస్తువులలో కొన్నింటినైనా వ్యవస్థాపక స్ఫూర్తితో భారత్‌లో ఉత్పత్తి చేయవలసిందిగా యువతను కోరడమే కాదు అందుకు తగిన ఏర్పాట్లను మోదీ ప్రభుత్వం తక్షణమే ప్రారంభించింది.

లైసెన్స్ రాజ్‌లా కాకుండా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపారం చేయడం సులభతరం) కోసం చట్టాలలో అనేక సవరణలను చేసింది. వ్యాపారం చేయాలనుకునేవారు ఏకగవాక్షం ద్వారానే అన్ని అనుమతులను పొందేలా అవకాశం కల్పించింది. ఉత్పత్తి చేయడంతో పాటుగా వాటి బట్వాడా ఖర్చును



తగ్గించేందుకు తగిన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టింది. నేడు, కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతున్న కారణంగా లాజిస్టిక్స్ మెరుగుపడ్డాయి. వీటి కారణంగా ప్రయాణ సమయం తగ్గడమే కాదు, ఇంధనం ఆదా కూడా అవుతున్నదంటే అతిశయోక్తి కాదు.

కొవిడ్ సమయాన్ని కూడా ఫలవంతంగా ఉపయోగించి, ‘ఆత్మనిర్భర’ భారత్ ఎలా ఉంటుందో అటు ప్రపంచానికి, ఇటు దేశ ప్రజలకు ప్రదర్శించారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాముఖ్యతను గుర్తించి దానికి పెద్ద పీటవేశారు. కొవిడ్ కాలంలో ఇతర దేశాలపై ఆధారపడకుండా, దేశీయంగా వాక్సిన్‌ను ఆవిష్కరించి, ఉత్పత్తి చేయడం నుంచి వాటిని పేద దేశాలకు ఉచితంగా ఇవ్వడం వరకూ ఆయన భారతీయ విలువలనే ప్రదర్శించారు. ఆ సమయంలోనే ‘ఆయుర్వేద’ వంటి దేశీయ వైద్యపద్ధతులపై ఉన్న వదంతులకు ముగింపు పలికి, వాటిలో ఉన్న మేలును ప్రపంచానికి పట్టి చూపి, ప్రత్యామ్నాయ వైద్య పద్ధతులపై ఆసక్తి పెంచారు.


ఇక రక్షణ రంగంలో ఆయుధాల తయారీ నుంచి వాటిని ఇతర దేశాలకు అమ్మడం వరకూ అన్నీ ఒక దశాబ్ద కాలంలో జరిగిపోవడం వెనుక ఉన్నది ప్రధాని ప్రోత్సాహం, ప్రోద్బలమేనన్నది నిస్సందేహం. అత్యంతాధునిక ఆయుధాలను తయారు చేసి, ప్రదర్శించడం ద్వారా భారత్ తన సామార్థ్యాలను


ఆరవ లోక్‌సభ ఎన్నికలు (1977) దేశ రాజకీయ చరిత్రలో కీలకమలుపు. కేంద్రంలో తొలిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. జనతా పార్టీ మిత్రపక్షాలతో కలిపి 330 స్థానాలు గెలుచుకుంది. మొరార్జీ దేశాయ్ ప్రధాని అయ్యారు. కాంగ్రెస్ 154 స్థానాలకు పరిమితమైంది.

ఇందిరా గాంధీ హత్య తర్వాత జరిగిన ఎన్నికల్లో (1985) కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకొని ఆమె తనయుడు రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యారు. తెలుగుదేశం పార్టీ 30 స్థానాలతో ప్రతిపక్షంగా అవతరించింది. బీజేపీ రెండు స్థానాలతో పార్లమెంట్‌కు బోణీ కొట్టింది.

బోఫోర్స్ అవినీతితో పాటు భోపాల్ గ్యాస్ లీకేజీ విషాదం లాంటి అంశాలుప్రతికూలంగా మారి తొమ్మిదో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలైంది. నేషనల్ ఫ్రంట్ తరపున విజయం సాధించి విశ్వనాథ ప్రతాప్ సింగ్ (1989) ప్రధానమంత్రి అయ్యారు.

పదవ లోక్‌సభ (1991) రెండవదశ పోలింగ్ నేపథ్యంలో రాజీవ్ హత్యకు గురికాగా, విజేత కాంగ్రెస్ తరపును తెలుగు తేజం పీవీ నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. నెహ్రూ–గాంధీయేతర కుటుంబాల తొలి ప్రధానిగా నిలిచారు. ‘కమలం’ 85 స్థానాలు గెలుచుకుంది.


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
- ఎక్స్‌ప్రెస్ వే నెట్‌వర్క్‌ను 15 వేల కిలోమీటర్లకు విస్తరిస్తాం.
- పీఎం గ్రామ్ సడక్ యోజన ద్వారా కుగ్రామాలను పట్టణాలతో అనుసంధానిస్తాం.
- స్వయం సహాయక బృందాలను సేవారంగంతో అనుసంధానం ద్వారా కొత్త ఆదాయ అవకాశాలను సృష్టిస్తాం.
కమలం గుర్తుకే
ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధికి
వినోద్ రావు, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ


- రాజ్యాంగంలోని ఆర్టికల్
44 ప్రకారం ఉమ్మడి పౌరస్మృతిని
అమలు చేస్తాం.
- వయో వృద్ధులకు ఆయుష్మాన్
భారత్ ద్వారా
ఉచిత వైద్యసేవలు
అందిస్తాం.
ఓటేద్దాం!
పాటుపడుదాం!!
బీజేపీ అభ్యర్థి

ప్రపంచానికి ప్రదర్శించేలా ప్రోత్సహించారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ అంత రిక్షంలో పరిశోధనలు, విజయాలు సాగుతున్నాయి. చంద్రయాన్ నుంచి ఆదిత్య ఎల్1 వరకు, అంతరిక్షంలో ఏకకాలంలో సుమారు 90కి పైగా ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం వరకూ అంతరిక్ష సంస్థల విజయాలను చూసి ప్రపంచ దేశాలు నిశ్చేష్టమవుతున్నాయి. దీనితోపాటుగా, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాలను వృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు సామాన్యులను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. పర్యావరణ అనుకూల విద్యుత్ వాహనాల అమ్మకాలు నేడు పెరుగు తున్నాయి. వీటన్నింటితో పాటుగా, అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే సాంకేతికతలను కొనుగోలు, ఉపయోగం కోసం అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక సహాయాన్ని అందించాలంటూ డిమాండ్ చేశారు.

## పదేళ్ల వికసిత భారత దృశ్యం

| అప్పుడు (కాంగ్రెస్ ఏలుబడిలో) | ఇప్పుడు (2014 నుంచి పదేళ్లు) |
| --- | --- |
| జాతీయ రహదారుల నిర్మాణం 91,000 కి.మీ. | జాతీయ రహదారుల నిర్మాణం 1,50,000 కి.మీ. |
| గ్రామీణ రోడ్లు 3 లక్షల కిలోమీటర్లు | గ్రామీణ రోడ్లు 8 లక్షల కిలోమీటర్లు |
| 5 నగరాలకు మెట్రోలు | 22 నగరాలకు మెట్రోలు |
| రైల్వే లైన్ల విద్యుదీకరణ 21,000 కిలోమీటర్లు | రైల్వే లైన్ల విద్యుదీకరణ 61,000 కిలోమీటర్లు |
| విమానాశ్రయాలు 74 | విమానాశ్రయాలు 149 |
| **ఈశాన్యంలో** | **ఈశాన్యంలో శీఘ్ర పురోగతి** |
| 9 విమానాశ్రయాలు | 17 విమానాశ్రయాలు |
| | 15,000 కి.మీ. + జాతీయ రహదారుల నిర్మాణం |

**(ఇది ట్రైలర్ మాత్రమే అంటున్నది బీజేపీ ప్రభుత్వం)**

### మార్పునకు పునాది వేసిన నిర్ణయాలు

దేశంలో పన్నుల వ్యవస్థను క్రమబద్ధీకరించి, పన్ను ఎగవేతలను నివారించేందుకు గుడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ)ని సాహసోపేతంగా అమలు చేసింది మోదీ ప్రభుత్వం. అంతకు ముందు ఉన్న యూపీఏ ప్రభుత్వం వ్యాపారుల ఆగ్రహానికి భయపడి దీనిని అమలు చేయలేదు. ఏకరూప పన్ను కావడంతో తమ రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలలో వ్యాపారం చేసుకునే అవకాశం లభించింది.

దీనితో పాటుగా, పెద్ద పెద్ద ప్రాజెక్టులు చేపట్టడానికి రుణాలు తీసుకుని, లాభాలను వ్యక్తిగతంగా మేస్తూ, నష్టాలను ప్రజలపై రుద్దుతున్న సంస్థలను ఆటలను కట్టించేందుకు 'ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ కోడ్ (ఐబిసి)'ని మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ బిల్లు తీసుకురాకముందు, ఒక కేసు పరిష్కారమయ్యేందుకు 3, 4 సంవత్సరాలు పట్టేదని, ఇది వచ్చిన తర్వాత 270రోజుల్లో పరిష్కారమై పోతోందని ప్రపంచబ్యాంకు సర్వే పేర్కొనడం గమనార్హం.

ఇక, నల్లధన నిర్మూలన కోసం ఉరుములేని పిడుగులా ప్రవేశపెట్టిన పథకం 'డీమానిటైజేషన్.' పన్ను ఎగవేతల కోసం నగదు రూపంలో డబ్బు ఖర్చు చేస్తూ విలాసాలు అనుభవిస్తున్న వారి అలవాట్లను అరికట్టేందుకు వచ్చిందే ఈ పెద్ద నోట్ల రద్దు. పన్ను ఎగువేతదారులు తమ ఇళ్లల్లో దాచుకున్న పెద్ద నోట్లన్నీ బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిని మార్చుకోవాలన్న నిబంధన కారణంగా చాలా వరకు



అక్రమ సంపాదన బ్యాంకులలో వచ్చి చేరింది. అక్కడి నుంచి ఇన్సూరెన్స్ కంపెనీలు, మ్యూచ్యువల్ ఫండ్స్ ద్వారా వచ్చి ఈక్విటీ మార్కెట్లలోకి ప్రవేశించి, అక్కడి విదేశీ పెట్టుబడులను సమతులం చేసింది. సహజవనరుల పారదర్శకంగా వేలం వేయడం, రహదారులు, రైల్వేలు, విద్యుత్ ప్రసారాలలో అవాంతరాలు లేకుండా ఉండేందుకు ఆయా రంగాలలో భారీ పెట్టుబడులను పెట్టడం ద్వారా వ్యాపారం చేయడం సులభతరం చేస్తున్నారు. ఈ పనులన్నింటిలో కూడా వివిధ స్థాయిల్లో ఉపాధి కల్పన జరుగుతున్నది.

కేవలం పెద్ద నగరాలు, పట్టణాలు మాత్రమే కాకుండా వెనుకబడిన జిల్లాలపై దృష్టి పెట్టి, వాటిని 'ఆకాంక్షిత జిల్లాలు'గా నామకరణం చేసి వాటి అభివృద్ధిని ఒక ప్రాజెక్టుగా మార్చడంతో ఇప్పుడు దేశంలో గల 112 వెనుకబడిన జిల్లాల్లో 50 శాతం రెండవ శ్రేణి, మూడవ శ్రేణి పట్టణాలుగా రూపు దిద్దుకున్నాయి. అక్కడి మౌలిక సదుపాయాలు మెరుగుపడిన నేపథ్యంలో, ఆ ప్రాంతాలకు తగిన వ్యాపారాలు తరలి వెళ్లే అవకాశాలు, ఉపాధి పెరిగే అవకాశాలు పెరిగాయి.

## సామాన్యులను ప్రభావితం చేస్తున్న విధానాలు

దాదాపు నూటయాభై కోట్ల జనాభా ఉన్న దేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల గురించి ఆలోచించి, అభివృద్ధి ఫలాలను వారికి చేర్చడమన్నది చిన్న విషయం కాదు. కోట్లాదిమంది ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించడం నుంచి, సిలెండర్లు, వ్యక్తిగత మరుగుదొడ్లతో ఆవాసాల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ పేరిట ఆరోగ్య బీమా పథకం, మహిళలకు డ్రోన్లను ఎగురవేయడంలో శిక్షణనిచ్చి, వారిని కూడా నైపుణ్య వర్గాల కిందకు తీసుకురావడం, లాభార్థుల అకౌంటుకు ప్రత్యక్ష నగదు బదిలీ, రైతులకు కిసాన్ నిధి... దేశానికి వెన్నుముకగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ప్రతి వర్గానికీ మెరుగైన జీవితాన్ని అందించేందుకు పథకాలు అమలు చేయడం సాధారణ విషయం కాదు. తాను కూడా అట్టడుగు స్థాయి నుంచే వచ్చానని, కనుక వారి సమస్యలను తనకు తెలుసంటూ, వారితో కలిసిపోయి, వారికి అవసర మైన ఆహారం, ఆవాసంతో పాటుగా వారిని కూడా ఏదో ఒక రూపంలో ఉపాధిమార్గంలోకి తెస్తున్నందునే ప్రధాని 'మోదీ కా గ్యారెంటీ' అన్న నినాదమిచ్చిన ప్పుడు ప్రజలంతా ఆయన నిలుస్తున్నారు.

అలాగే, చేతివృత్తిపనివారు, టైలర్లు, కుమ్మరి, జాలరి, మంగలి సహా అనేక వృత్తులను చేపట్టదలచుకున్న యువత నైపుణ్యాలను పెంపొందించి, వారి వృత్తికి అవసరమైన సరంజామాను అందించేందుకు విశ్వకర్మ వంటి ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టారు. కేవలం డిగ్రీ ఉంటేనే ఉద్యోగం అన్న భావన నుంచి నైపుణ్యం ఉంటే ఉపాధి ఉన్నట్టే అన్న భావన దిశగా దేశాన్ని ప్రధాని నడిపిస్తున్నారు. దేశ యువతను ఉద్యోగమే జీవిత పరమావధి అన్న భావన నుంచి వ్యవస్థాపకత ద్వారా సంపాదన అన్న దిశగా మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. అందుకోసం ముద్ర వంటి రుణాలను అందించేందుకు ఏర్పాట్లు చేసింది.

కేవలం దేశీయంగానే కాదు, అంతర్జాతీయంగా కూడా భారత్ గ్లోబల్ సౌత్ (వెనుకబడిన దేశాలు)కు నాయకత్వం వహిస్తోంది. శ్రీలంక వంటి దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడినప్పుడు ప్రతిఫలాపేక్ష లేకుండా ఆ దేశాన్ని ఆదుకోవడమే కాదు నిన్నటికి నిన్న భారత్‌పై తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించిన మాల్దీవులకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఈ ఏడాది బడ్జెట్‌లో పెంచడం ద్వారా తన ఉదార తను ప్రదర్శించింది ప్రపంచం బహుళ ధృవంగా మారుతున్న తరుణంలో పెద్ద పెద్ద దేశాలు కూడా భారత్ వైపు చూస్తున్నాయి. అది రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కావచ్చు, ఇజ్రాయెల్, ఇరాన్ కావచ్చు భారత సలహా వినేందుకు వారు సిద్ధంగా ఉన్నా, ఎవరి పక్షమూ తీసుకోకుండా తటస్త వైఖరిని అవలంబించడంతో ఇతర దేశాలకు కూడా భారత్ మీద నమ్మకం ఏర్పడుతున్నది. అంతర్జాతీయ వేదికపై భారత్ పేరును ప్రతిధ్వనింప చేస్తున్న మోదీ పట్ల ఉన్నంత సానుకూలత మరే దేశంలోనూ ఏ నాయకుడికీ లేదేమో! ★






విలువలతో కూడిన విద్యను అందించటంలో దేశ వ్యాప్తంగా పేరెన్నిక గన్న సంస్థ విద్యాభారతి. అఖిల భారత శిక్షా సంస్థాన్‌కు అనుబంధంగా తెలుగు రాష్ట్రాల్లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నడుస్తున్నది. గడచిన 50 సంవత్సరాలుగా.. రెండు రాష్ట్రాల్లోనూ 400కు పైగా శిశుమందిర్‌లను నిర్వహిస్తూ సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో అత్యున్నత ప్రమాణాలతో విద్యాలయాలు విస్తరిస్తున్న క్రమంలో రెండో సీబీఎస్‌ఈ పాఠశాలగా నాదర్‌గుల్ లోని విద్యాభారతి విజ్ఞానకేంద్రం రూపుదిద్దుకొన్నది. ఈ పాఠశాల భవనాల

# రాజ్యాంగబద్ధ రిజర్వేషన్‌లను ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకించదు




విద్యాభారతి విజ్ఞాన కేంద్రం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘచాలక్ డా. మోహన్‌జీ భాగవత్

రిజర్వేషన్లకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యతిరేకమంటూ సాగుతున్న దుష్ప్రచారానికి డాక్టర్ మోహన్ భాగవత్ తెరదించారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు రిజర్వేషన్లు తీసుకొని వచ్చారని, అసమానతలు తొలగిపోయేదాకా రిజర్వేషన్లు యథాతథంగా ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ఎప్పుడైతే రాజ్యాంగంలో ప్రజలకు రిజర్వేషన్లు అవసరమని చెప్పారో అప్పటి నుంచి మద్దతు ఇచ్చామని గుర్తుచేశారు. ఎప్పటివరకు ప్రజలకు రిజర్వేషన్లు అవసరమో, అప్పటివరకు రిజర్వేషన్లను సమర్థిస్తామని, సంస్థ తన పని తాను చేస్తుందని చెప్పారు.

రిజర్వేషన్ విధానానికి వ్యతిరేకమని డాక్టర్ భాగవత్ చెప్పినట్టు ఒక ఫేక్ వీడియో విస్తృతంగా వైరల్ అయింది. దీనిని దృష్టిలో ఉంచుకునే ఆయన ఈ వ్యాఖ్య చేశారు. దీనితో పాటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉపన్యాసాన్ని కూడా వక్రీకరించి మరొక వీడియో విడుదల చేశారు. మొత్తంగా సంఘపరివార్ మీద పన్నిన కుట్రగా ఇది బయట పడింది. విద్యను , సాంకేతిక నైపుణ్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్న దృక్పథాన్ని వెల్లడిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘విద్య ఉంది. విద్య, మంచిది లేక చెడ్డదీ కాదు. శక్తి తటస్థమైనది (న్యూట్రల్). అది మంచిది, చెడ్డదీ కాదు. మీలో శక్తి ఉంటుంది. శక్తి ఉంది...దానికి మంచి, చెడు అన్న గుణాలు ఉండవు. ఉపయోగించే వాడి బుద్ధి ఏమిటి? దుష్టబుద్ధి ఉన్నవాడి సంగతేంటి? ఇది విద్యలో కూడా వస్తున్నది. దుష్టులు విద్యతో వివాదాలు లేవనెత్తుతున్నారు. నిన్న నేను ఇక్కడకు వచ్చేటప్పుడు ఒక విషయం విన్నాను, ‘సంఘ్ వాళ్లు బయిటకు బాగా మాట్లాడుతుంటారు కానీ అంతర్గతంగా రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెప్తుంటారు... కానీ ఇదే విషయాన్ని బయటకు చెప్పలేరు’, అని వ్యాఖ్యానించే వీడియో ఒకటి బాగా సర్క్యులేట్ అవుతోంది. కానీ ఈ విషయం పూర్తిగా అసత్యం. ఎప్పటినుంచి రిజర్వేషన్లు వచ్చాయో, అప్పటి నుంచీ రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను ‘సంఘం’ సంపూర్తిగా సమర్థిస్తోంది. ఎవరికైతే రిజర్వేషన్లు అమలు చేస్తున్నారో, అవి వారికి ఎంతవరకు అవసరం అయితే అంతవరకూ అమలు చేయాలి... సమాజంలో భేదభావాలు కొనసాగి నంతకాలం రిజర్వేషన్లను అమలు చేయాలన్నది సంఘ అభిమతం. కానీ, ఈ వీడియోలో నేను బైఠక్ తీసుకుంటున్నట్టుగా దృశ్యాలు ఉన్నాయి. అది ఎప్పుడూ జరుగలేదు. కానీ, జరగనిదాన్ని కూడా జరిగినట్టు చూపగల శక్తి విద్యకు ఉంది... టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియాలు ఉన్నాయి. ఇక్కడ మంచి విషయాలూ ప్రచారంలోకి వస్తాయి, చెడ్డ విషయాలూ వస్తాయి. అది సోషల్ మీడియా తప్పు కాదు. సోషల్ మీడియాలో ఉండేవారిది. అటువంటి కపోలకల్పిత విషయాలను అమ్ముకొని, వివాదాలను లేవనెత్తడం కొందరి పని. దానితో మాకు సంబంధం లేదు.’ అని విస్పష్టంగా వెల్లడించారు డాక్టర్ భాగవత్. ★

ప్రారంభోత్సవం ఏప్రిల్ 28న అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి విచ్చేశారు. ఆయనతో కలిసి డాక్టర్ మోహన్ భాగవత్ పాఠశాల భవనాలను ప్రారంభించారు. తరువాత సభా కార్యక్రమం జరిగింది. క్షేత్ర అధ్యక్షులు డాక్టర్ ఉ మామహేశ్వరరావు, క్షేత్ర కోశాధికారి పసర్తి మల్లయ్య, సంఘ ప్రాంత సంఘ ఛాలక్ సుందర్ రెడ్డి, పాఠశాల అధ్యక్షులు రమేష్ గుప్తా వేదికను అలంకరించారు. మొదట శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పద్మశ్రీ మాతాజీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన చేశారు.



# విద్య గమ్యం, జ్ఞానం లక్ష్యం రైతుల శ్రమను తగ్గించడమే!

ఇది ఒక అద్భుతమైన పని. స్వామీజీ (చినజీయర్) చెప్పినట్టు ఇది సంస్కారాన్ని ఇస్తుంది. సంఘం కూడా సంస్కారాన్ని గరిపే పనిచేస్తుంది. విద్యా భారతి విద్యారంగంలో ఆచార, సంప్రదాయాల పరంపర కలిగి పని చేస్తుంది. వాస్తవానికి పొట్ట నింపుకోవడానికి విద్య అవసరం లేదు. శక్తుంటే చాలు. అది ఉన్న వ్యక్తి విద్యావంతులను నియమించు కొని పని చేయిస్తాడు. దీనికయ్యే ఖర్చు తక్కువ కాదు.

విద్యతో పాటు జ్ఞానాన్ని ఇవ్వాలి. విద్యను బోధిం చడంతో పాటు దానిని సత్కార్యాల కోసం ఉపయో గించాలని చెప్పాలి. అణువును ఎలా విభజిస్తారో, అలాగే ఈ విద్యను నేను నీకు ఇచ్చాను, దీని ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి రైతుల శ్రమను తగ్గించు. దీనితో అణుబాంబు తయారు చేసి పట్టణాలను ధ్వంసం చేయకు. ఇది జ్ఞానం... వివేకం. వివేకమే జ్ఞానము. మనకు ప్రకృతి నుంచి లభించినదానిని మంచి కోసం ఉపయోగించాలి. అందుకు అలవాటు కావాలి. అందుకు సంస్కారం ఉండాలి. అందుకోసం విద్య. కానీ విద్యాదానం తర్వాత ఇలా జరుగుతోంది? అందుకే, స్వామిజీ మహారాజ్ (చినజీయర్) చెప్పారు... ఈ విశాలమైన పరిసరాలు, చక్కగా నిర్మించిన భవనాలు, వీటిలో త్వరలోనే ప్రారంభం కానున్న విద్యాలయం... ఇవన్నీ బహిర్గతంగా కనిపించే విషయాలు. అవి శరీరంలో బుద్ధి చేసే పని చేస్తాయి. కానీ ఆత్మ ఏమిటి? ముక్తిని కల్పించే విద్యా సంస్కారం. ఈ విద్యా జ్ఞానం – వివేకం, అలవాటు. మనం లోపలి ఆత్మను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఒకటి అక్షరం, ఒకటి స్ఫూర్తి. భావంలేని అక్షరాలు నిరర్ధకమవుతాయి, హానికారకం కూడా కావచ్చు. ఒకవేళ భావానికి యోగ్యమైన అక్షరం లభించనప్పుడు అది ప్రకటితమే కాదు. కనుక రెండూ అవసరమే. భావానికి అనుగుణ మైన అక్షరం సరైంది. అక్షరాలు ఎంత భవ్యంగా ఉంటే అంతే భవ్యంగా భావం కూడా ఉండాలి (ఈ సందర్భంలోనే డాక్టర్ భాగవత్ రిజర్వేషన్‌ల ప్రస్తావన తెచ్చారు). ఇది ఇవాళ ఎందుకు చెప్తున్నానంటే, ఇది ప్రాపంచిక భాషలో ఒక విజయం. మనం ఒక పెద్ద ప్రాజెక్టును ప్రారంభించాం. దాన్ని అంతర్జాతీయ అన్నాం. దానితో కీర్తి పెరుగుతుంది. ప్రజలు దీనిని చూసి ఆశ్చర్యపోయి వాహ్ చాలా భారీ పని జరిగింది అని అంటారు. ఎందుకంటారు? విద్యాభారతి 1952 నుంచి ఒక చిన్న గదిలో పది పదిహేనుమంది పిల్లలకు బోధించడం ప్రారంభించిన తర్వాత ఎటువంటి ఆటంకాలు ఎదురైనా పని చేస్తూ వచ్చింది. ఆ తపస్సు ఫలితం ఇది. విద్యాభారతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉన్నా కూడా వాటి గురించి ఆలోచిస్తారు. అలాగే విదేశీ భాషలో 'స్వ' అన్న భావం మారిపోకుండా, మార్చకుండా ప్రయత్నించాలి. ముఖ్యంగా, విదేశీ భాషను తీసుకున్నప్పుడు ఎక్కువ శ్రమ పడాలి. ఎందుకంటే, భావానికి భావం భాషే. అందుకే, మాతృభాష కావాలన్న కోరిక. (డా. భాగవత్ ప్రసంగం నుంచి)

# కష్టాలను అధిగమించడం విద్యతోనే సాధ్యం

**'సా విద్యా యా విముక్తయే'** అన్నారు అంటే జీవితం పూలబాట కాదు. రాళ్లుంటాయి. ముళ్లుం టాయి. వాటిని తప్పించుకుని ముందుకెళ్లాలి. అది ఎలా వస్తుందంటే విద్య ద్వారా అని త్రిదండి రామానుజ చినజీయర్ స్వామీజీ అనుగ్రహ



భాషణం చేశారు. విముక్తి అంటే సంసారాన్ని త్యాగం చేయడం కాదు.. కష్టాలను ఎదుర్కొని ముందుకు సాగడం. అది విద్య ద్వారానే సాధ్యపడుతుందని స్వామీజీ తెలిపారు. అలాంటి విద్య మనకు శిశుమందిర్ పాఠశాలల్లో దొరుకు తుంది అన్నారు. 'ప్రధానమంత్రిగా మోదీ పీఠం ఎక్కే సమయానికి దేశంలో పరిస్థితులు ఏమంత మంచిగా లేవు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక భారతదేశం విశ్వగురువుగా అవతరించింది. ప్రతి ఒక్కరు నేను భారతీయుడిని అని, హిందువుని అని సగర్వంగా చెప్పుకుంటున్నారు' అని అన్నారు. నేను భారతీయుడ్ని అనే భావన ప్రతి ఒక్కరిలో రావాల న్నారు. తెలంగాణలో మాతృభాషకు అంత విలువలేదని.. ఉత్తర భారత దేశంలో మాతృ భాషకు విలువ ఎక్కువ అని గుర్తుచేశారు. భారతీయులు ప్రతి ఒక్కరినీ ఆహ్వానించాలి. ప్రతి చోటుకు వెళ్లాలి.. కానీ మన మూలాలను, పద్ధతులను మరిచి పోకూడదు. సనాతన ధర్మాన్ని విడనాడకూడదు అని స్వామీజీ అన్నారు. ధర్మం పక్షాన నిలవడమే పరమధర్మం అని శ్రీరాముడు చెప్పారని స్వామీజీ వివరించారు.



భవన ప్రారంభోత్సవంలో డా. భాగవత్, జీయర్‌స్వామి, లింగం సుధాకర్‌రెడ్డి

## 'ఇవ్వడంలోనే ఆనందం' పుస్తకావిష్కరణ

విద్యాభారతి క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్‌రెడ్డి రచించిన 'ఇవ్వడంలోనే ఆనందం'పుస్తకాన్ని విద్యా భారతి క్షేత్ర అధ్యక్షులు డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని సుధాకరరెడ్డి అనుభవాలతో పాటు చుట్టుపక్కల పరిస్థితులు ఆధారంగా రాశారని తెలియజేశారు. పాఠశాల కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ,ఈ పాఠశాలకు లింగం సుధాకర్‌రెడ్డి అడుగడుగునా ఒక అమ్మలాగ ప్రేరణ కలిగించారని వివరించారు.

సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని యోజన చేసినప్పుడు ఎందరో సహకరించారు. వారందరినీ సభకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పాఠశాలలు అన్నీ కూడా దాతల ద్వారా నిర్మించినవే. విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్‌కు మోహన్ భాగవత్ శంకుస్థాపన చేశారు. 2019 నుంచి ఆ స్కూల్ విజయవంతంగా నడుస్తోంది. ఇది రెండవ ఇంటర్నేషనల్ స్కూల్. ఈ విద్యాసంవత్సరం ఏడవ తరగతి వరకు క్లాసులు జరుగుతాయి. ఒక్కో ఏడాది ఒక్కో క్లాస్ పెంచుకుంటూ 10+2 వరకు తీసుకెళ్తామని అన్నారు.



విశిష్ట అతిథులకు స్వాగత సత్కారాలు

## యశోదమ్మ, పెంటారెడ్డిల భూదానంతో..

పాఠశాల ఆవరణలోనే ఏర్పాటుచేసిన సభా కార్యక్రమానికి విజ్ఞాన కేంద్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రాజు నాందీ ప్రస్తావన చేశారు. భీమిడి యశోదమ్మ, పెంటారెడ్డి 14 ఎకరాల భూమిని స్కూల్ నిర్మాణానికి విరాళంగా అందజేశారని ఆయన తెలిపారు. ఆ 14 ఎకరాల్లో ఒక ఎకరాన్ని నిరాశ్రయులైన మహిళలకు ఆశ్రయం ఇచ్చే వైదేహి ఆశ్రమానికి కేటాయించినట్టు తెలిపారు.

స్కూల్ భవంతిలో అత్యాధునిక సదుపాయాలతో వంటశాలను నిర్మించడానికి అరబిందో ఫార్మా వారు కోటి నలభై లక్షల రూపాయలు విరాళంగా అందజేశారని తెలిపారు. మొదటి దశలో నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తారు. విలువలతో కూడిన విద్య కావాలంటే ప్రతి ఒక్కరు సరస్వతి విద్యాపీఠంలో పిల్లల్ని చేర్పించాలని కోరుకుంటున్నానని విష్ణువర్ధన్ రాజు అన్నారు. పాఠశాల నిర్మాణానికి సహకరించిన దాతలను ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ సత్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యక్షులు రమేష్ గుప్త నేతృత్వం వహించారు. ఎందరో ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

## సేవ+విద్య+ రాజకీయం



ఏ ఎన్నికలైనా అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పుడు చాలా విషయాలు చర్చకు వస్తాయి. ఒకటి ఆయన మీద ఉన్న కేసులు. రెండు ఆయన ఉదహరించిన ఆస్తుల వివరాలు. అయితే సాధారణంగా ఆ అభ్యర్థి సేవాభావం గురించి చర్చ వెనక్కి పోతూ ఉంటుంది. ధనం సంపాదించడం వేరు. దానిని ప్రజాసంక్షేమానికి వెచ్చించడం వేరు. ప్రస్తుత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉన్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేరు కూడా చర్చకు వచ్చింది. ఆయన తన ఆస్తుల విలువను రూ. 5,705 కోట్లుగా ఉదహరించారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం గ్రామంలో పుట్టి, వైద్యశాస్త్రం అభ్యసించి, అమెరికాలో కొద్దికాలం ఉంది స్వదేశానికి వచ్చి రాజకీయాలలో ప్రవేశించిన డాక్టర్ చంద్రశేఖర్ గురించి సహజంగానే ఆసక్తి ఏర్పడింది. 1991లో టెన్త్ ఉత్తీర్ణుడైన డాక్టర్ పెమ్మసాని 1993–94 విద్యాసంవత్సరంలో మెడిసిన్ ఎంట్రెన్స్‌లో 27వ ర్యాంక్ సాధించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చేశారు. 2000 సంవత్సరంలో పీజీ కోసం అమెరికా వెళ్లారు. తరువాత అక్కడే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయంలో టీచింగ్ ఫ్యాకల్టీగా ఐదేళ్లు పనిచేశారు. ఇదే సమయంలో వైద్య విద్యార్థులకు తన వంతు సాయం చేయడం ఆరంభించారు. ఆయన తయారు చేసిన నోట్స్‌కు అంటే మెటీరియల్‌కు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ఫలితమే యూ వరల్డ్ ఆన్‌లైన్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటు. అదే ఆయనను అమెరికాలో యువ వ్యాపారవేత్తగా గుర్తించేటట్టు చేసింది. కోట్లాది రూపాయలు వచ్చాయి. తరువాత పెమ్మసాని ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నారైలకు సేవలు అందించారు. తాను పుట్టిన గడ్డను ఆయన మరచిపోలేదు. పల్నాడు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని నివారించడానికి తన వంతు సాయం చేశారు. బెస్ట్ బెరీ పాఠశాలను కూడా స్థాపించారు. పెమ్మసాని ట్రస్ట్ ద్వారా పేదలను ఆదుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన రాజకీయాలలో ప్రవేశించారు. 2024 ఎన్నికలలో లోక్‌సభలో ప్రవేశించాలని అనుకుంటున్నారు. ఒక సేవాభావం కలిగిన వ్యక్తి, విద్యావంతుడు, స్వయం కృషితో ఎదిగిన వ్యక్తి రాజకీయాలలో ప్రవేశించడం ఆహ్వానించదగినది. ★



తెలుగుదేశం, జనసేన బలపరచిన కైకలూరు
శాసనసభ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి
కామినేని శ్రీనివాస్ గారిని
అత్యధిక మెజారిటితో గెలిపిద్దాం
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024




ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
మహబూబాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
ప్రొ॥ అజ్మీర సీతారామ్ నాయక్

**ఓ ఐదేళ్ల పాలననో, రేపు జరగబోయే ఎన్నికలనో దృష్టిలో ఉంచుకుని అడుగులు వేసిన వ్యక్తి కాదు భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ. వేయేళ్ల వికసిత భారత్, విశ్వగురు స్థానంలో భారత్ ఆయన మహాస్వప్నం. ఈ పదేళ్ల పాలన దానినే ప్రతిబింబిస్తుంది. ఆయన దేశీయాంగ విధానంలో అదే దృఢంగా కనిపిస్తుంది. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370 అధికరణం రద్దు సాహసోపేత నిర్ణయం. త్రిపుల్‌తలాక్ రద్దు ఆయన దయార్ద్ర దృష్టికి నిదర్శనం. భారత సమాజంలో ఏకాత్మత కోసం ఉద్దేశించినదే ఉమ్మడి పౌరస్మృతి.**



# విశ్వగురు... వికసిత్

స్వచ్ఛభారత్‌తో శ్రీకారం చుట్టి, చంద్రయాన్ వరకు, ముద్రా రుణాల మొదలు అంకుర పరిశ్రమల వరకు, గరీబ్ కల్యాణ్ రోజ్గార్ యోజన మొదలు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వరకు, పీఎం ఫసల్ యోజన మొదలు, పీఎం ఉజ్వల యోజన, మహిళా రిజర్వేషన్ బిల్లు వరకు సంక్షేమ పథకాల మొదలు, మౌలిక సదుపాయల కల్పన వరకు ప్రతి రంగంలో దేశం ముందడుగు వేసింది. విపక్షాలు మోదీ ప్రభుత్వ వైఫల్యాలు ఇవీ, అని చూపలేకపోతున్నాయి. ఓటమిని ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నాయి. అంతేకాదు మోదీ ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మెచ్చుకుంటున్నాయి. మరోవంక భయపడుతున్నాయి.

ఈ పదేళ్లలో మోదీ ప్రభుత్వం దశాబ్దాలుగా పరిష్కారం నోచుకోని ఎన్నో సమస్యలను పరిష్కరించింది. ఐదు పదులకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ అసాధ్యమని చేతులెత్తేసిన అనేక సంక్లిష్ట సమస్యలకు మోదీ ప్రభుత్వం పరిష్కారం చూపింది. నిజానికి, ఇంతకాలం ఏలినవారు జటిల సమస్యలుగా చిత్రించిన వీటిలో ఏ ఒక్కటీ పరిష్కరించలేనివేమీ కాదు. కుహన లౌకికవాదులు రాజకీయ ప్రయోజనాల కోసం భయాలను సృష్టించి, వాటిని సున్నిత సమస్యలుగా చిత్రించారు.

ఆ వైఖరి ఫలితం–భారతమాత నుదిటి కుంకుమ... జమ్ముకశ్మీర్ ఏడు దశాబ్దాలకు పైగా ఆర్టికల్ 370 ప్రత్యేక చట్టం చట్రంలో బందీ అయిపోయింది. ఆ చట్టం పాకిస్తాన్‌కు ఉపకరించింది. మతోన్మాదాన్ని పెంచింది. సామాజిక న్యాయాన్ని కాలరాచింది. నిజానికి 370 తాత్కాలిక ప్రాతిపదికను రాజ్యాంగంలో చేరినదే. దానికి శాశ్వత ప్రాతిపదిక లేనేలేదు. అయినా, కాంగ్రెస్ పాలకులు 370 రద్దు చేసే సాహసం చేయలేదు. 370, రద్దయ్యే ప్రశ్నే లేదని, రాదని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులతో సమానంగా అబ్దుల్లాలు, హస్తం పార్టీ నేతలు, ఉగ్ర గర్జనలు చేశారు. అయినా, ఆర్టికల్ 370 రద్దయింది. అందుకే, మోదీ గ్యారెంటీ అంటే... గ్యారెంటీగా జరిగి తీరుతుందనే విశ్వాసం స్థిరపడింది. దశాబ్దాలుగా భారత జాతీయ జీవన స్రవంతికి దూరంగా, 'ప్రత్యేకం'గా ఉండిపోయిన జమ్ముకశ్మీర్, జాతీయ జీవన స్రవంతిలో అంతర్భాగం అయింది. మోదీ సంకల్ప బలంతో అది సాధ్యమైంది. 370 రద్దు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయం నెరవేరింది. రక్త కాసారంలో శాంతి సుమాలు పూయించిన 370 రద్దును అడ్డుకునేందుకు, పునరుద్ధరించేందుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కుట్రలు జరిగాయి. ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం 370 రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చి 370 తిరిగి ప్రాణం పోసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసింది.

దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటుగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు మోదీ ప్రభుత్వం తెచ్చిన పథకాలతో 25 కోట్ల మంది ప్రజలు బహుముఖ పేదరికం నుంచి విముక్తి పొందారు. నిజానికి, పదేళ్ల పాలనలో జరిగిన మేళ్లను స్థాలీపులాక న్యాయంగా సృజించినా ఆ చిట్టా ఎన్నో మైళ్లు సాగుతుంది. నాలుగు కోట్ల 70 లక్షల బ్యాంకు ఎకౌంట్లు .. ఆ ఎకౌంట్లలో నేరుగా వచ్చి పడుతున్న సంక్షేమ ఫలాలు, కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్' వంటి ఉచిత బీమా. ఇలా... వందకు పైగా పథకాలతో మోదీ ప్రభుత్వం పేదలను ఆదుకోవడంతో పాటుగా పేదరిక శాశ్వత నిర్మూలనకు ముందు చూపుతో అడుగులు వేస్తోంది.

నిజానికి, సంక్షేమ పథకాలు మన దేశానికి కొత్త కాదు.. గత ప్రభుత్వాలు కూడా సంక్షేమానికి ఎత్తు పీటలే వేశాయి, అయితే, అప్పటికీ ఇప్పటికీ తేడా ఉంది. ఇప్పుడు కూడా కాంగ్రెస్, 'ఇండి' కూటమి హామీ ఇస్తున్న సంక్షేమ పథకాలకు, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంది. కాంగ్రెస్ దృష్టిలో సంక్షేమం అంటే, ప్రజల జేబుల్లో కరెన్సీ పెట్టడం. బీజేపీ దృష్టిలో సంక్షేమం అంటే పేద ప్రజల సాధికారిత. మోదీ ప్రభుత్వం సాధికారిత లక్ష్యంగా సంక్షేమ పంథాను అనుసరిస్తున్నది. అందుకే, 2014లో రూ.86 వేలుగా ఉన్న తలసరి ఆదాయం 2024 నాటికి రూ.1 లక్షా, 72 వేలకు చేరింది. అంటే ఇంచుమించుగా రెట్టింపు. ఒక్కసారి గతాన్ని గమనిస్తే, ఇందిరాగాంధీ ఇచ్చిన గరీబీ హఠావో నినాదం ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది. మరో వంక స్వయంగా రాజీవ్‌గాంధీ ప్రధాని హోదాలో సంక్షేమం పేరున ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలు మాత్రమే నిజమైన లబ్దిదారులకు చేరుతోందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అంతే ఉండదు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ పేరున పేదల సాధికారిత సాధన లక్ష్యంగా మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటికే ఫలితాలు ఇస్తున్నాయి.

అయితే, ఎంత చేసినా, ఎన్నిపథకాలు అమలు చేసినా చేయవలసింది ఎంతో మిగిలే వుంది. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'దస్ సాల్ మే తో సిర్ఫ్ ట్రైలర్ హీ దేఖా థా.. పిక్చర్ అభీ బాకీ హై' అన్నారు. అవును, ఈ పదేళ్ల మోదీ పాలనలో మనం ఇంత



రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

వరకు చూసింది ట్రైలర్ మాత్రమే, చూడవలసిన అసలు సినిమా ముందుంది.

అదలా ఉంటే, మోదీ ప్రభుత్వం దేశ దృక్పథాన్నే మార్చేసింది. ఒక నిర్దిష్ట లక్ష్యం, ఒక నిర్దేశిత గమ్యం లేకుండా, ఓటు బ్యాంకు రాజకీయాలే విధానాలుగా సాగుతూ వస్తున్న ప్రభుత్వ పంథాను మోదీ ప్రభుత్వం మార్చేసింది. అందులో భాగంగా మోదీ ప్రభుత్వం ప్రధానంగా, గత ప్రభుత్వాలు పెంచి పెద్ద చేసిన ఆత్మన్యూనతా భావాన్ని ప్రజల మనసుల్లోంచి తుడిచేసింది. ఆత్మ విశ్వాసాన్ని పెంచి ప్రపంచ దేశాల ముందు, 'మనం' తలెత్తుకునేలా చేసింది. 'ఆత్మ నిర్భర్ భారత్'ను ఆవిష్కరించింది. అగ్ర రాజ్యం అమెరికా సహా ప్రపంచ దేశాలు మన పట్ల తమ దృక్పథాన్ని మార్చుకునేలా చేసింది. మోదీ పదేళ్ల పాలనలో ఇటు జాతీయంగా, అటు అంతర్జాతీయంగా అద్భుత విజయాలను సొంతం చేసుకుంది.

నిజం. మోదీ ప్రభుత్వం తీసుకున్న అసాధారణ నిర్ణయాలు, అసాధ్యం అనుకున్న జటిల సమస్యలకు

## భారత్

చూపిన పరిష్కారాలు, సాధించిన అద్భుత విజయాలు, పదేళ్ల పాలన ప్రత్యేకతగా ప్రపంచం ముందుంచింది. దేశ చరిత్రను మోదీకి ముందు మోదీ తర్వాత అనే కోణంలో చూసేలా దేశ గతిని, గమ్యాన్ని మార్చివేసింది. ముందు ఎన్నికల తేదీలు ఉన్నా బడ్జెట్‌లో తాయిలాల పందేరం చేయకుండా నిభాయించుకున్న ప్రభుత్వం భారత చరిత్రలో బహుశా ఇదొక్కటే. ఎన్నికలు, అధికారం వంటి అంశాలకే పరిమితమైన పార్టీ కాదు బీజేపీ. దానికొక నిర్దిష్ట లక్ష్యం ఉంది. గతం నుంచి నేర్చుకుంటూ, భవిష్యత్తును చూసే నిర్మాణాత్మక దృష్టి ఉంది. సాంస్కృతిక జాతీయవాదం, సాధారణ ప్రజల సంక్షేమం అనే విధానాలతో ముందుకెళుతూ విజయం సాధించిన నాయకుడు నరేంద్ర మోదీ.

ఆర్థిక ప్రగతితో పాటుగా అంతర్జాతీయంగా భారత దేశం ప్రతిష్ట పదేళ్ల కాలంలో వంద రెట్లు పెరిగింది. విశ్వగురు పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధమవుతోంది. ఈ పదేళ్ల కాలంలో అంతర్జాతీయ యవనికపై మన దేశం నమోదు చేసిన విజయాలు ఒకటీ రెండు కాదు, ఎన్నో ఉన్నాయి. విజయ వంతంగా నిర్వహించిన జీ 20 సదస్సు, భారతదేశం పట్ల ప్రపంచ దేశాల దృక్పథాన్ని మార్చివేసింది. కొవిడ్ వాక్సిన్ విషయంలో మన దేశం పోషించిన పాత్రకు ప్రపంచమే తలవంచింది. ఇలా ఇటు వికసిత్ భారత్ అటు విశ్వగురు లక్ష్యంగా వేస్తున్న మోదీ ప్రభుత్వం వేస్తున్నఅడుగులు 'మోదీ'ని ఒక విశ్వస నీయ 'ప్రపంచ బ్రాండ్'గా ప్రపంచం ముందుం చింది. అవును.. అందుకే .. భారతీయ ఓటరు ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటున్నారు. ★

# హిందూ అస్తిత్వాన్ని స్థిరీకరించిన అయోధ్య



అయోధ్యలో ఐదు శతాబ్దాల పోరాటానంతరం నిర్మించిన బాల రాముని ఆలయం, కాశీలో జ్ఞానవాపి మసీదు కోసం కోర్టులో జరుగుతున్న పోరాటం హిందువులలో నిద్రాణంగా ఉన్న ధార్మిక చింతనను జాగృతం చేయడమే కాదు, వీటి కోసం పోరాడిన భారతీయ జనతా పార్టీ పట్ల గౌరవాన్ని పెంచింది. కొన్ని విపక్షాల వారి వైఖరిని మెత్తబరించింది. నిన్న మొన్నటివరకూ సెక్యులరిజం అనే సాలెగూట్లో చిక్కుకున్న ప్రజలు అయోధ్యలో ఆలయ నిర్మాణానంతరం,తమ అస్తిత్వాన్ని స్థిరీకరించుకోవడం వారి మాటల్లో, చేతల్లో స్పష్టంగా వ్యక్తమవుతోంది. దీనికి అదనంగా ప్రధాని నరేంద్ర మోదీ దాదాపు 1.4 బిలియన్ల భారతీయులకు హిందూ జాతీయవాదాన్ని ఆమోద యోగ్యం చేయడమే. కుల, మతాలకు అతీతమైన ఈ భావనను ప్రచారం చేయడంతో పాటుగా, హిందువుల హక్కులను గురించి నిర్మొహమాటంగా మాట్లాడటం కూడా హిందూ ఓటు బ్యాంకును ప్రభావితం చేస్తున్నదని ఎన్నికల సర్వేలు కూడా తేల్చేస్తున్నాయి. దాదాపు 80 శాతం హిందూ ఓటు బ్యాంకు ఉన్న దేశంలో హిందూ అస్తిత్వం, జాతీయవాద భావనలు ఎన్నికలపై తప్పనిసరిగా ప్రభావం




చూపుతాయనే ప్రతిపక్షాలు మైనార్టీ మెజారిటీ రాజకీయాలు ప్రారంభించాయి.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సిఎస్‌డిఎస్– లోకనీతి 2024 ఉమ్మడిగా నిర్వహించిన సర్వేలలో అయోధ్య ఆలయ నిర్మాణం హిందువుల అస్తిత్వాన్ని స్థిరీకరిస్తోందని 54శాతంమంది అంగీకరించారు. కేవలం హిందువులే కాక 24 శాతంమంది ముస్లింలు, 22శాతం ఇతర మైనార్టీ గ్రూపులు కూడా ఆలయాన్ని హిందూ అస్తిత్వ స్థిరీకరణగా భావిస్తున్నారు. భారతదేశం ఎప్పుడూ బహుళ సంస్కృతులు, పంథాలు కలిగిన దేశం కనుక ఈ దేశంలో సెక్యులరిజం శాశ్వతమనే విషయం అన్ని వర్గాల ప్రజలకు, నాయకులకు అంతర్గతంగా తెలుసు. అయినా, కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ కాసిన్ని ఓట్లు, అధికారం కోసం ప్రజల మధ్య విద్వేషాలు పెంచే యత్నం చేస్తున్నారు.

ప్రతిపక్షాల విభజించి, పాలించే సూత్రం విఫలమయ్యే అవకాశం ఉం దనే సర్వే గణాంకాలు చెబుతున్నాయి. అయోధ్యలో ఆలయ నిర్మాణం కారణంగా, హిందు, ముస్లింల మధ్య మరింత సమైక్యత ఏర్పడుతుందని 27శాతం మంది అంగీకరించారు. ముఖ్యంగా 31శాతం హిందువులు, 13శాతం ముస్లింలు, 14శాతం ఇతర మైనార్టీ గ్రూపులు కూడా రామమందిర నిర్మాణం అన్నది మతపరమైన అంతరాలను పూడుస్తుందనే భావనకు కట్టుబడి ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. హిందూ జాతీయవాదాన్ని ప్రోత్సహిస్తున్నారనే అభాండాన్ని ప్రతిపక్షాలు మోదీపై వేస్తున్నప్పటికీ, ఆయన మాత్రం కుల,మతాలకు అతీతమైన అభివృద్ధిని సాధిద్దామంటూ మైనార్టీలను చల్లబరుస్తున్నారు కూడా. అంతేకాదు, తమ పథకాలలో మైనార్టీలు, ముఖ్యంగా ముస్లింలు ఎంతగా లబ్ధి పొందారో కూడా ఆయన లెక్కలు చెబుతున్నారు. ★


కమలం గుర్తుకే ఓటేద్దాం
నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిద్దాం
కమలం గుర్తుకే మన ఓటు
రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి
చెందాలంటే మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుపై వేసి
రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అశేష ప్రజానీకానికి
సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని మనవి..
సదా మీ సేవలో..
నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిద్దాం
బీజేపీ అభ్యర్థి రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం


BJP

**కథ**

**చారి (రాఘవయ్యరాజు బాల్య మిత్రుడు )**

"ఒరేయ్ రాజూ..! ఆ లోపల కనిపించేవన్నీ అవేరా... జ్ఞాపకాలతో ఒళ్లంతా ఛిద్రం అయిపోయి చావు కోసం ఎదురు చూపులే... కొడుకో, కూతురో ఎవరైతేనేం ఏదో రోజు రాకపోతారా అనే పురి విడిపోతున్న కొసలు పట్టుకొని ఓ పలకరింపు కోసం. నా అనుకునే ఒక స్పర్శ కోసం... ఆశకు చిక్కుకొని వేలాడుతూ మంచానికొక్క భీష్ముడో, దశరథుడో..."

ఆవేశంగా అన్న నామాటలు విన్నాడో లేదో రాఘవయ్యరాజు మెట్ల మీద కూర్చున్న తన వంక చూసాడు.


"అయితే అన్నయ్యా. రామం వస్తున్నాడన్న మాట..!" నా మాటలు ఏమాత్రం పట్టించుకోనట్లు అంది శ్రీవల్లి...

"కన్నతల్లి ఆఖరి చూపులకి కూడా ఖాళీ లేకపోయింది... ఇప్పుడు వస్తాడులే..! ఆస్తులు అమ్మకం పెట్టి మరీ రప్పిస్తున్నావుగా... డాక్టరు కోడలు కూడా వస్తోందా అని..? నాకయితే నమ్మకం లేదు... మందుల్నే ఎక్స్‌పైరీ డేట్‌కి పారేసే అలవాటు కదా... మనం ఎక్స్‌పైర్ అయితే అవ్వలేదు కానీ మన ఎక్స్‌పైరీ డేట్‌కి ఎప్పుడో దాటిపోయిందిరా రాజూ... ఓ అంపశయ్యని వెదుక్కొని రాబోయే దానికోసం నిరీక్షణే..!" గిల్లితే వచ్చే ఆనందాన్ని పొందుతూ అన్నాను నేను.

"ఈయన మాటలు కాస్త కటువుగా ఉన్నా నిజాలే అన్నయ్యా... కూతురుకే అడ్డయిపోయాం, ఇక కోడళ్లకి ఏం కావాలీ..? మనవడు పుట్టి రెండేళ్లు దాటిందేమో కదా... చూడాలని ఎంత కలవరించిదో... ఎత్తుకోకుండానే వెళ్లిపోయింది వదిన..! కరోనా రాకాసి మనుషుల్ని ఎంతదూరం చేసేసింది..! అది సరే... పొలం ఇల్లూ అమ్మేస్తే మరి నువ్వెక్కడుంటావన్నయ్యా?" శ్రీవల్లి అనీ అననట్లుగా నేను అంటోన్నదే అనేసింది.

'ఇంకెక్కడా... పుష్పక విమానంలాంటి మన 'ఆనందవనం' ఉందిగా. కన్నబిడ్డల్ని దూరం చేసుకొని కుంగిపోయే మరో దశరథుడు. రాజూ..! మీ నాన్న ఆలోచించే పెట్టాడా నీ పేరు... రాఘవ. అయ్య. రాజు అంటే దశరథుడే..! వచ్చేయ్ తెలుగు భాషా ప్రవీణా త్వరగా ఇక్కడికి..! అజంతం, హలంతం అంటూ అచ్చతెనుగుతో మాకు పిచ్చెక్కించేద్దువు గాని... ఆ తర్వాత ఏవన్నా అయితే ఎలానూ ఉందిగా నీ మూలికా వైద్యం..." గట్టిగా నవ్వేసాను.

"ఈయన మాటలు పట్టించుకోకు అన్నయ్యా..! అన్నీ తలతిక్క మాటలు... అయినా కులం, గోత్రం ఈ రోజుల్లో ఎవరు చూస్తున్నారని..? రక్త సంబంధం తెంచుకుంటే తెగేదా..? మనం అనాథలమా అన్నయ్యా... అలా అనుకుంటున్నాం అంతే... అంతెందుకూ... ఈయన ఎన్ని రోజులు ఇక్కడ ఉంటారో నువ్వే చూద్దువుగాని... వయస్సు గుర్తింపుని కోరుకుంటుంది. అంతకు మించి మరేం లేదు... మనలాంటి వాళ్లు అది తగ్గించుకుంటే సగం వృద్ధాశ్రమాలు ఖాళీ అయిపోతాయి..."



ఏవిటో అంటుంది మా ఆవిడ... ఎనాలిసిస్సు చేసి చెప్పేస్తుంది మహా మేధావినిలా... రాజుగాడి గురించి నాకు తెలియదా..! ఒళ్లు మండినట్లుంది. లేచి వెళ్లిపోయాడు కోపంగా... రెండు రోజులు పోతే వాడే వస్తాడు. తోచుపాటు కావద్దూ...

**లోకనాథం (ఆనందవనం ఇంఛార్జి)**

...ఇక్కడ ఉన్న వాళ్లందరూ జీవితంలో కొడుకులు, కూతుళ్లకు దూరంగా బ్రతుకుతున్న వాళ్లే. అందుకే ఎప్పుడూ అశాంతినే వెళ్లగక్కుతుంటారు. ఒకసారి చూస్తాను అన్నారు ఆయన 'ఆనందవనం'లో చేరదామని వచ్చి. ఒక్కొక్క చోట ఒక్కో గొంతు..! అడిగి మరీ తెలుసుకుంటున్నారు అనుభవాల్ని... ఈ ప్రాసెస్సు అవసరమా అని. ఇదంతా పూర్తయ్యాక చేప జారిపోవడం ఖాయం..! రాజుగారు ఆర్థికంగా సమర్థులు... దానికి తోడు పెన్షనరు..!

".....నా పుట్టిన రోజుకి ఈ ఆశ్రమంలో అందరికీ పళ్లు పంచిపెడతాను అంటే తీసుకు వచ్చి ఇప్పుడే వస్తాను అని వెళ్లాడు నా కొడుకు... వారం రోజులైంది..! ఎలా ఉన్నాడో ఏంటో..?" అంది మోకాళ్ల చుట్టూ చేతులేసి ముడుచుకు కూర్చున్న సావిత్రమ్మ...

"...నా గురించి బాధ పడకని చెప్పండి వాడికి... ఈ శిక్ష నాకు పడకపోతే ఎలా..? వాడిని కనడానికి ముందు ఇద్దరు ఆడపిల్లల్ని పుట్టకుండా చంపేసాను కదా..!" ఏటో చూస్తూ వెర్రిదానిలా అంటోంది సుశీలమ్మ...


"....ఒక స్కూలు యాజమాన్యం విద్యార్థులను వేరే ఊర్లో ఒక వృద్ధాశ్రమానికి తీసుకు వెళ్లింది. అక్కడ ఈ ఫోటోలో ఉన్న అమ్మాయికి తన నానమ్మ కనిపించిందట..! ఆమె నానమ్మ గురించి ఇంట్లో అడిగినప్పుడల్లా, ఆమె బంధువుల దగ్గర ఉంటోందని ఇంట్లో చెప్పేవారట..!" ఒక పేపర్లో నానమ్మని పట్టుకొని ఏడుస్తున్న ఒక పన్నెండేళ్ల అమ్మాయిని చూపిస్తూ నవ్వాడు కాంతారావు...

"జోక్ చెప్పనా... నలభై ఏళ్ల ఓ కొడుక్కి వృద్ధాశ్రమం నుంచి ఫోన్ వచ్చిందట..! కుక్క కనబడడం లేదని పేపరులో ప్రకటన ఇచ్చారు కదా..! ఇక్కడ మీ నాన్న గారితో ఆడుకుంటోంది... వచ్చి కుక్కను తీసుకెళ్లండి అని..! " నవ్వుతూ వెళ్లిపోయాడు ఒకాయన...నా టేబుల్ ముందున్న కుర్చీలో దిగాలుగా కూర్చున్న రాజుగారిని చూస్తే ఆశ్రమంలో చేరతారనే నమ్మకం పోయింది...

"ఇవన్నీ విని మనసు పాడుచేసుకోకండి రాజుగారూ... తల్లిదండ్రులని నిర్లక్ష్యం చేసిన కథలే వైరల్ అవుతున్నాయి... అయినా ఇక్కడ ఏం తక్కువని..? మీ గురించి సాంబయ్య చెప్పాడు. నేటివ్ వైద్యం చేస్తారటగా! మీలాంటి వాళ్లు మా ఆశ్రమంలో చేరితే చాలా బావుంటుంది. మీ అబ్బాయి అమెరికా

# ఆగాపి

**కెవివి సత్యనారాయణ**



అమ్మాయిని పెళ్లి చేసుకొని అక్కడే సెటిల్ అయి పోయాడని తెలిసింది.. ఇప్పుడు కులం, గోత్రం ఉన్న ఇంటి కోడళ్లకే మనం నచ్చడం లేదు. దానికి తోడు మీవాళ్లకా ఆర్థికపరమైన అవసరం ఎలానూ లేదు మీతో... అన్నిటికీ అడ్డనిపించడంలో తప్పేముంది... నేను ఇక్కడ ఉండి ఎన్ని చూడలేదని..! మీ చిన్ననాటి స్నేహితుడు చారి కూడా ఇక్కడే ఉన్నాడు కూడా..! ఒంటరి, అనాథ అనే ఆలోచనే రాకుండా అందరినీ చూసుకుంటుంది మన 'ఆనందవనం..." అన్నాను రాజుగారి వెళ్లే సమయంలో ఆయన అదంతా వదిలేసి ఇలా అడుగుతారనుకోలేదు...

"కూతురూ, అల్లుడూ ఊళ్లో ఉండి కూడా మా చారి అనాథ అంటారా..?

**సాంబయ్య (ఆనందవనం హెల్పరు)**

డబ్బులు తీసుకోకుండా వైద్దం చేసే డాట్టరారు రాజుగోరు. అసలాయన తెలుగు మేట్టారు. నాకేటొచ్చినా దానిక్కారనం సారా తాగడవే అని ఏదో రకంగా దాన్ని మానిపించేద్దామని పరమేస్పరుడి ఆలోసెన... నాలానే ఆయన కూడా పెల్లాం పోయిన ఒంటరోడు. ఆయన కొడుకు అమెరికా పోతే

నాకొడుకు కొయిటా పోయి ఉంటన్నాడు..! మరి నేను ఉసారుగా ఉంటే ఆయన దిగాలుగా ఉంటాడు. ఈ డిపరెన్సు పోవాలంటే ఆయన మందు కాదు నా మందు వాడాలని తెలీని ఎర్రి పరమేస్పరుడు....

ఈ మద్దెనే మా ఆనందవనంలో సేరదావని ఒచ్చి సూసెల్లిపోయారంట. పైసలున్న పేయింగ్ గెస్టు కదా ఓసారి మాటాడిరమ్మని లోకనాదం సారు అంపితే ఒచ్చిన...

"ఒయసు మల్లిన అమ్మాఅయ్యలని అంతగా బరించలేక పోతన్నారా పిల్లలు..? పిలిత్తే పలక రించడానికి, పూటకో పిడికెడు ముద్ద పంచడానికి పెంచుకునే కుక్కపాటి సెయ్యలేకపోతున్నారా కనిపెంచి పెద్దసేసినోల్లు..?" అంటూ గుడ్ల నీరు కక్కుకుంటున్న పరమేస్పరుని సూత్తుంటే బాదనిపించింది...

"కొడుకుల్ని దూరాలకి తోలేసింది మనవేగా..! ఆల్ల గొడవేదో ఆల్లు పడతుంటే మనవేడో మారుమూల కూసొని నన్ను సూడ్డానికి రారా అంటే ఈలవద్దా..? రోజులికీ, ముసిలితనానికీ లొంగకపోతే ఎట్టా రాజుగోరూ..? అవినా ఈ నరకం మొగుడు పెల్లాల్లో మొగుడు మాత్రవే బతికుంటేనే ఈ గోల... పంచుకునే తోడునేక..!"

"అంటే నువ్వూ కూడా అంతేనా..?

"పరమేస్పరా..! నన్ను కలపమాకండి..! నానూ ఆనందవనంలోనే ఉంటాన్నా... రాజుగోరూ... ఏవన్నా అనుకోండి..! రాత్రయితే పెల్లాం కంటే ఎచ్చగా ఉంటాది నా సారా సీసా... నాకు తోడు లేకపోవడం ఏంది..? " కిసిక్కున నవ్వొచ్చింది నాకు.

"ఏడిసావ్..! ముందా సారాజపం వదిలేయి. నేనిచ్చిన మందు మూడు పూట్లా వేసుకుంటు న్నావా..? మటను తగ్గించు. వెంతిపోడి మానెయ్యమాకు. సారా మానేసి రోజూ గలాసుడు

ఈ మద్దెనే మా ఆనందవనంలో సేరదావని ఒచ్చి సూసెల్లిపోయారంట. పైసలున్న పేయింగ్ గెస్టు కదా ఓసారి మాటాడిరమ్మని లోకనాదం సారు అంపితే ఒచ్చిన... "ఒయసు మల్లిన అమ్మాఅయ్యలని అంతగా బరించలేక పోతన్నారా పిల్లలు..? పిలిత్తే పలక రించడానికి, పూటకో పిడికెడు ముద్ద పంచడానికి పెంచుకునే కుక్కపాటి సెయ్యలేకపోతున్నారా కనిపెంచి పెద్దసేసినోల్లు..?" అంటూ గుడ్ల నీరు కక్కుకుంటున్న పరమేస్పరుని సూత్తుంటే బాదనిపించింది...



కాకరకాయ రసం తాగు – ముల్లకంపల్లో తిరగమాకు. గుచ్చుకుంటే పుండు పడి తగ్గదు సరికదా కాలు తీసెయ్యాల్సి వస్తుంది!" అంటూ లేచినిలబడ్డారు రాజుగారు.

"మరి లోకనాదంగోరికి ఏటి సెప్పమంటా రండీ..?"

"అబ్బాయి వత్తున్నాడు" వాడొచ్చి ఎల్లాక సేరిపోతానని సెప్పు..."

"ఆయ్" అనొచ్చేసిన... రాజుగోరి అబ్బాయి ఒత్తన్నాడా..! దిగులుగా అనిపించింది.

మాపిటేల కొయిటా పోను సెయ్యాల... ఆడెట్టా ఉన్నారో కొడుకూ, కోడలూ...

**సీతారామం (రాఘవయ్యరాజుగారి కొడుకు)**

డాడీ హైస్కూల్ తెలుగు మాస్టారు. నేను ఎన్ ఐ టి లో కంప్యూటర్స్ చేసి అమెరికా ఇల్లినాయిస్ వచ్చేసాను... మంచి ఉద్యోగం దొరికింది. డాక్టర్ మార్గరెట్ పరిచయం ప్రేమగా మారింది. మా పెళ్లి అమెరికాలోనే జరిగిపోయింది... రఘు పుట్టాడు... చాలా కాలం ఆగి ఉండలేక వాట్సప్‌లో వీడియో పంపించాను. ఆగాగి అమ్మ ఒకరోజు వీడియోకాల్ చేసింది. మార్గరెట్ తెలుగులో మాట్లాడ గలగడం చూసి అమ్మ ఆశ్చర్యపోయింది. రఘుని చూసి తెగ మురిసిపోయింది. డాడీయే ముభావంగా ఉన్నారు... అమ్మ మాట మీద రఘుని తీసుకొని వెళ్తాం అని రెడీ అవుతుండగానే మహమ్మారి ఎంటర్ అయిపోయింది..!




అమ్మ చనిపోవడం ఎలాంటి కొడుకైనా తట్టుకోలేని విషాదమే..! ప్రేమని, బంధాన్ని నమ్మే నేను అమ్మ చావుని తేలిగ్గా ఎలా తీసుకుంటాను..? కరోనా సెకండ్ వేవ్ ఊపిరి ఆడనివ్వలేదు. చిన్న బిడ్డతో వెళ్లగలిగే అవకాశమే రాలేదు. ఈలోగా మార్గరెట్‌కు డ్యూటీలో కరోనా సోకింది..! డాడీని కన్విన్స్ చేయలేక పోయాను.మళ్లీ ఇంత కాలానికి డాడీ దగ్గర్నుంచి పిలుపు..! అమ్మ సంవత్సరీకం నాకు గుర్తుంది. ఆస్తులు అమ్మేస్తారట..! ఎలా అయితేనేం డాడీ రమ్మన్నారు... ఆలస్యం చేయకుండా వచ్చేసాం..!

వచ్చి వారం రోజులైనా ఆయన నాతో సరిగ్గా మాట్లాడేవారు కాదు. మార్గరెట్ తో అయితే అసలు పలకరింపే లేదు. శ్రీవల్లీ ఆంటీయే మాకు కావలసినవి అన్నీ చూస్తుండేవారు. ఒక్క రఘుయే ఆయనకి బాగా దగ్గరయ్యింది. ఇద్దరూ కలిసి రకరకాల స్వీట్లు తినేసే వారు. డాడీకి స్వీట్లు అంటే మరీ ఇంత ఇష్టమని తెలియదు... రఘు తెలుగుని సరిదిద్దడంలో ఆయనకు రోజంతా గడిచిపోతోంది..! ఒకరోజు డాడీ దగ్గరకు వెళ్లి నా తిరుగు ప్రయాణం గురించి అడిగేసాను...

"రిజిస్ట్రేషన్ పని పూర్తి కాలేదుకదా... అది అవ్వనీ ముందు.'' చిరాకుగా అన్నారు డాడీ మాట్లాడడమే ఇష్టం లేదన్నట్లు.

"రిజిస్ట్రేషన్‌కు నా అవసరం ఏవుంటుంది డాడీ..? నేనిక్కడ మీతో మాట్లాడు తుంటే మీరెటో చూస్తూ నిలబడతారేం..? అయినా ఇవన్నీ అమ్మేస్తే మీరెక్కడ ఉందామని..? ఆ ఆనందవనంలోనా..?" కాస్త వెటకారంగా అన్నాను. గొడవపడైనా ఈ అలక మానిపించాలి. ఆయన నాతో మాట్లాడాలి అంతే..! ఆయన విసురుగా వెనక్కి తిరిగారు...


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన
నరసాపురం లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
భూపతిరాజు శ్రీనివాస వర్మ
(M.A, M.A, M.L.I.Sc,B.L)
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.!
బ్యాలెట్ నెం. 3
కమలం గుర్తుకే ఓటేద్దాం
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం
పోలింగ్ తేది
13-05-2024

అవున్రా... అక్కడే ఉందామని..! స్వార్థానికి నమూనా లాంటి కొడుకులు కన్నతండ్రికిచ్చే జీవన సాఫల్య పురస్కారం ఒక మదతమంచం..! గంటలూ, రోజులూ చావు కోసం లెక్క పెట్టుకుంటూ పడిఉ ండమని ఓ అంపశయ్య..! అదిగో ఆ మూల సిద్ధంగా ఉంచుకున్నాను... పట్టుకుపోతా. ఇప్పుడే తర్పణం వదిలేస్తావా..?" అరిచారు డాడీ. అరుపుకి అందరూ పరుగెత్తుకు వచ్చేసారు...

"డాడీ..!" హడిలిపోయి అన్నాను ఆయన మాటలకి లోపల ఎక్కడి నుంచో దుఃఖం తన్నుకుంటూ వచ్చేస్తోంది.

" డాడీ... హు... కన్నకొడుకు చేత 'నాన్నా' అని పిలిపించుకోలేని అమెరికా పౌరసత్వపు అనుబంధం..!"

డా... నాన్నా..! " తెల్లబోయి చూసాను... ఇదా నాతప్పు..! రఘు భయంతో మార్గరెట్ చేతిని పట్టుకున్నాడు.

"ముప్ఫై ఏళ్ల కొడుకు చేత నాన్నా అని అడిగి పిలిపించుకోవాలి..! తలకొరివి పెట్టరా అని అడిగి పెట్టించుకోవాలి..! అంతవరకూ స్వార్థాన్ని వాయిదా వేయి బాబూ అని బ్రతిమాలుకోవాలి..." నా వంక తిరిగి చేతులు జోడించి ఇంకా అన్నారు నాన్న...

"వీలైనంత త్వరగా వెళ్లిపోతాను. ఆ తలకొరివి ఏదో పెట్టాననిపించు రామం... అనాథగా చావాలని లేదు."

తట్టుకోవడం నావల్ల కాలేదు... "నాన్నా..." అని ఏడుస్తూ గబుక్కున కౌగలించుకున్నాను... నాతో పాటూ వాళ్లిద్దరూ..!

**మార్గరెట్ (రాఘవయ్యరాజుగారి కోడలు)**

సీతారామం ఒంట్లో బాగోలేదంటూ నా జీవితంలోకి ప్రవేశించాడు... వారంలో అడిగేసాడు పెళ్లి చేసుకుందామని... వాళ్ల అమ్మానాన్నలని కన్విన్స్

**అమెరికాలో వృద్ధుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిది..! ముందే ఆదాయం నుంచి కొంత సొమ్ము తీసుకొని వృద్ధాప్యంలో ఓల్డ్ ఏజ్ హోంలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది. వీరి సమస్యలపై అవగాహన కల 'జెరియాట్రిషియన్స్' సూపర్విజన్ లో ఇవి పని చేస్తాయి. మంచి వాతావరణం, నర్సింగ్ సిబ్బంది, అంబులెన్స్, డిస్పెన్సరీ – కోవిడ్ టైంలో వీటి ఇంపార్టెన్స్ బాగా తెలిసివచ్చింది...**

చేసే ప్రయత్నం చాలా గట్టిగా చేసాడు కానీ వాళ్లకి నేనంటే ఇష్టం లేదు. అయితే సీతారామం వదిలేయ లేదు...నన్ను కుదురుగా ఉండనీయలేదు... అనుకున్న సమయానికే అమెరికాలో మా పెళ్లి రిజిస్టర్ అయిపోయింది... అతని కోరిక ప్రకారం ఇంట్లో తెలుగే మాట్లాడాలని కష్టపడి తెలుగు నేర్చుకోవాల్సి వచ్చింది. సంవత్సరం తిరగకుండానే రఘు పుట్టేసాడు కరోనా సమయంలో..! సెకండ్ వేవ్ లో వృత్తిరీత్యా నాకు కోవిడ్ పాజిటివ్ అయ్యింది. అదే సమయంలో సీతారామం అమ్మగారు ఇండియాలో కరోనాతో చనిపోయారు. సంవత్సరం నిండని పిల్లాడితో వెళ్లడానికి కుదరలేదు... సీతారామం చాలా ఫీలయ్యాడు. అప్పటి నుంచీ వాళ్ల నాన్నగారు పూర్తిగా కాంటాక్ట్ కట్ చేసేసారు... చాలాకాలం సీతారామం నరకం అనుభవించాడు.

ఇప్పుడు ఇండియా నుంచి పిలుపు వచ్చింది. ప్రాపర్టీ అమ్మేస్తున్నారట ఆయన..! ఓల్డ్ ఏజ్ హోంలో ఉంటారట. ఆ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ఆయనకే తెలియాలి... ఇండియాలో ఓల్డ్ ఏజ్ హోంలు ఆర్గనైజ్డ్‌గా ఉండవు. అక్కడ ఓల్డ్ అంటే ఒక ఉదాసీనత. కాదంటే ఎవరిదో చారిటీ లేదా ఇంకెవరికో వ్యాపారం. దానికి వృద్ధులు అక్కడ టార్గెటెడ్ గ్రూప్..!

అమెరికాలో వృద్ధుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిది..! ముందే ఆదాయం నుంచి కొంత సొమ్ము తీసుకొని వృద్ధాప్యంలో ఓల్డ్ ఏజ్ హోంలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది. వీరి సమస్యలపై అవగాహన కల 'జెరియాట్రిషియన్స్' సూపర్విజన్ లో ఇవి పని చేస్తాయి. మంచి వాతావరణం, నర్సింగ్ సిబ్బంది, అంబులెన్స్, డిస్పెన్సరీ – కోవిడ్ టైంలో వీటి ఇంపార్టెన్స్ బాగా తెలిసివచ్చింది...

ఇంటికి వచ్చాక ఎవరూ నన్ను పలకరించనే లేదు. మావయ్య గారయితే తలెత్తి చూడనే లేదు..! నమస్తే తాతయ్యగారూ..." అన్న రఘుని చూసినపుడు ఆయన కళ్లలో క్షణం కనిపించిన మెరుపు నాకిప్పటికీ గుర్తే..! మా ఇంట్లో తెలుగే మాట్లాడుతూ ఉండడంతో రఘుకి కూడా తెలుగు వచ్చేసింది..! సంవత్సరీకాన్ని చాలా ఘనంగా ఏర్పాటు చేసారు...!

మావయ్యగారిని కాళ్లకు నమస్కారం చేసే సమయంలో గమనించాను... ఆయన కాలు డయాబెటిక్ ఫూట్..! ఆయన నేటివ్ డాక్టరని, వైద్యం కూడా చేస్తుంటారు అని అన్నాడు సీతారామం..! మరి రఘుతో కలిసి స్వీట్లు తినేస్తున్నారు... డ్రింక్స్ తాగేస్తున్నారు..! వైట్ రైస్, పెరుగులో అరటిపళ్లూ, రసగుల్లాలు..! అర్థం కాలేదు నాకు. ఆయన కాలు మీద గాంగ్రిన్ చూసాక అనిపించింది ఆయన లోపల అంతా సక్రమంగానే ఉందా అని... నాకు తెలిసి ఆయనది ఇన్సులిన్ తీసుకోవాల్సిన స్టేజ్..! కొడుకు చేతుల్లో పోవాలని ప్రయత్నం చేస్తున్నారా..? ఎప్పటినుంచి ఇలా..? ఈయన్ని ఒంటరిగా వదిలేయడం సరికాదు... అర్థంకాక చూస్తున్న రఘుని చూపి ఇంకోతరాన్ని అతనికి పరిచయం చెయ్యాలని చెప్పాను సీతారామంతో... ఎమోషన్‌తో నన్ను కౌగిలించుకున్నాడు తను. వేం ముగ్గురం మావయ్యగారిని పట్టుకొని రోదించినపుడే అనుకున్నది సాధించ గలిగాం. అయితే క్రెడిట్ మాత్రం పూర్తిగా రఘుదే..!

"రండి తాతయ్యా..! అక్కడ తెలుగువాళ్లకి తెలుగు సరిగా రాదు... మర్డర్ చేసేస్తున్నారు... మీరొచ్చి బతికించండి..." మూడేళ్లు కూడా నిండని రఘు ఆయన్ని పట్టుకొని అలా అంటుంటే కాసేపటికి పెద్దాయన ఒప్పేసుకున్నారు...

వెళ్లాక రఘుని ఏక్టింగ్ స్కూల్ కి పంపించాలి... బిస్కట్ వేయడంలో తండ్రిని మించిపోయాడు..!

### వాజపేయిని మూడుసార్లు ప్రధానిగా చూసిన సభలు



పదకొండవ లోకసభ ఎన్నికల (1996) లో బీజేపీ తన బలాన్ని 121 నుంచి 161కు పెంచుకున్నా ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. వాజ్‌పేయి 15 మే 1996న ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రాంతీయ పార్టీ మద్దతు లభించక ఆయన ప్రభుత్వం 13రోజులకే కుప్పకూలింది. 'పార్టీలను చీల్చి అధికార చలాయించడం కంటే విపక్షంలో కూర్చోవడం మంచిది' అనే నిబద్ధతను పాటించారు.ఆయన తరువాత దేవెగౌడ, గుజ్రాలు చోరో 11 నెలలల పాలించారు. మళ్లీ రెండేళ్లకే (199) ఎన్నికలు అవసరమయ్యాయి.

పన్నెండవ లోక్‌సభలో బీజేపీ బలం 161 నుంచి 182కు పెరగ్గా, కాంగ్రెస్ 141స్థానాలు గెలుచుకుంది. ఈసారి వాజ్‌పేయి 13 నెలలు ప్రధానిగా ఉన్నారు. ప్రభుత్వ మనుగడకు ప్రాంతీయ పార్టీల మద్దతు కూడగట్టినా, ఒక్క ఓటు తేడాతో చేయిదాటిపోయింది.

గతంలో నేషనల్ ఫ్రంట్ మాదిరిగా పదమూడవ లోక్‌సభ ఎన్నికలను నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) ఎదుర్కొంది. ఈ కూటమికి వాజ్‌పేయి చైర్మన్‌గా వ్యవహరించారు. బీజేపీ గత ఎన్నికల్లో మాదిరిగానే 182 స్థానాలు గెలుచుకొని వాజ్‌పేయి ప్రభుత్వం పూర్తికాలం కొనసాగింది.

వచ్చేవారం కథ..
**సారీ నాన్నా!**
– పెనుగొండ బసవేశ్వర్




ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సా పార్
తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన
అరకు లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
కొత్తపల్లి గీత
గారిని
అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.!
కమలం గుర్తుకే ఓటేద్దాం
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం
పోలింగ్ తేది
13-05-2024

# 2024: తెలుగు

## ఆంధ్రప్రదేశ్ - అసెంబ్లీ



ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు


కామినేని శ్రీనివాసరావు
కైకలూరు


ఎన్. ఈశ్వరరావు
ఎచ్చెర్ల


నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
అనపర్తి


పాంగి రాజారావు
అరకులోయ


పీవీ పార్థసారథి
ఆదోని


బొజ్జా రోశన్న
బద్వేలు


వై.సత్యకుమార్
ధర్మవరం


సుజనాచౌదరి
విజయవాడ వెస్ట్


పి. విష్ణుకుమార్‌రాజు
విశాఖ నార్త్



జి. కిషన్ రెడ్డి
సికింద్రాబాద్


బండి సంజయ్
కరీంనగర్


డి.కె. అరుణ
మహబూబ్‌నగర్


ఎం. రఘునందనరావు
మెదక్


గోమాస శ్రీనివాస్
పెద్దపల్లి


కొండ విశ్వేశ్వరరెడ్డి
చేవెళ్ల


దగ్గుబాటి పురందేశ్వరి
రాజమండ్రి


కొత్తపల్లి గీత
అరకులోయ


# రాష్ట్రాల బీజేపీ అభ్యర్థులు



## తెలంగాణ - లోక్‌సభ



ఈటల రాజేందర్
మల్కాజ్‌గిరి



ధర్మపురి అర్వింద్
నిజామాబాద్



డా. మాధవీలత
హైదరాబాద్



ఆరూరి రమేశ్
వరంగల్



బి.బి. పాటిల్
జహీరాబాద్



డా. బూర నర్సయ్య గౌడ్
భువనగిరి



గోడం నగేశ్
ఆదిలాబాద్



పి. భరత్ ప్రసాద్
నాగర్‌కర్నూల్



సైదారెడ్డి
నల్గొండ



తాండ్ర వినోద్‌రావు
ఖమ్మం



అజ్మీరా సీతారామ్ నాయక్
మహబూబాబాద్

## ఆంధ్రప్రదేశ్ - లోక్‌సభ



సీఎం రమేశ్
అనకాపల్లి




ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి
రాజంపేట



భూపతిరాజు శ్రీనివాసవర్మ
నరసాపురం



వరప్రసాదరావు
తిరుపతి


దేశానికి మోడీ సార
మన మెదక్ కు
రఘున్నే వారధి !
కమలం గుర్తుకే
మన ఓటు!
పోలింగ్ తేది
MAY
13
2024


ఎం. రఘునందన్ రావు
మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం

# 'ప్రతి ఓటుకు

ఓటు హక్కు అంటే బాధ్యతతో కూడిన హక్కు అంటున్నారు లెట్స్ ఓట్ సంస్థ జాతీయ కన్వీనర్, వేద ఐఐటి డైరెక్టర్ సుబ్బరంగయ్య, కోశాధికారి, పి. రాఘవేంద్ర. వందల కోట్ల స్థూలజాతీయోత్పత్తి రాశులను ప్రభావితం చేసే ప్రధానమంత్రి కూడా ఓటర్ల నిర్ణయంతోనే ఆ పదవిలోకి వస్తారని సుబ్బరంగయ్య స్పష్టం చేశారు. ఓటింగ్, ఎన్నికలు వంటి విషయాలలో మహిళల

**ఓటు హక్కు వినియోగించుకోని ఓటర్లు అనే విషయానికి వెళ్లేముందు అసలు ఓటు హక్కు అనే అంశాన్ని చర్చిద్దాం. సాధారణంగా ఓటు హక్కు అంటాం. ఓటు హక్కే కాదు ఓటు వేయడం బాధ్యత కూడా. అంటే ఓటు బాధ్యతతో కూడిన హక్కు అనేనా?**

మంచి ప్రశ్న. చాలామందికి ఓటు ఓ హక్కు అని తెలుసు. బాధ్యత అని తెలిసినవారు కొద్దిమంది మాత్రమే. చాలా చోట్ల హక్కులు, బాధ్యతలు కలిసి ఉంటాయి. ఉదాహరణకు నేనొక ఉద్యోగిని. జీతం నా హక్కు. అయితే ఆ జీతం పొందాలంటే నేను నిర్వహించవలసిన బాధ్యతలు ఉంటాయి. హక్కు మాత్రమే వినియోగించుకుంటాను, బాధ్యతను పట్టించుకోను అంటే చిక్కులు వస్తాయి. వాళ్లు జీతం కూడా ఇవ్వకపోవచ్చు. ఇక్కడ ఓటు మన హక్కు. కానీ ఓటు వేయకపోతే జరిగే దుష్పరిణామాలు నేరుగా, వెంటనే ప్రభుత్వం ద్వారా కన్పించవు. కానీ పరోక్షంగా వాడి భవిష్యత్తు అంధకారమయమవు తుంది. కాబట్టి కొందరేమో నష్టపోతున్నాం కాబట్టి బాధ్యతగా వేస్తున్నారు. ఈ దృష్టి లేనివాడు బాధ్యతను నిర్వర్తించడం లేదు. కాబట్టి ఓటు హక్కు వినియో గించుకోవడాన్ని ఒక బాధ్యతగా ఏలా మలచాలో ఆలోచించాలి.

**ఇంత విలువైన ఈ ఓటుకు సంబంధించిన కొందరి ఆలోచనా సరళి ఎట్లా ఉందంటే- ఈ ఒక్కసారి ఓటు వేయకపోతే ఏమవుతుంది? ఈసారికి నేను ఆగుతాను; అనుకునే వ్యక్తుల తీరు కూడా మనం చూస్తున్నాం. ఈ రకమైన ఆలోచన వల్ల ప్రజా స్వామ్యం ఎలాంటి పరిణామాలకు లోనౌతుంది?**

పరిణామాలు చాలా తీక్షణంగా ఉంటాయి. మన ఎన్నికల విధానాన్ని ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ అంటారు. ఇందులో ఏ వ్యక్తి అయినా ఒక్క ఓటుతో గెలువవచ్చు లేదా ఓడిపోవచ్చు. ఒక్క ఓటు, పది ఓట్లు, వంద



సుబ్బరంగయ్య

ఓట్లు కావచ్చు. అంటే ఒక్క ఓటుతో గెలవడం, ఓడిపోవడం ఈ ప్రజాస్వామ్య విధానంలో ఉంది. అందువలన నా ఓటుదేముందిలే అని ఎవరు అనుకుంటారో అతని ఓటు వలన ఆ అభ్యర్థి ఓడినట్ల యితే లేదా నా ఓటుదేమున్నదిలేనని వందమంది ఓటు వేయకపోవడంతో ఆ అభ్యర్థి ఓడిపోయాడు కదా! కాబట్టి ప్రతి ఓటు ఎన్నికను ప్రభావితం చేసేదే. మన ఓటుతో గెలిస్తే, ఆ ఎన్నికయిన వ్యక్తి రాష్ట్రంలో అయితే ముఖ్యమంత్రి కావచ్చు, దేశంలో అయితే ప్రధానమంత్రి కూడా కావచ్చు. మనకు తెలుసు, ప్రధానమంత్రి స్థానం కూడా ఒక్క ఓటుతో తారుమారైన పరిస్థితులు. ఆ ఒక్క ఓటు, ఎంపీ ఓటే అనుకోండి! ఆ ఒక్క ఎంపీ వంద ఓట్లతో గెలిచి నాడనుకోండి! ఈ వందమంది ఓటర్లు ప్రధానమంత్రి ఎంపికను ప్రభావితం చేశారని అనుకోవాలి. ఈ రోజు మూడువందల లక్షల కోట్ల లక్షల జీడీపీ కలిగినది భారతదేశం. 5 సంవత్సరాలు (ఒక ప్రధాని పాలించే) అంటే 15 వందల లక్షల కోట్లు. ఒక లక్ష కోట్లు అంటే! లక్ష అంటే- 5 సున్నాలు. కోటి అంటే



7 సున్నాలు. అంటే 1500 పక్కన పన్నెండు సున్నాలు. అంటే ట్రిలియన్లు. 15 వందల ట్రిలియన్లను ప్రభావితం చేసే వ్యక్తిని ఈ ఒక్క ఓటుతో ఎంపిక చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఓటుకు విలువలేదని ఎందుకు చెబుతాం, ఎలా చెబుతాం? ప్రధాన ప్రత్యర్థులలో ఎవరి గెలుపోటము లైనా 5 శాతం, 10 శాతం లేదా ఒక శాతంతోనే ఉంటాయి. కాబట్టి, మన ఓటు చాలా విలువైనది. దానిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. కచ్చితంగా వేయవలసిన అవసరం ఉంది.

**ఓటు హక్కును ఉపయోగించుకోని వ్యక్తులూ, సమూహాలూ చూసినపుడు స్త్రీలు, పురుషులు, ఆ తరువాత నడివయస్కులు, యువకులు, వృద్ధులు; మళ్లీ వీళ్లలో సంపన్నులు, పేదలు, మధ్యతరగతి- ఇట్ల చూసినప్పుడు, ఏ సమూహం ఎక్కువగా ఓటింగ్‌కు దూరంగా ఉందని మీరు భావిస్తున్నారు?**

ఇప్పుడు పురుష, స్త్రీ ఓటర్లను తీసుకుంటే, స్త్రీల ఓటింగ్ శాతం తక్కువగా ఉంది. ఇదమిత్థంగా కాకున్నా, గణాంకాలు చెబుతున్నది మాత్రం

## 2014, 2019 నరేంద్ర మోదీ సునామీ



16, 17 లోక్‌సభలు బీజేపీ సంపూర్ణ బలంతో అలరారాయి. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ 282 (2014) స్థానాలు గెలుచుకుంది. అదొక ప్రభంజనమైంది. మన్మోహన్‌సింగ్ వారసునిగా మోదీ 14వ ప్రధానిగా వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2019 ఎన్నికలలో 303 స్థానాలతో బీజేపీ చరిత్ర సృష్టించింది. ఈ దఫా మరిన్ని చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. 370 అధికరణం రద్దు అందులో ఒకటి. దేశానికి మోదీ అవసరం అన్న ఒక మాట దేశం నలుమూలల నుంచి వినిపించింది. కాంగ్రెస్‌కు దారుణ పరాభవాలు మొదలయ్యాయి. 2014లో 43 స్థానాలకు, 2019లో 52 స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది.

ప్రాధాన్యం ఇప్పటికీ తక్కువేనని, కానీ ఓటు హక్కును వినియోగించే క్రమంలో మహిళలు, పురుషుల మధ్య అంతరం బాగా తగ్గిపోయిందని చెప్పారు. 2019లో లోక్‌సభకు అత్యధికంగా 70 మంది మహిళలు అడుగుపెట్టారని ఇది చరిత్రాత్మకమని రాఘవేంద్ర అభిప్రాయపడ్డారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ఒక మంచి పౌరుని లక్షణమని వారి మాటల ద్వారా తెలుస్తుంది. ఈ అంశంపై వెలిబుచ్చిన అభిప్రాయాలు జాగృతి పాఠకుల కోసం:

# విలువ ఉంటుంది!'



**ఓటు హక్కు వినియోగంలో స్త్రీపురుష వ్యత్యాసం ఎక్కువ అని ముందు నుంచి అభిప్రాయం ఉంది. దాని గురించి ఏమంటారు?**

మహిళకు సంబంధించి మొదటి నుంచి కూడా పురుషులు మహిళలు ఓట్ల శాతం మధ్య వ్యత్యాసమెంత అని లెక్కించే పద్ధతే ఉంది. మహిళలు పురుషులు అనే జెండర్ గ్యాప్ ఎంత అన్న గణాంకాలు చూస్తే 1962లో 16 శాతం ఉంది. పురుషులు 60 ఉంటే మహిళలు 44 మంది. అంటే 16 శాతం. ఈ అంతరం తగ్గుతూ వచ్చింది. 2009, 2014, 2019 చూస్తే 2014కు వచ్చేసరికి ఆ అంతరం 4 శాతం. 2019కు వచ్చేసరికి అది మొదటిసారి ప్లస్ వన్‌కు వచ్చింది ఆ అంతరం. ఇద్దరు దరిదాపు సమానం. అంటే పురుషుల కన్నా ఒక పాయింటు జీరో పర్సంట్ మహిళలు ఎక్కువ వేశారు. మొట్టమొదటిసారి 2019లో 70మంది మహిళలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. అత్యధిక సంఖ్యలో మహిళలు ఎంపికైంది కూడా 2019 లోనే. మహిళలు ఓటు వేస్తేనే వీళ్లు గెలిచారా అంటే చెప్పలేం. జెండర్ గ్యాప్ అయితే తగ్గుతున్నది. దానితో అనేక విషయాలు చర్చకు వస్తున్నాయి.



రాఘవేంద్ర

**ఉచితాలు ప్రకటించడం మీద విమర్శలే ఎక్కువ వినిపిస్తాయి. వీటిని అదుపు చేయవలసిన అవసరం లేదా?**

ఆచరణాత్మకంగా ఏదో పరిమితి ఉండాలి అందరూ ఉచితాలు ప్రకటించడం ఆందోళనకరం. రాజకీయ పార్టీలు ప్రకటనను నమ్మిన వాళ్లు ఓట్లు వేస్తున్నారు. బడ్జెట్‌లో 10 శాతం మాత్రమే ఉచితాలివ్వాలని పరిమితి ఉండాలి. ఏదో ఒక కమిటీ ఉండి దాని ద్వారా మానిఫెస్టో ఆమోదం పొందాలే తప్ప ఓటర్ల దానిని పరిశీలించి, ప్రశ్నించే చైతన్యాన్ని ఆశించలేం.

**ఓటింగ్ పట్ల పట్టణాలలో, నగరాలలో నిరాసక్తత వచ్చిందంటారా?**

పట్టణవాసులలో ఓటు హక్కు మీద నిరాసక్తత ఉంటుందన్నది సరికాదు. నలుగురు ఎక్కడ కలిసినా రాజకీయాలే మాట్లాడతారు. సోషల్ మీడియాలోనూ అదే చర్చ. కానీ, ఓటు వచ్చేసరికి ప్రజల అజెండాకు కాక ఆ కులం, ఈ కులం, ఆ పార్టీ, ఈ పార్టీ, వారి అవినీతెంత, వీరి అవినీతెంత, ఓటర్ల జాబితా సరిగ్గా లేదు... అభ్యర్థులు తమకు అవగాహనలేని, సంబంధం లేని విషయాల గురించి మాట్లాడడం వల్ల నిరాశ ఏర్పడుతుంది. ప్రజా అజెండా వచ్చినప్పుడే ప్రజల్లో ఆసక్తి పెరుగుతుంది, ఓటింగ్ శాతం పెరిగే అవకాశముంది. ★


ఓటింగ్‌లో స్త్రీల శాతం తక్కువ. విదేశాలలో కూడా స్త్రీల పర్సంటేజ్ తక్కువే. వాళ్ల హక్కులు కాలరాయ డానికి ఇదీ కారణమే. అదే, ఎక్కువ శాతం స్త్రీలు ఓటింగ్‌లో పాల్గొన్నట్లయితే, ఎన్నికల్లో పోటీ చేసేవారు వీరిని దృష్టిలో పెట్టుకొని విధానాలు నిర్ణయించు కుంటారు. ఎప్పుడైతే ఓటింగ్‌లో మహిళల శాతం తగ్గుతుందో అప్పుడు అభ్యర్థికి వచ్చే అభిప్రాయం ఒక్కటే. మీకు (మహిళలకు) అన్యాయం జరిగినా ఫరవాలేదు. నేనేమీ మీ ఓట్ల శాతంతో ప్రభావితం కాను వంటి అభిప్రాయానికి రాజకీయ వేత్తలు వచ్చే అవకాశం ఉంది. సంపన్నులు, మధ్యతరగతి ఓటర్ల శాతం కూడా తక్కువగానే ఉంది. ఓటు వేసే వారిలో నిరుపేదల శాతం ఎక్కువ. ఎందుకంటే ఉచిత పథకాలు ఎక్కువగా వారికే వర్తిస్తాయి. అలాగే డబ్బుతోనూ, మద్యంతోనూ ఏదో విధంగా ప్రభావితం చేస్తున్నారు. మధ్యతరగతి, సంపన్నవర్గాలను నాయకులు పట్టించుకోవటంలేదు. ఏ వర్గం నుంచి ఓటింగ్ ఎక్కువ శాతం ఉందదో వాళ్ల అవసరం లేదు కాబట్టి వాళ్లను నేతలు ప్రభావితం చేయాలని అనుకోవటం లేదు. అంటే నాగరికులు అని చెప్పే వ్యక్తులు ఉన్నచోట ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని మనం గమనించాలి.

**వృద్ధులు ఎలా స్పందిస్తారు? యువతరం ఎలా స్పందిస్తున్నది?**

వృద్ధులు ఒక్కొక్కసారి రాలేకపోవచ్చు. కానీ వారికి ఎన్నికల కమిషన్ చాలా వెసులుబాటు కలిగించింది. నిజానికి వాళ్ల ఓటింగ్ పర్సంటేజ్ ఎక్కువ. ఎందుకంటే వాళ్లు బాధ్యతగా వ్యవహ రిస్తారు. ఓటు లేకపోతే నేను బ్రతికినట్టా లేనట్టా అని ఆ తరం ప్రశ్నించుకుంటూ ఉంటుంది. యువకులు, విద్యావంతుల తరువాత విద్యార్థుల వర్గం చెప్పుకోదగ్గది. వీళ్లను మనం తప్పకుండా అడ్రస్ చేసి ప్రభావితం చేయవలసిన అవసరం ఉంది.

**ప్రట్టణాలలో, నగరాలలో ఇటీవలి కాలంలో ఓటింగ్ శాతం పడిపోతోందన్నది నిజం. కారణాలు ఏమిటి? నిరాసక్తత అనుకోవాలా?**

జ: పట్టణ,నగర ఓటర్ల ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం, వారు ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉండటమే. గ్రామీణ ప్రాంత ప్రజల మాదిరిగా రాజకీయ నాయకులపై ఎక్కువగా ఆధారపడి ఉండకపోవడం. తన ఉద్యోగ భద్రత గురించి విశ్వాసం ఉండటంతో నాయకులు తమకు చేసేది ఏముంటుందనే ఒక నిర్లక్ష్య భావనతో ఓటు వేయకుండా ఉండటం ఒక కారణం. పట్టణవాసులు గ్రామీణులలా స్థిరనివాసం ఏర్పరచుకొని ఉండరు. తమ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడిన కొద్దీ వారు ఆ ప్రాంతాన్ని వదిలి మరొక ప్రాంతానికి వెడు తుంటారు. అందుకే ఓటు నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తారు. మరణించినప్పుడు లేదా ఆ ప్రాంతాన్నే వదిలి వెళ్లడం వంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఆ విషయాన్ని అప్‌డేట్ చేయడం అవసరం. అది జరుగడం లేదు. పల్లెల్లో వ్యక్తి పుట్టిన దగ్గర నుంచి మరణించేవరకూ ఆ ఇంట్లోనే ఉంటాడు. నివాసం మారినా, మరణించినా అందరికీ తెలుస్తుంది. అందుకే ఓటింగ్ శాతాలలో మార్పు వస్తుంటుంది. ★





## ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
## అబ్ కి బార్ చార్‌సౌ సాథ్

కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!

- పెట్టుబడి ఖర్చుకు అనుగుణంగా మద్దతు ధర పెంచేందుకు కట్టుబడి విత్తనం నుండి విపణి వరకు రైతులకు అండగా ఉంటాం.
- పప్పుధాన్యాలు, వంటనూనెలు, కూరగాయల ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పిస్తాం.
- నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా
- పిఎం సూర్య ఘర్ యోజన ద్వారా విద్యుత్ బిల్లు అవుతుంది సున్నా
- అందరికీ అందుబాటులో వైద్యసేవలు... ఆసుపత్రులు, ఆయుష్మాన్ సెకండరీ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు.

## జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


పోలింగ్ తేది
13-05-2024
ఉన్నాం.
ఆరోగ్య మందిరాలు
భీమరావు బస్వంత్ రావు పాటిల్ (బీబీ పాటిల్)



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి విజయవంతంగా ప్రయాణిస్తున్నదని, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్యాక్టర్, చంద్రబాబునాయుడి రాజకీయ అనుభవం, పవన్ కల్యాణ్ జనాకర్షణ మంచి ఫలితాలు తెచ్చిపెడతాయని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత సుస్పష్టమని కూడా చెప్పారు. ఒక్క చాన్స్ అంటూ అడిగిన జగన్మోహన్‌రెడ్డి అధికారం ఇచ్చినందుకు నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు విసిగి వేసారిపోయారని ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర పథకాలను కూడా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అందించలేకపోయిందని ఆమె విమర్శించారు. వైఎస్ షర్మిల, గత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన బుజ్జగింపు రాజకీయాలను ప్రజలు మరచిపోలేదని పురందేశ్వరి చెప్పారు. అయోధ్యలో మందిర నిర్మాణం ఐదు వందల ఏళ్ల స్వప్నమని, అది పూర్తయినందుకు అంతా ఆనందించారని చెప్పారు. మే 13న పోలింగ్ సందర్భంగా జాగృతికి శ్రీమతి పురందేశ్వరి ఇచ్చిన ముఖాముఖిలోని అంశాలు ఇక్కడ ఇస్తున్నాం:

# 'ఇది వికాసానికీ, వెనుకబాటుతనానికీ మధ్య పోరు!'

**బీజేపీ, తెలుగుదేశం పార్టీ-జనసేనల కొత్త ప్రయాణం ఎలా ఉంది?**

పొత్తు కుదిరిన తర్వాత భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు సమన్వయంతో ముందుకు వెళుతున్నాము. రాష్ట్ర స్థాయిలో అదేవిధంగా జిల్లాస్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో మాత్రమే కాకుండా మండల స్థాయిలో కూడా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఈ మూడు పార్టీలు పరస్పరం మాట్లాడుకుంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో కూడా చర్చించుకుంటూ ముందుకు వెళుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది. కనుక మంచి సమన్వయం ఉంది. అట్లాగని చెప్పి ఇబ్బందులు లేకపోనూ లేదు. ఒకటి రెండు ప్రాంతాల్లో కొంత సమన్వయ లోపం ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయి నాయకులు వెంటనే దృష్టి సారించి అందరినీ కలుపుకుని ముందుకు తీసుకెళుతున్నారు.

**ప్రధాని నరేంద్ర మోదీ ఆశిస్తున్న నాలుగు వందల స్థానాలలో ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఎన్ని స్థానాలు ఉండవచ్చు?**

సాధారణంగా పోటీ చేస్తున్నటువంటి సందర్భంలో అన్ని స్థానాలు గెలవాలి అనే భావన తోటే, ఆ లక్ష్యంతోటే ముందుకువెళతాము. పాతికకు పాతిక పార్లమెంటు సీట్లు గెలవాలన్నది భావన. కానీ ఇప్పుడున్నటువంటి పరిస్థితిలో మాకొచ్చిన నివేదికను పరిశీలించినట్లయితే 18-20 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని అర్థమవుతుంది.

**కేరళ, త్రిపుర వంటి ప్రాంతాలలో కూడా దూసుకుపోయిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎందుకు వెనుకపడి ఉందని మీ అభిప్రాయం?**

ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులను భారతీయ జనతాపార్టీ ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నది. సంస్థాగతంగా బలోపేతం అయ్యాము, కొంచెం బలం పుంజుకున్నాము అని భావించినప్పటికీ పొత్తులో ఎప్పటికప్పుడు వెళ్లటంవలన కొంతమేరకు మా సంస్థాగత బలం విషయంలో కొంచెం ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. ఇప్పుడు కూడా మేము సంస్థాగతంగా బలోపేతం అయ్యాము అని భావించాము. కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పొత్తుపెట్టుకోవలసిన పరిస్థితి వచ్చిన నేపథ్యంలో ఒకింత కార్యకర్తలు తగ్గిన నేపథ్యం. కనుకనే ఎప్పటికప్పుడు అంటే 1998 ఆ ప్రాంతంలో 18 శాతంగా ఉన్న బీజేపీ ఓటు శాతం నెమ్మదిగా తగ్గుతూ రావడానికి కారణం ఎప్పటికప్పుడు పొత్తులకు వెళ్లడమే.

**టిక్కెట్ల కేటాయింపులో కొంత గందరగోళం చెలరేగింది. ఇందుకు కారణం పొత్తు తతంగం ఆలస్యంగా ఆరంభం కావడమా? లేక అభిప్రాయాలలో పొంతన లేకపోవడమా?**

భారతీయ జనతాపార్టీ పొత్తు పెట్టుకోవడానికి మూడు నెలల ముందే తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ పొత్తు కుదుర్చుకున్నాయి. చర్చించుకున్న ఫలితం కావచ్చు, ఇతరత్రా కావచ్చు, సీట్ల కేటాయింపు జరిగిపోయింది. భారతీయ జనతాపార్టీ ఈ పొత్తులోకి వచ్చిన తరువాత కొన్ని స్థానాలు ఆశించినప్పటికీ అక్కడ అప్పటికే పొత్తులో ఉన్న పార్టీలు, అవి కొంత బలంగా కూడా ఉన్నందువల్ల ఆ స్థానాలు కావాలని చెప్పి తెలుగుదేశం, జనసేన అడిగాయి.

ఈ సందర్భంలో అన్నీ మనం అనుకున్నట్టు రాకపోయినా ఆ తరువాత మళ్లీ వారితో చర్చించి నెమ్మదిగా మార్పులు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగక తప్పని పరిస్థితి. అనుకున్న స్థాయిలో మనకి సంతృప్తికరంగా అనిపించకపోయినా చాలావరకు కూడా మంచి సీట్లే భారతీయ జనతాపార్టీ తీసుకోకలిగింది.

**దేశం మొత్తం మీద మోదీ ఫ్యాక్టర్ సుస్పష్టం. మోదీ ప్రభంజనానికి తోడు నారా చంద్రబాబు**



**నాయుడి అనుభవం, పవన్ కల్యాణ్ జనాకర్షణ, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ వ్యతిరేకత ఎన్‌డీఏ కూటమికి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి ఫలితాలు అందివ్వబోతున్నాయి? వీటిని మీరు ఎలా ఓట్లుగా మార్చబోతున్నారు?**

నరేంద్రమోదీగారి నాయకత్వం కావచ్చు, చంద్రబాబునాయుడు సుదీర్ఘమైన పరిపాలనా అనుభవం కావచ్చు, అదేవిధంగా పవన్‌కల్యాణ్‌గారి జనసేన జనాకర్షణ కావచ్చు, ఇవి ఆంధ్రరాష్ట్రంలో మంచి ఫలితాలను అందిస్తాయని మేము గట్టిగా విశ్వసిస్తున్నాం. ఈ మాట ఎక్కడికి వెళ్లినా కూడా ఇవాళ ప్రజలు ఎన్‌డిఏ కూటమిని ఆశీర్వదించటానికి సన్నద్ధంగా ఉన్నట్లుగా సుస్పష్టంగా అర్థమవుతున్నది. కనుక ఈ నేపథ్యంలో కచ్చితంగా వందకుపైగా అసెంబ్లీ సీట్లు కూటమి గెలుచుకుంటుందని నేను భావిస్తున్నాను.

**మోదీ పథకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల మీద ఎలా ఉంటుంది?**

ఇవాళ రాష్ట్రంలో చూసినట్లయితే ఏ అభివృద్ధి కార్యక్రమంలోనన్న కావచ్చు, ఏ సంక్షేమ కార్యక్రమంలో నన్న కావచ్చు, మనకు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం మెండుగా కనిపిస్తున్నది. రోడ్ల నిర్మాణం దగ్గర నుండి రైల్వే లైన్ల నిర్మాణం, ట్రైన్లు వేసే దగ్గర నుండి పేదలకు ఇచ్చే ఇళ్లు, అదే విధంగా మరుగు దొడ్లు, నీటి కుళాయిలు, విద్యుత్తు. ఏది చూసినా కూడా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం లేకుండా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరిగే అవకాశం లేదు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు.

**తెలంగాణలో ఒక పార్టీని స్థాపించి, దానికి అధ్యక్షురాలిగా కూడా పనిచేసి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రచారంలో పాల్గొంటున్న, పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను ఓటర్లు ఏ విధంగా పరిగణిస్తారు?**

ఇతర పార్టీల అధ్యక్షులు, అధ్యక్షురాలు అన్న విషయాల మీద మేం దృష్టి కేంద్రీకరించడం లేదు. మేము ఏ విధంగా ప్రజల వద్దకు వెళుతున్నామో, మేము మా మనసులో మాట ప్రజలకు ఎంత స్పష్టంగా చేరవేస్తున్నామో, మా ఎజెండా ఏమిటో, సరియైనటువంటి రీతిలో ప్రజలకు తెలియజేయ గలుగు తున్నామో లేదా? ఇవే మా ప్రధాన ఫోకస్. షర్మిలగారు, అంటే కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు వారి బుజ్జగింపు రాజకీయాలు– కొన్ని వర్గాలను ఓటుబ్యాంకులుగా పరిగణించి, వారికి మాత్రమే అన్ని విధాలా సహకరిస్తూ, మిగిలిన వర్గాలని విస్మరించిన విషయాన్ని ప్రజలు మరవలేదని మాత్రం నేను అనుకుంటున్నాను. అదేవిధంగా రాష్ట్ర విభజన కూడా శాస్త్రబద్ధంగా చేయకుండా ఇష్టానుసారంగా చేసిన విషయమూ ప్రజలు మరవలేదు. కనుక ఇవన్నీ కూడా ప్రజల మనసులలో సుస్పష్టంగా వారికి గుర్తున్న విషయాలు.

**2024 లోక్‌సభ ఎన్నికలు చరిత్రాత్మకమని, దేశంలో మరింత గుణాత్మకమైన మార్పునకు అవి బాటలు వేస్తాయని దేశమంతా, ప్రపంచ మంతా గట్టి అభిప్రాయం ఉంది. ఈ అంశం గురించి ఒక సీనియర్ రాజకీయవేత్తగా మీరు ఏమనుకుంటున్నారు?**

కచ్చితంగా చారిత్రాత్మకమైనవని భావిస్తున్నాను. ఈ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు దేశంపై ప్రభావం చూపే అవకాశమూ ఎక్కువే. దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలంటే పార్లమెంటులో ఎన్డీఏకు స్పష్టమైన ఆధిక్యత ఉండాలి. నిన్నమొన్నటి వరకు లోక్‌సభలో బిల్లులను ఆమోదింప చేసుకున్నప్పటికీ రాజ్యసభలో ఆధిక్యత లేకపోవడం వల్ల కొన్ని బిల్లులను అనుకున్న స్థాయిలో చేసుకోలేక పోయాం. 370 అధికరణ, ట్రిపుల్ తలాక్ రద్దు తదితర చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, అదే సుస్పష్టమైన ఆధిక్యత ఉంటే మరింత మెరుగైన, గట్టి నిర్ణయాలు చేసే అవకాశం ఉంటుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు మంచి మెజారిటీ ఇవ్వాలనే భావన ప్రజల్లో కనబడుతోంది.

**ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇంతకు ముందు ఢిల్లీ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా వ్యవహరించ లేదు. చాలా నిర్ణయాలను సమర్థించారు. వారి ఎంపీలు మద్దతుగా నిలిచారు. ఇకపై బీజేపీతో ఆయన ప్రయాణం ఎలా ఉంటుందని అనుకోవచ్చు?**

నిజంగా దేశ ప్రయోజనాలకు పెద్ద పీట వేయాలనే ఉద్దేశం ఉంటే, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన రెడ్డి సమర్థిస్తారని అనుకుంటున్నాను. ఎన్డీఏ కూటమి ఎన్నడూ దేశ వ్యతిరేక విధానాలు, నిర్ణయాలు చేయదు.

**ఈ ఎన్నికలలో అయోధ్య ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో ఎంత?**

అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరగాలన్నది అయిదు వందల సంవత్సరాల సుదీర్ఘ స్వప్నం. ఆ కల సాకారమైన వేళ కులమత వర్గాలకు అతీతంగా ఆశీర్వదిస్తున్నారు. ★


**ఆంధ్రప్రదేశ్‌లో పోటీ ఎవరెవరి మధ్య అని మీరు నమ్ముతున్నారు?**

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకత బాగా కనపడుతుంది. ఎందుకంటే ఒక ఛాన్స్ ఇవ్వండి అని అడిగిన పాపానికి ప్రజలు ఇచ్చారు. కానీ ప్రభుత్వం అభివృద్ధికి తిలోదకాలిచ్చేసింది. అవినీతి పెరిగిపోయి కేవలం మా జేబులు నిండితే చాలు అనే ఆలోచన విధానం ప్రబలింది. ప్రజలు విసిగి వేసారిపోయారు. ఏ రంగం, ఏ వర్గం కూడా ఇవాళ న్యాయం జరిగిందని చెప్పే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అది మాత్రమే కాక పేదల మీద సైతం భారం వేశారు. విద్యుత్తు చార్జీలు ఎనిమిదిసార్లు పెంచేశారు. నిత్యావసర ధరలు, పెట్రోలు, డీజీలు ధరలు పెరిగిపోయాయి. ప్రజలకి ఇళ్లు ఇవ్వటం కానీ, లేదా కేంద్రం ఇచ్చిన నీటి కుళాయిలు ఉచితంగా ప్రజలకు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. కనుక ప్రజలు ఎన్‌డిఏ కూటమిని ఆశీర్వదించటానికి సన్నద్ధంగా ఉన్నారు. పోటీ ఎవరెవరి మధ్యన కాదు, పోటీలో ఉన్నటువంటి సందర్భంలో, ఎన్నికల్లో ఉన్నటువంటి సందర్భంలో అద్భుతమైనటువంటి ఫలితాలు మనం సాధించాలి అనేటటువంటి లక్ష్యంతోటే, ఆ ఆలోచన తోటే ఈ కూటమి ముందుకు వెళుతుంది. ఇవాళ చూసినట్లయితే డెవలప్‌మెంట్, అంటే వికాసం, యాంటి డెవలప్‌మెంట్ ఈ రెండింటికీ మధ్య పోటీ జరుగుతుందని నేను భావిస్తున్నాను.





పోలింగ్ తేది
13 మే 2024



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
తెలుగుదేశం, జనసేన బలపరచిన
అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా
నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన.
కమలం గుర్తుకే ఓటేద్దాం!
అనకాపల్లి నియోజకవర్గ
అభివృద్ధికి పాటుపడుదాం...!!
సి.ఎమ్.రమేష్
అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

**రాష్ట్రంలో ఈ నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించడానికి తెలుగుదేశం, వైసీపీ సంక్షేమ పథకాలను పోటీపడి ప్రకటించాయి. టీడీపీ ఇప్పటికే సూపర్ 6 పేరిట కొన్ని పథకాలను ప్రచారం చేస్తుండగా, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన రెడ్డి మేనిఫెస్టోను ప్రకటించారు. జగన్ ఇప్పటి వరకు అమలుచేస్తున్న నవరత్నాల కన్నా టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాలు మరింత ఎక్కువమందికి లబ్ధిని చేకూర్చేలా ఉన్నాయి. దాంతో వైసీపీ మేనిఫెస్టో కూడా మరింత ఎక్కువ మందికి లబ్ధి కలిగించేలా ఉంటుందని భావించారు. కాని జగన్ ప్రకటనతో వైసీపీ నాయకులు హతాశులయ్యారు. మేనిఫెస్టో వారు ఊహించినట్లుగా లేదు. గత నవరత్నాల పథకాలనే మళ్లీ ప్రకటించారు. దీని కంటే తెలుగుదేశం సూపర్ సిక్స్ ఓటర్లను ఎక్కువగా ఆకర్షిస్తోంది.**



# కొత్త 'సూపర్ సిక్స్'.. పాత

ఓటర్లను ఆకర్షించేందుకు సంక్షేమ పథకాలను ప్రకటించడం గతంలో ఉన్నా 2014 నుంచి మరింత పెరిగిపోవడం, మూలధన పెట్టుబడుల నిధులు కూడా సంక్షేమానికే మళ్లించడంతో రాష్ట్రాల ప్రగతి శూన్యమైపోయింది. ఇప్పుడు పార్టీలు పోటీపడి ప్రకటిస్తున్న రాయితీలు, నగదు బదిలీ పథకాలు రాష్ట్ర ఖజానాను ఖాళీచేసి రాష్ట్రాన్ని అథోగతి పాలుచేయకమానవని నిపుణులు అంటున్నారు.

**సంక్షేమం పేరిట ఓట్ల కొనుగోలు**

పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అమలుచేయడం అవసరమే. అయితే సంక్షేమం పేరిట తమకు ఓట్లు వేయించుకోవడానికి పార్టీలు ప్రాధాన్యమిస్తున్నాయి. లెక్కలేనన్ని పథకాలు ప్రకటించి ఓటర్లను ముందు నుంచే కొనుగోలు చేస్తున్నాయి. సంక్షేమ పథకాలు ఎప్పటి నుంచో అమలులో ఉన్నా ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి పెరిగాయి. రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేశారు. దాంతో ఓటర్లు మరలా 2009లో కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం ఈ పథకాలను అమలుచేస్తూనే సామాజిక పింఛన్లను రూ.200 నుంచి రూ.2 వేలకు పెంచింది. ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు రూ.10 వేల చొప్పున నగదు బదిలీ చేసింది. 2019లో నవరత్నాల పథకాలను ప్రకటించి ప్రజలను ఆకర్షించి అధికారంలోకి వచ్చిన వైసీపీ వాటి అమలుకు తీవ్ర ఇబ్బందులు పడింది. ఏడాదికి రూ.70 వేల కోట్లు ఖర్చుచేసినట్లు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ లేదా జనసేనవి కలుపుకుంటే సూపర్ టెన్ పథకాలకు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు ఖర్చవుతాయని జగన్ విమర్శిస్తున్నారు. ఈ నిధులు ఎక్కడి నుంచి వస్తాయని కూడా ప్రశ్నించారు. తాను సంపదను సృష్టించి దానిని ప్రజలకు పంచుతానని చంద్రబాబు చెబుతున్నారు. మొత్తానికి ఎన్నికలప్పుడే కాకుండా ఎన్నికల తర్వాత కూడా అయిదేళ్ల పాటు జనానికి డబ్బులు పంచేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి.

**రెండి మధ్య పోలికలు - తేడాలు**

వైసీపీ, టీడీపీ మేనిఫెస్టోల్లో ఓటర్లను ఎక్కువగా ఆకర్షించే సామాజిక పింఛన్లు, మహిళలకు నగదు సాయం, రైతులకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పథకాలుండగా, వాటిలో ఏవి ఆకర్షణగా ఉన్నాయో చూద్దాం.

**సామాజిక పింఛన్లు**

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు ప్రస్తుతం రూ.3 వేలు పింఛన్ ఇస్తున్నారు. వైసీపీ 2024 మేనిఫెస్టోలో సామాజిక పింఛన్లను 3 ఏళ్ల పాటు అదే మూడు వేలు ఇస్తూ, చివరి రెండేళ్లు ఏడాదికి రూ.250 చొప్పున రెండేళ్లకు రూ.500లకు పెంచుతామన్నారు. అంటే నాలుగో ఏడాది 2028లో రూ.3,250, తర్వాత చివరి ఏడాది 2029లో రూ.3,500కు ప్రతి నెలా ఇస్తారు. టీడీపీ నాలుగు వేలు పింఛన్ ఇస్తామంది. అది కూడా ఏప్రిల్, మే, జూన్ నెలల నుంచి ఇస్తామని, జూలై నెలలోనే రూ.4 వేలు, ఏప్రిల్, మే, జూన్‌లకు పెంచిన రూ.వెయ్యి కూడా కలిపి ఒకేసారి రూ.7 వేలు ఇస్తామని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారు. ఇది ఆయా వర్గాలను బాగా ఆకర్షిస్తోంది. 50 ఏళ్లు దాటిన బీసీలకు కూడా పింఛన్ వర్తింపచేస్తామని ప్రకటించడం కూడా ఈ వర్గాలను ఆకర్షించేదే.

**అమ్మఒడి**

ఈ పథకంలో ఇప్పటి వరకు రూ.15 వేలు నగదును పిల్లల చదువుకు ఇస్తున్నారు. ఇందులో రూ.2 వేలు పాఠశాలల మెయిన్‌టెనెన్స్‌కు తీసుకుని మిగతా రూ.13 వేలు మాత్రమే తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం వేస్తోంది. ఇప్పుడు ఈ మొత్తాన్ని రూ.2 వేలు పెంచి రూ.17000 ఇస్తామని, ఇందులో రూ.15,000 తల్లుల ఖాతాలో జమ అవుతాయని, 2వేలు పాఠశాల అభివృద్ధికి వెచ్చిస్తామని జగన్ వెల్లడించారు. కుటుంబానికి ఒకరికే అనే నిబంధన కూడా ఉంది. టీడీపీ 'తల్లికి వందనం' పేరుతో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికి రూ.15 వేలు వంతున ఇవ్వనున్నట్టు సూపర్‌సిక్స్‌లో స్పష్టం చేశారు. ఇక్కడ కూడా కూటమిదే పైచేయిగా నిలిచింది.


**మహిలలకు ఆర్థిక సాయం**

వైసీపీ ప్రభుత్వం 'చేయూత' పేరుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు నాలుగు విడతల్లో ఒక్కో విడత రూ.18,500 చొప్పున నాలుగు విడతల్లో రూ.75,000 నగదు పంపిణీ చేసింది. మరో ఐదేళ్ల పాటు ఇదే కొనసాగిస్తామని చెప్పింది. అది కూడా 45 ఏళ్లు దాటి 60 ఏళ్లలోపు మహిళలకు అందజేసింది. ఈ నిబంధన 45 ఏళ్ల లోపు మహిళలకు ఆగ్రహం తెప్పించింది. టీడీపీ మాత్రం 18 ఏళ్లు నిండిన మహిళలకు మహలక్ష్మి పథకంలో నెలకు రూ.1500 ఇస్తామని, ఒక కుటుంబంలో వారందరికి లబ్ధి సమకూరుస్తామంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం వంటి పథకాలను సూపర్ సిక్స్‌లో కూటమి పొందుపరిచింది. ఇలా సంక్షేమ పథకంలో అమలులోనూ కూటమి మేనిఫెస్టో ముందు వరసలోఉంది.

**రైతులకు ఆర్థిక సాయం**

వైసీపీ తన మేనిఫెస్టోలో ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.16వేల చొప్పున లబ్ధి చేకూర్చుతామని ప్రకటించింది. గత ఎన్నికల ముందు రైతుభరోసా కింద ఐదేళ్లలో రూ.50 వేలు ఇస్తామన్న జగన్..

టిఎన్ భూషణ్





# నవరత్నాలు..

2019–24 మధ్య ఏటా ఒక్కో రైతు కుటుంబానికి రూ.7,500 చొప్పున ఐదేళ్లలో ఇచ్చింది రూ. 37,500 మాత్రమే. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద కేంద్రం ఏటా ఇస్తున్న రూ.6వేలు కూడా తన ఖాతాలో కలుపుకొని ఏటా రూ.13,500 చొప్పున ఇచ్చినట్లు చెప్పుకొంటున్నారు. పండ్లతోటలకు సబ్సిడీలు అటకెక్కాయి. డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా కనుమరుగైంది. ఇలా చెబుతూ పోతే 2019లో వైసీపీ ఇచ్చిన హామీలలో కొంత వరకే అమలు చేశారు. తాజా మేనిఫెస్టోలో ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.16వేల చొప్పున లబ్ధి చేకూర్చుతామని ప్రకటించారు. టీడీపీ కూటమి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేస్తామంటూ హామీ ఇచ్చింది. ఆక్వా రంగానికి జోన్‌తో నిమిత్తం లేకుండా రూ.1.50లకే యూనిట్ విద్యుత్ అందజేయనున్నట్టు భరోసా కల్పించింది.

### ఉద్యోగ భర్తీలు


అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని గత ఎన్నికల ముందు చెప్పిన జగన్.. ఆ విషయంలో మాట తప్పారు. ఐదేళ్లలో 5వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఒక్క గ్రూప్–2 ఉద్యోగం ఇవ్వని ఏకైక ప్రభుత్వంగా ఘనత సాధించారు. ఇకపై యూపీఎస్సీ తరహాలో ఉద్యోగాలు భర్తీ చేస్తానంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ‘క్రమం తప్పకుండా గ్రూప్–1, గ్రూప్–2, పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ఇచ్చి, యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షలు నిర్వహణ’ అని తాజా మేనిఫెస్టోలో పేర్కొన్నారు. 2019లోనూ ఇలాంటి హామీనే ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీని గాలికొదిలేశారు. నాలుగున్నరేళ్ల పాటు మౌనం వహించి చివర్లో 897 పోస్టులతో గ్రూప్–2 నోటిఫికేషన్ ఇచ్చారు. 111 పోస్టులతో ఒకే ఒక్క గ్రూప్–1 నోటిఫికేషన్‌ను పూర్తిచేశారు. మొత్తంగా ఐదేళ్లలో ఏపీపీఎస్సీ ద్వారా 5వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారు. ఇప్పుడు జాబ్ క్యాలెండర్ విషయాన్ని పూర్తిగా వదిలేసారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఐటీ రంగంపై ప్రభుత్వం తీవ్ర అలక్ష్యం చేసింది. కొత్త కంపెనీలు రావడం అటుంచి ఉన్నవి పోయేలా చేసింది. ఈ నిర్వాకంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఒకరు లేదా ఇద్దరు చొప్పున ఐటీ కోర్సులు చదివిన నిరుద్యోగులున్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లపాటు ఇందులో కొంతయినా చేసి ఇప్పుడు మరికొన్ని కలపాలి, కాని నవరత్నాల తప్ప మరేం చేయకుండా ఇప్పుడే చేస్తామని చెబుతుంటే నిరుద్యోగులు నమ్మడం లేదు. కూటమి తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తామని 20 లక్షల ఉద్యోగాలు అందిస్తామని నిరుద్యోగులకు రూ.3 వేల చొప్పున భృతి అందిస్తామని ప్రకటించింది. ఐటీ ఉద్యోగులకు ఇంటి వద్దే పనిచేసుకునేలా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చింది.

### రాజధానుల విషయంపై..


రాజధాని విషయంలో వైసీపీ మరల 3 రాజధానుల రాగాన్నే అందుకుంది. విశాఖ నుంచే పాలనంటూ ప్రకటించారు. కర్నూలును న్యాయ రాజధానిని చేస్తామని, అమరావతిని శాసన రాజధానిగా అభివృద్ధి చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. 3 రాజధానుల విషయంలో మూడు ప్రాంతాలవారు జగన్ పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. విశాఖవాసులు అసలు తమకు రాజధాని అవసరం లేదని అంటున్నారు. ఇప్పటికే ఇక్కడ తిష్టవేసిన వైసీపీ నాయకులు విలువైన భూములు కబ్జా చేసినట్లు ఆరోపిస్తున్నారు. అమరావతే రాజధానిగా ఉండాలని తమ అభీష్టాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతంలో న్యాయ రాజధాని నిర్మించకపోవడంపై రాయలసీమ వాసులు వైసీపీపై ఆగ్రహంతో ఉన్నారు. కూటమి మాత్రం రాజధానిగా అమరావతినే కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. రెండు పార్టీలు ఇచ్చిన హామీల్లో ఎక్కువ మందిపై ప్రభావితం చూపేవి గెలుపు ఓటములను నిర్ణయించనున్నాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్





కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉత్తర హైదరాబాద్‌లో కేంద్ర కనెక్టీవిటినీ మెరుగుపరుస్తాం.
ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన వారందరికి ఇండ్లు అందిస్తాం.
పీ.ఎం జన ఔషధీ కేంద్రాల ఏర్పాటు పెంపు నాణ్యమైన వైద్యాన్ని తెచ్చి ఖర్చులు తగ్గిస్తాం.
పోలింగ్ తేది
13-05-2024
ఈటల


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
మల్కాజగిరి మహిళలకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ నిర్వహిస్తాం.
మేడ్చల్‌లో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేసి లక్ష మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.
ప్రభుత్వ ఆరోగ్య, భీమా పథకాలు వంద శాతం అమలయ్యేలా చూస్తాం.
కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!!
రాజేందర్
మల్కాజగిరి లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


మీ ఓటు
2.8 కోట్ల మందికి ఉచిత విద్యుత్ కనెక్షన్లను అందించింది
ఈసారి మీ ఓటుతో
పీఎం సూర్యఘర్ యోజన ద్వారా
కరెంటు బిల్లు అవుతుంది జీరో
ఇది మన మోదీ గ్యారెంటీ
ఉద్దేశ్యాలు సరైనవైతే ఫలితాలు కూడా సరైనవే అవుతాయి
మరోసారి మన
మోదీ సర్కార్
కమలం పువ్వుకు ఓటేద్దాం బిజెపిని గెలిపిద్దాం



వికసిత
ఆంధ్రప్రదేశ్ కోసం
ఎన్డీయే అభ్యర్థులను గెలిపించండి
పార్లమెంటు అభ్యర్థులు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి
రాజమండ్రి లోక్ సభ అభ్యర్థి
శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి
రాజంపేట లోక్ సభ అభ్యర్థి
శ్రీ సీ.ఎం. రమేష్
అనకాపల్లి లోక్ సభ అభ్యర్థి
శ్రీమతి కొత్తపల్లి గీత
అరకు లోక్ సభ అభ్యర్థి
శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ
నరసాపురం లోక్ సభ అభ్యర్థి
శ్రీ వరప్రసాద్ రావు
తిరుపతి లోక్ సభ అభ్యర్థి
అసెంబ్లీ అభ్యర్థులు
శ్రీ వై.సత్యకుమార్
ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ సుజనా చౌదరి
విజయవాడ వెస్ట్ అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి
శ్రీకామినేని శ్రీనివాసరావు
కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ పి. విష్ణు కుమార్ రాజు
విశాఖ నార్త్ అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ పీవీ పార్థసారధి
ఆదోని అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ పాంగి రాజారావు
అరకు వ్యాలీ అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ ఎన్. ఈశ్వరరావు
ఎచ్చర్ల అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ బొజ్జా రోషన్న
బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
అనపర్తి అసెంబ్లీ అభ్యర్థి



బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన
కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి
ఇంటూరి నాగేశ్వర రావు
గారిని
అత్యధిక మెజారిటీతో
గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
మన్నేపల్లి వరప్రసాదరావు
బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు కందుకూరు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
ఇంటూరి నాగేశ్వర రావు
కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ TDP అభ్యర్థి


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నల్గొండ
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
సైదిరెడ్డి శానంపూడి మాజీ శాసన సభ్యులు
నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి




ఇల్లంటే తల్లిలాంటిదని
మా విశ్వాసం
SRI BHRAMARA
Building Future
శ్రీ భ్రమర
టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్
గుంటూరు । కృష్ణ । యన్.టి.ఆర్
బాపట్ల । పల్నాడు । ప్రకాశం
www.sribhramara.com
Follow us: #sribhramaraofficial
Visit our Website



తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన
ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
వై. సత్యకుమార్ గారిని
అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.!
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
కె. సత్యకుమార్
ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
పోతుగంటి రాములు
పార్లమెంట్ సభ్యులు
కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
పోతుగంటి భరత్ ప్రసాద్
నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి



మీ ఓటు
12 కోట్ల మంది రైతులకు
ఏటా ₹6000
కిసాన్ సమ్మాన్ నిధి
అందించింది.
ఈసారి మీ ఓటుతో
విత్తనం నుంచి విపణి వరకు
రైతులకు సహకారంతో పాటు
మద్దతు ధర సమయానుకూలంగా
పెరుగుతుంది.
ఇది మన
మోదీ
గ్యారెంటీ
ఉద్దేశ్యాలు సరైనవైతే ఫలితాలు
కూడా సరైనవే అవుతాయి
మరోసారి మన
మోదీ సర్కార్
Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi
కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 26

సంకల్ప పత్రం డౌన్లోడ్ చేసుకునేందుకు QR కోడ్ ను స్కాన్ చేయండి

# బిజెపి సంకల్పం మన మోదీ గ్యారంటీ



## 2024 సంకల్ప పత్రం



### పేదలకు సేవ

- వచ్చే 5 ఏళ్ళ పాటు ఉచిత రేషన్ కొనసాగిస్తాం.
- పప్పుధాన్యాలు, వంటనూనెలు, కూరగాయల ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పిస్తాం.
- నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా మరియు పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా విద్యుత్ బిల్లు అవుతుంది సున్నా.



### రైతులకు సహాయం

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మరియు ఫసల్ బీమా పథకం కొనసాగిస్తాం.
- పెట్టుబడి ఖర్చుకు అనుగుణంగా కనీస మద్దతు ధర పెంచేందుకు కట్టుబడి ఉన్నాం. విత్తనం నుండి విపణి వరకు రైతులకు అండగా ఉంటాం.
- శ్రీ అన్న (చిరుధాన్యాలు)కు సూపర్‌ఫుడ్‌గా ప్రాముఖ్యత కల్పిస్తాం, పీఎం మత్స్య సంపద యోజనను, పాడి సహకార సంస్థలను మరింత విస్తరిస్తాం.



### నారీశక్తి వందన్

- 3 కోట్ల మంది గ్రామీణ మహిళలను లక్షాధికారులుగా (లక్‌పతి దీదీలు) తీర్చిదిద్దుతాం.
- ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేస్తాం. ఉద్యోగులైన మహిళలకు హాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తాం.
- స్వయం సహాయక బృందాలను సేవారంగంతో అనుసంధానం చేయడం ద్వారా కొత్త ఆదాయ అవకాశాలను సృష్టిస్తాం.
- మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసి పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచుతాం.



### మధ్య తరగతి ప్రజల సంరక్షణ

- మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చుతాం.
- ఆసుపత్రులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మరియు సెకండరీ ఆరోగ్య కేంద్రాల్లో అందరికీ అందుబాటులో వైద్యసేవలు.
- ఆరోగ్య సేవల విస్తరణ, కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల జీవితాన్ని సులభతరం చేస్తాం.



### పెట్టుబడులను ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు, ఉత్పత్తిరంగం, అధిక విలువ కలిగిన సేవలు, స్టార్టప్‌లు, పర్యాటకంతో పాటు క్రీడారంగాల అభివృద్ధి ద్వారా యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టిస్తాం.
- స్వయం ఉపాధి ప్రోత్సాహం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ముద్రా యోజన రుణ మొత్తాన్ని రెట్టింపు చేసి రూ. 20 లక్షలకు పెంచుతాం.
- పేపర్ లీక్ చట్టాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తాం. ఉన్నత విద్యారంగంలో నూతన జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలు పెంచుతాం.



### సుపరిపాలనతో భారతదేశ సమగ్రాభివృద్ధి

- అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం.
- భారతీయ న్యాయ సంహితను అమలు చేస్తాం.
- ఒకే దేశం, ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేస్తాం. ఉమ్మడి ఓటరు జాబితాను తీసుకొస్తాం.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తాం.



### కార్మికులకు తోడుగా

- ట్రక్ డ్రైవర్ల కోసం కొత్త పథకాన్ని తీసుకొచ్చి రహదారుల వెంబడి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తాం.
- గిగ్ వర్కర్లు, ఇండ్లలో పని చేసే కార్మికులు, అడ్డా కూలీలతో సహా కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ద్వారా సామాజిక భద్రత కల్పిస్తాం.



### ఉత్పత్తి రంగంలో గ్లోబల్ హబ్‌గా చేస్తాం

- భారత్‌ను గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేయడం ద్వారా లక్షల ఉద్యోగాలను సృష్టిస్తాం.
- స్టీల్, సిమెంట్, అల్యూమినియం, రైల్వేలు, రక్షణ, ఫార్మాస్యూటికల్, ఎలక్ట్రిక్ వాహనం, మొబైల్, సెమీకండక్టర్ మొదలైన అనేక రంగాల్లో ఉత్పత్తిని పెంచుతాం.



### సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత

- పీఎం స్వనిధి, విశ్వకర్మ పథకాన్ని విస్తరించి ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉపాధి అవకాశాలను పెంచుతాం.
- అణగారిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తాం.
- మత్స్యకారులకు బోట్ ఇన్సూరెన్స్ అందించడంతో పాటు ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శాటిలైట్ ద్వారా సకాలంలో సమాచారం ఇవ్వడం సహా వారి జీవితానికి సంబంధించిన అనేక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.



### సాంస్కృతిక వారసత్వం, సమగ్ర అభివృద్ధి

- అయోధ్య నగరాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తాం. కాశీ విశ్వనాథ్ కారిడార్ తరహాలో ఇతర ధార్మిక ప్రదేశాలను అభివృద్ధి చేస్తాం.
- యోగా, ఆయుర్వేదం, భారతీయ భాషలు సహా శాస్త్రీయ సంగీతంలో శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.



### మౌలిక సదుపాయాలతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాం

- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దుతాం.
- ఎక్స్‌ప్రెస్‌వే నెట్‌వర్క్‌ను 15 వేల కిలోమీటర్లకు విస్తరిస్తాం, పీఎం గ్రామ్ సడక్ యోజన ద్వారా కుగ్రామాలను పట్టణాలతో అనుసంధానిస్తాం.
- కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణంతో పాటు కొత్తగా వందే, అమృత్, నమో భారత్ రైళ్లను అందిస్తూనే, ప్రపంచ స్థాయి స్టేషన్లను నిర్మిస్తున్నాం. రైల్ టిక్కెట్లపై వెయిటింగ్ లిస్ట్‌ను తగ్గిస్తాం.
- తూర్పు భారతదేశం, దాని తీర మరియు కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రత్యేక పూర్వోదయ మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేస్తాం.



### వయో వృద్ధులకు

- వయో వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తాం.
- వయో వృద్ధుల తీర్థయాత్ర కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi

మరోసారి మన మోదీ సర్కార్

కమలం పువ్వుకు ఓటేద్దాం బిజెపిని గెలిపిద్దాం